సూర్య 18వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శనివారం | 04 జనవరి 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 74
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్య మాసం శుద్ధ పంచమి రాత్రి 11.13 వరకు, శతభిషం రా.10.59, వర్జ్యం ఉ.6.58 నుంచి 8.29 వరకు
రాహుకాలం 9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.00 నుంచి 7.36 వరకు

## డిల్లీకి ఆపదగా
# ఆప్ సర్కార్



### ఆప్, అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ దిల్లీకి ఆపదగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. ఆపద పదేళ్ల నుంచి దేశ రాజధానిని తన గుప్పిట్లోకి తీసుకుందని దుయ్యబట్టారు. ఆప్ పాలన ఇంకా కొనసాగితే దిల్లీ పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దిల్లీలో గృహ, విద్యా రంగాలకు చెందిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం రాంలీలా మైదానంలో జరిగిన సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ క్రమంలో ఆప్, డిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్పై మండిపడ్డారు.

## పోర్టులు, ఎయిర్ పోర్టులతో
# అభివృద్ధికి బాటలు

- 7 కొత్త ఎయిర్ పోర్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ, భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పైనా రివ్యూ



2లో

రాష్ట్రంలో కొత్తగా 7 ఎయిర్ పోర్టులు రానున్నాయి. వీటిపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ఆ ప్రాజెక్టులను గ్రౌండ్ చేసే పనులు మొదలు పెట్టింది. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం ఎయిర్ పోర్టులను ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. కర్నూల్ ఎయిర్ పోర్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుండగా.... పుట్టపర్తి ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్ గా ఉంది. వీటికి తోడు భోగాపురం ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్ సిద్ధం అవుతోంది. అయితే పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులను తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# బుడమేరు వరదలు పునరావృతం కానివ్వం

- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నగర ప్రజలు నష్టపోయారు
- బుడమేరు పునర్నిర్మాణానికి అధికారులతో కలసి ప్రణాళికలు సిద్ధం
- గత ప్రభుత్వం బుడమేరుకు రూపాయి కూడా ఖర్చు చేయలేదు
- రాష్ట్ర మంత్రులు పి. నారాయణ, నిమ్మల రామానాయుడు



2లో

బుడమేరు వరద నియంత్రణ పై విజయవాడ ఇరిగేషన్ క్యాంప్ ఆఫీస్ లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి.నారాయణ,లు ఉన్నతాధికారులతో శుక్రవారం సమీక్ష చేశారు. ఈ సమీక్షా సమావేశానికి ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, మున్సిపల్ వ్యవహా రాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కన్నబాబు, సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, ఇరిగేషన్ ఈఎన్సీ వెంకటేశ్వరావు లతో పాటు ఇరిగేషన్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, సర్వే అధికారులు పాల్గొన్నారు.

## గ్రేటర్‌లో తాగునీటి సరఫరాకు
# మౌలిక సదుపాయాల ప్రణాళిక



3లో

- హైదరాబాద్ సిటీలో జనాభాకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి
- 15 నుండి 20 టీఎంసీలకు పెంచండి
- వాటర్ వర్క్స్ అధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా ఫ్యూచర్ ప్లాన్ ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో శుక్రవారం హైదరాబాద్ జల మండలి బోర్డు సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశమవటం ఇదే తొలిసారి. బోర్డు ఛైర్మన్ హెూదాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.



3లో

## గ్రీన్ ఎనర్జీ అభివృద్ధిలో దేశానికి
# ఆదర్శంగా తెలంగాణ

- క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపై స్టేక్ హెూల్డర్స్‌తో ప్రత్యేక సమావేశం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ఫీజు బకాయిలు చెల్లించాలి

- 4వేల మందితో తెలుగు సంక్షేమ భవన్ ముట్టడి
- దద్దరిల్లిన తెలుగు సంక్షేమ భవన్
- మద్దతు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

ఫీజుల బకాయిలు చెల్లించాలని, స్కాలర్ షిప్ లు ఒక్కొక్కరికి 20వేలు చొప్పున చెల్లించాలని బి.సి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో 4వేల మంది విద్యార్థులు శుక్రవారం తెలుగు సంక్షేమను ముట్టడించారు. వేలాది మంది విద్యార్థులు రావడంతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. విద్యార్థులు వేల సంఖ్యలో రావడంతో పోలీసులు భారీ బందోబస్తు చేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడారు ఫీజుల బకాయిలలో చెల్లించకపోవడం వలన విద్యార్థుల భవిష్యత్తు అగాగమనం అయ్యింది తెలియజేశారు.



3లో



7లో

# ప్రతిభకు దక్కిన గౌరవం
## దరువు అంజన్నకు నంది అవార్డు

- నంది అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించిన మోక్షిత సేవా సమితి
- కళా రంగానికి అందించిన అంజన్న తెలంగాణ ఉద్యమంలో ఎనలేని సేవలు
- నిరుద్యోగ కళాకారు వెన్నుదన్నుగా నిలిచిన అంజన్న

## అటవీ భూములపై
# పవన్ పంజా

- నిన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ భూములు
- నేడు మాజీ ప్రభుత్వ సలహాదారు సజ్జల భూములపై నిగ్గు తేల్చనున్న ఉప ముఖ్యమంత్రి
- కడప వెళ్లి భూముల సర్వేకు ఆదేశాలు ఇస్తారా అనే చర్చ

అటవీ భూముల కబ్జాదారులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ పంజా విసురుతున్నారు. ఆక్రమణకు గురైన అటవీ భూములను తిరిగి స్వాధీనం చేసుకొని, వాటిని పరిరక్షించే బాధ్యతలను భుజాన వేసుకున్నారు. అందులో భాగంగా తొలుత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మీద ఫోకస్ పెట్టారు. పల్నాడు జిల్లాలో జగన్ మోహన్రెడ్డికి చెందిన సరస్వతీ పవర్ ప్లాంట్కు సంబంధించిన భూముల్లో అటవీ భూములు కూడా ఉన్నాయని పెద్ద ఎత్తున పవన్ కల్యాణ్ ఆరోపణలు గుప్పించారు.



2లో

# పెట్టుబడి కంటే ఐడియా ముఖ్యం

- తెలుగువాళ్లు ఉన్నత స్థానాలకు ఎదగాలి
- ఒకప్పుడు ఐటీ అంటే ఎగతాళి చేశారు
- టెక్నాలజీని అంది పుచ్చుకోవాలి
- ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలలో ఏపి సీఎం చంద్రబాబు
- ఏపీలో జరుగుతున్న అభివృద్ధి ఉద్యమంలో అంతా పాల్గొనాలని పిలుపు


హైదరాబాద్ గురించి ఆరోజు తాను చెప్పింది ఇవాళ నిజమైందని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ప్రాంతం గొప్ప ఐటీ సిటీగా మారుతుందని ఆనాడే ఊహించానని, విజన్ 2020 తయారు చేసుకుని ఆనాడు ముందుకెళ్లామని గుర్తు చేశారు. హైదరాబాద్లోని హెచ్ఐసీసీలో ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలను సీఎం చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.
ప్రపంచ నలుమూలలా ఉన్న వివిధ దేశాల తెలుగు సమాఖ్యల అధ్యక్షులు ఇక్కడకు వచ్చారని సీఎం చంద్రబాబు అన్నారు.



## అంతా ఇంతే!




అందుకేనా పార్లమెంటుని తమకు నచ్చినట్టు తీర్చిదిద్దుకున్నారు



# తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే సేవ చేశారు

**మహిళల కోసం గళమెత్తిన ఉద్యమ కారిణి**

**సీఎం చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ నివాళి**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నివాళులర్పించారు. ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి ట్వీట్ చేస్తూ .. స్త్రీ విద్యపై ప్రప్రథమంగా గళమెత్తిన ఉద్యమకారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు.

కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి అందరికీ ఆదర్శం అన్నారు. ఆనాటి కట్టుబాట్లను కాదని 1848లోనే సావిత్రిబాయి పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించడం అనేది అసామాన్య విషయమని అన్నారు.

ఆనాటి ఆమె చొరవ తెలుగుదేశం పార్టీ మహిళా సాధికారత సిద్ధాంతానికి ఆలంబనగా మారి మహిళా రిజర్వేషన్లకు దారి తీసిందన్నారు.

# పోర్టులు, ఎయిర్ పోర్టులతో అభివృద్ధికి బాటలు

**7 కొత్త ఎయిర్ పోర్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ, భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పైనా రివ్యూ**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలో కొత్తగా 7 ఎయిర్ పోర్టులు రానున్నాయి. వీటిపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ఆ ప్రాజెక్టులను గ్రౌండ్ చేసే పనులు మొదలు పెట్టింది. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం ఎయిర్ పోర్టులను ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. కర్నూల్ ఎయిర్ పోర్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుండగా.... పుట్టపర్తి ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్ గా ఉంది. వీటికి తోడు భోగాపురం ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్ సిద్ధం అవుతోంది. అయితే పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులను తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే కొన్ని ప్రాజెక్టులకు అడుగులు వేయగా...తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పక్కన పెట్టింది. ఈ పరిస్థితుల్లో మళ్లీ వాటిని పట్టాలు ఎక్కించేందుకు, భవిష్యత్ అవసరాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎయిర్ పోర్టుల విస్తరణ, నిర్మాణంతో పాటు, కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్ష చేశారు. ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ప్రభుత్వం కొత్తగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జున సాగర్, తుని-అన్నవరం, ఒంగోలులో కొత్తగా ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేయనుంది. కుప్పం ఎయిర్ పోర్ట్ కోసం ఫీజిబులిటీ రిపోర్ట్ సిద్ధం చేశారు. రెండు దశల్లో ఈ ఎయిర్ పోర్ట్ నిర్మాణం జరగనుంది. మొదటి దశలో 683 ఎకరాలు, 2వ దశలో 567 ఎకరాలు కలిపి మొత్తం 1,250 ఎకరాలు ఇప్పటికే గుర్తించారు. అయితే దీనికి సమీపంలో ఐఎఫ్, హెచ్ఎఎల్, బెంగుళూరు ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టులు ఉన్న కారణంగా... ఎయిర్ స్పేస్ అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. ఈ కారణంగా దీనికి సంబంధిత వర్గాల నుంచి ఎన్వోసి తీసుకోవాల్సి ఉంది.

శ్రీకాకుళం ఎయిర్ పోర్టు విషయానికి వస్తే ఫీజిబులిటీ సర్వే పూర్తి అయ్యింది. రెండు ఫేజుల్లో 1,383 ఎకరాల్లో దీన్ని నిర్మించనున్నారు. ఇప్పటికే భూ సేకరణ ప్రారంభం అయ్యింది. ఫేజ్ 1లో 680, ఫేజ్ 2లో 536 ఎకరాల్లో దీన్ని చేపట్టనున్నారు. దగదర్తి ఎయిర్ పోర్టు నిర్మాణం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నిర్ణయించారు. 1379 ఎకరాల్లో నిర్మించాలని నాడు నిర్ణయించగా... అందులో 635 ఎకరాల భూసేకరణ టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేసింది. మరో 745 ఎకరాలు సేకరణ చేయాల్సి ఉంది. ఈ ఎయిర్ పోర్టుకు అన్ని అనుమతులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో బిపిసిఎల్ రిఫైనరీ వస్తోంది. వీటికి తోడు ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇది కార్గోకు, ఇండస్ట్రీకి ఉపయోగపడేలా మంచి ఎయిర్ పోర్టు అవుతుంది. అదే విధంగా శ్రీ సిటీ సెజ్ లో ఎయిర్ స్ట్రిప్ తెచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు. ఒంగోలు ఎయిర్ పోర్ట్ కోసం 657 ఎకరాలు గుర్తించారు. దీనిపై ఫీజిబులిటీ స్టడీ చేయాల్సి ఉంది.

పల్నాడు జిల్లా పరిధిలో నాగార్జున సాగర్ వద్ద 1670 ఎకరాల్లో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో 500 ఎకరాలు సేకరించాల్సి ఉంది. దీనికి ఫారెస్ట్ క్లియరెన్స్ కావాలి. తాడేపల్లిగూడెం ఎయిర్ పోర్టు 1123 ఎకరాల్లో చేపట్టాలని నిర్ణయించారు. అయితే దీని సమీపంలో అటు రాజమండ్రి, ఇటు గన్నవరం ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దీంతో ఇక్కడ ఎయిర్ పోర్టు ఫీజిబులిటీని



పరిశీస్తున్నారు. ఇకపోతే తుని-అన్నవరం మధ్య 757 ఎకరాల్లో ఎయిర్ పోర్టు తేలవాలని ప్రతిపాదించారు. అయితే ఈ ప్రాంతంలో రైల్వే లైన్, హైవే, వాటర్ బాడీ ఉందని అధికారులు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్, సిటీలు వస్తున్నాయని... ఆ ప్రాంతంలో ఎయిర్ పోర్టు అవసరం ఉందని సిఎం అన్నారు. అనకాపల్లి, కాకినాడ, విశాఖలకు దగ్గరలో ఈ ఎయిర్ పోర్టు వచ్చేలా చూడాలని సిఎం అన్నారు. అదే విధంగా... తాడిపత్రి ప్రాంతంలో ఒక ఎయిర్ పోర్టుకు అవకాశం ఉందని... దాన్ని కూడా పరిశీలించాలని సిఎం చంద్రబాబు సూచించారు. అనంతరం గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. టెర్మినల్ పనుల్లో నూతన డిజైన్లను అధికారులు సిఎం వద్ద ప్రదర్శించారు. కూచిపూడి నృత్యం, అమరావతి స్థూపాలు థీమ్ గా ఎయిర్ పోర్టు డిజైన్లు సిద్ధం చేశారు.

ఈ పనులను 6 నెలల్లో పూర్తి చేసి జూన్ నాటికి అందుబాటులోకి తేవాలని సిఎం సూచించారు. అదేవిధంగా భోగాపురం ఎయిర్ పోర్టు పనుల పురోగతిని కూడా అధికారులు వివరించారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టులతో పాటు ఏవియేషన్ యూనివర్సిటీ, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఎయిర్ పోర్టుల్లో ప్రైవేటు ఫ్లైట్స్ పార్కింగ్ అవసరాలు పెరుగుతాయని... వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలు చేపట్టాలని సిఎం సూచించారు.

# ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు

**ఇన్ ఛార్జి మంత్రి వీరాంజనేయ స్వామి సమీక్ష**



విశాఖపట్టణం, డిసెంబర్ 03 : ఈ నెల 08వ తేదీన జరిగే భారత ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని జిల్లా ఇన్ ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఏర్పాట్లపై దిశానిర్దేశం చేసే నిమిత్తం ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త పెందుర్తి వెంకటేశ్ తో కలిసి శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక దేశ ప్రధాని మొట్టమొదటి సారిగా రాష్ట్రానికి విచ్చేస్తున్నారని, మనందరికీ ఇదొక మంచి అవకాశమని పేర్కొన్నారు. అందరూ సమన్వయంతో వ్యవహరించి ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సుమారు రెండు లక్షల మంది ప్రజలు కార్యక్రమంలో పాల్గొనున్నారని ఆ మేరకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు ఎక్కడ పార్క్ చేయాలి, ఏ జిల్లా నుంచి వచ్చిన వాహనాలు ఏ పార్కింగ్ ప్రాంతానికి చేరుకోవాలో ముందుగానే సమాచారం తెలపాలని, ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. పార్కింగ్ ఏరియాల్లో సీసీటీవీ కెమెరాలు, విద్యుత్ సదుపాయం కల్పించాలన్నారు. రియల్ టైం లొకేషన్ సమాచారం ఉండేలా సీసీటీవీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రధాన వేదిక వద్ద, రోడ్ షో జరిగే ప్రాంతాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, తాగునీటి సదుపాయం కల్పించాలని చెప్పారు. అధికారులకు ప్రజా ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. సమావేశంలో భాగంగా ప్రధాని కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు చేపట్టిన చర్యల గురించి, ప్రధాని పర్యటన షెడ్యూల్ గురించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వివరించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు, భద్రతాపరమైన చర్యల గురించి సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. జిల్లా ప్రతినిధులు పర్యటన విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అందిస్తున్న సహకారం మరువలేనిదని దానికి కృతజ్ఞతగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు ప్రధాన మంత్రికి ఘనమైన ఆత్మీయ స్వాగతం పలకాలని మంత్రి వీరాంజనేయ స్వామి సూచించారు. ఇప్పటికే పలు ప్రాజెక్టుల సాకారంలో తోడ్పాటు అందిస్తున్న కేంద్రం ఈ నెల 08వ తేదీన జరిగే కార్యక్రమం నుంచి సుమారు రూ. 1.50 లక్షల కోట్ల పెట్టుబడితో కూడిన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని మంత్రి పేర్కొన్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో మంత్రుల కమిటీని కూడా నియమించామని, ఈ నెల 05వ తేదీన ఆ బృందం జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను సమీక్షిస్తుందని తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇదొక సువర్ణావకాశమని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. అందరం సమన్వయంతో వ్యవహరించి ప్రధాని పర్యటనను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. సమావేశం అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు.సమావేశంలో ముఖ్యమంత్రి కార్యక్రమాల నిర్వహణ సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్, ప్రభుత్వ విప్ లు గణబాబు, వేపాడ చిరంజీవి రావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, జీవీఎంసీ కమిషన్ పి. సంపత్ కుమార్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అటవీ భూములపై పవన్ పంజా

- నిన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ భూములు
- నేడు మాజీ ప్రభుత్వ సలహాదారు సజ్జల భూములపై నిగ్గు తేల్చనున్న ఉప ముఖ్యమంత్రి
- కడప వెళ్లి భూముల సర్వేకు ఆదేశాలు ఇస్తారా అనే చర్చ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అటవీ భూముల కబ్జాదారులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంజా విసురుతున్నారు. ఆక్రమణకు గురైన అటవీ భూములను తిరిగి స్వాధీనం చేసుకొని, వాటిని పరిరక్షించే బాధ్యతలను భుజాన వేసుకున్నారు. అందులో భాగంగా తొలుత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మీద ఫోకస్ పెట్టారు. పల్నాడు జిల్లాలో జగన్ మోహన్రెడ్డికి చెందిన సరస్వతీ పవర్ ప్లాంట్కు సంబంధించిన భూముల్లో అటవీ భూములు కూడా ఉన్నాయని పెద్ద ఎత్తున పవన్ కళ్యాణ్ ఆరోపణలు గుప్పించారు. దీనికి సంబందించిన విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించిన పవన్ కళ్యాణ్ స్వయంగా రంగంలోకి దిగారు. ఆరోపణలు చేసిందే తడువుగా ఆయనే స్వయంగా ఆ ప్రాంతాల పర్యటనకు వెళ్లారు. సరస్వతీ పవర్ ప్లాంట్ ఉన్న మాచవరం, దాచేపల్లి మండలాల్లోని పలు ప్రాంతాలను పర్యటించారు. అక్కడ భూములిచ్చిన ప్రజలతో సమావేశం అయ్యారు.

బాంబులు, తుపాకులతో జగన్ మనుషులు బెదిరించి లాక్కున్నారని పవన్ కళ్యాణ్ స్వయంగా వ్యాఖ్యలు చేశారు. అటవీ భూములను కూడా ఆక్రమించారని విమర్శలు గుప్పించారు. అప్పట్లో ఇది రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే చివరకి 28 ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. దీంతో పాటుగా మరో మూడు ఎకరాల వరకు ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంది. అయితే ఇక్కడ అటవీ భూములు ఆక్రమణకు గురైనట్లు నిగ్గు తేల్చలేక పోయారు. ఇక్కడ 3 ఎకరాలు మాత్రమే ప్రభుత్వ భూమి. తక్కిన 28 ఎకరాలు ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూమి. అయితే వారే సరస్వతీ పవర్ ప్లాంట్కు విక్రయించారు. ఆ మేరకు రిజిస్ట్రేషన్లు కూడా చేసుకున్నారు. అయినా ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది.అదేవిధంగా గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబంపైకి దృష్టి పెట్టారు. సజ్జల కుటుంబం అటవీ భూములను ఆక్రమించారని, ఎంత భూమిని ఆక్రమించారో నిగ్గు తేల్చాలని కడప జిల్లా కలెక్టర్కు ఆదేశాలు జారీ చేశారు. కడప జిల్లాలో సజ్జల కుటుంబ సభ్యుల ఆధీనంలో సీకే దిన్నె రెవిన్యూ పరిధిలోని 1599, 1600/1,2, 1601/1,1ఏ, 2తో పాటు అనేక సర్వే నంబర్లలోని భూములు ఉండగా, వాటిల్లో 42 ఎకరాల మరకు అటవీ భూములు కలిపేసుకొని, ఆక్రమించుకున్నారని సమాచారంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని పవన్ కళ్యాణ్ కడప జిల్లా కలెక్టర్ను ఆదేశించారు. ఇలా సజ్జల కుటుంబం మొత్తం ఎంత మేకరకు అటవీ భూములను ఆక్రమించుకున్నారు? అవి ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వాటి వల్ల వన్యప్రాణులకు, అటవీ జంతువులకు ఏమైనా హాని కలిగిందా? తదితర అంశాలను ప్రాతిపదికగా చేసుకొని సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతేకాకుండా ఆక్రమణలకు పాల్పడిన వారిపైన అటవీ భూముల సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేకు సజ్జల భూములపై విచారణకు కడప జిల్లా యంత్రాంగం రంగం సిద్ధం చేసింది. వైఎస్ జగన్ మోహన్రెడ్డి కూడా అటవీ భూములు ఆక్రమించారని, అసైన్డ్ భూములు లాక్కున్నారని ఆరోపించి, ఆ ప్రాంతాలకు వెళ్లి పర్యటించిన పవన్ కళ్యాణ్, ఈ సారి కడప జిల్లాకు వెళ్లి సజ్జల భూముల పర్యటన చేస్తారా అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# బుడమేరు వరదలు పునరావృతం కానివ్వం

**గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నగర ప్రజలు నష్టపోయారు**

**బుడమేరు పునర్నిర్మాణానికి అధికారులతో కలసి ప్రణాళికలు సిద్ధం**

**గత ప్రభుత్వం బుడమేరుకు రూపాయి కూడా ఖర్చు చేయలేదు**

**- రాష్ట్ర మంత్రులు పి. నారాయణ, నిమ్మల రామానాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి బుడమేరు వరద నియంత్రణ పై విజయవాడ ఇరిగేషన్ క్యాంప్ ఆఫీస్ లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి.నారాయణ,లు ఉన్నతాధికారులతో శుక్రవారం సమీక్ష చేశారు. ఈ సమీక్షా సమావేశానికి ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, మున్సిపల్ వ్యవహారాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కన్నబాబు, సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, ఇరిగేషన్ ఈఎన్సీ వెంకటేశ్వరావు లతో పాటు ఇరిగేషన్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, సర్వే అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సమగ్ర నివేదిక అందించేందుకు ఆయా శాఖల అధికారులతో బుడమేరుపై సమగ్ర సమీక్ష చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా, ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, రెవెన్యూ శాఖలు ఇప్పటికే నాలుగుసార్లు బుడమేరు వరదలపై ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా సమీక్షలు చేయడం జరిగింది. అదేవిధంగా వరదల సమయంలో బుడమేరు నుంచి వెళ్లే ప్రవాహ వేగాన్ని పెంచడంతోపాటు 40,000 క్యూసెక్కుల నీరు వచ్చినా తట్టుకునే విధంగా భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.

సమీక్ష అనంతరం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ బుడమేరు నష్టాన్ని అందరం చూశామని, ఒక్కరోజే 50,000 క్యూసెక్కుల వరద నీరు రావడం, మూడు చోట్ల గండ్లు పడటం జరిగాయన్నారు. ముఖ్యమంత్రి అపార అనుభవంతో వరదల నుంచి ప్రజలను గట్టెకించగలిగామన్నారు. భవిష్యత్ లో బుడమేరు వరదల నుంచి ప్రజలను కాపాడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు దీనిపై సమగ్ర నివేదిక అందించేలా ఇరిగేషన్, మున్సిపల్, రెవిన్యూ శాఖల అధికారులతో సమీక్ష చేశామన్నారు. బుడమేరు డైవర్షన్ కెనాల్ కెపాసిటీ ప్రస్తుతం 17,500 క్యూసెక్కుల నుంచి 37,500 క్యూసెక్కులకు పెంచేలా పెండింగ్ పనులు పూర్తి చేసేలా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అందిస్తామన్నారు. వెలగలేరు రెగ్యులేటర్ నుండి కొల్లేరు వరకు ఓల్డ్ ఛానెల్ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు చేశామన్నారు. 2014-19 కాలంలోనే బుడమేరు డైవర్షన్ ఛానెల్ సామర్థ్యాన్ని 35 వేల క్యూసెక్కులకు పెంచేలా రూ. 464 కోట్లతో టెండర్లు అప్పగించి 80 శాతం పనులు కూడా పూర్తి చేశామన్నారు. అయితే గత ప్రభుత్వం బుడమేరు విస్తరణకు నిధులు ఉన్నా మిగిలిన 20 శాతం పనులకు సంబంధించి తట్ట మట్టిగాని, బస్తా సిమెంట్ పని గాని వేయలేదన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పాపం ఫలితమే బుడమేరు ముంపుకు కారణమన్నారు. అంతేకాకుండా దానికి విజయవాడ నగర ప్రజలు మూల్యం చెల్లించాల్సి వచ్చిందన్నారు. 2014-19 కాలంలోనే ఎనికేపాడు యూటీ నుండి కొల్లేరు వరకు వెళ్ళే ఛానల్ విస్తరణ పనులను గత ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. బుడమేరు ఛానెల్ కు సమాంతరంగా ఓల్డ్ ఛానెల్ ను కూడా 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కొల్లేరు నుంచి ఎటువంటి అడ్డంకులు లేకుండా సముద్రానికి వెళ్లేలా ఉప్పుటేరు ను అభివృద్ధి చేస్తామన్నారు. ఇదే అంశం మీద ఈ నెల 18న మరోసారి సమీక్ష చేస్తామన్నారు. మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ బుడమేరు వరదల వల్ల విజయవాడ నగరంలోని 34 వార్డుల్లో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్యంగా 5 లక్షల మంది 4 రోజులు నీళ్ళలోనే ఉండటం బాధాకరమన్నారు. ఆ సమయంలో వారికి కనీసం రోజు వారీ అవసరాలకు కూడా నీరు అందని పరిస్థితి ఉందన్నారు. అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించిన స్ఫూర్తితో ప్రజలకు రోజుకు 20 నుంచి 30 లక్షల డ్రింకింగ్ వాటర్ బాటిళ్ళు పంపిణీ చేశామన్నారు. వాటర్ బాటిళ్ళ పంపిణీని కూడా కొద్దిమంది రాజకీయం చేసారన్నారు. అయితే మేము ప్రజలకు ఏది అవసరమో అదే అందించామన్నారు.

# పేదలకు మేలు చేసేలా 22ఏ భూములపై నిషేధం ఎత్తివేత

- ఈనెల 20వ తేదీ నుండి రీ సర్వే తిరిగి ప్రారంభం
- ఈసారి పకడ్బందీగా రీ సర్వే
- దొంగ పాసు పుస్తకాల స్కాంలో నిందితులైన ఎమ్మార్వోలపై చర్యలు
- సంక్రాంతి తర్వాత కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ
- ప్రాంతీయ రెవెన్యూ సదస్సులో మంత్రి అనగాని సత్యప్రసాద్

మంగళగిరి: పేదలకు మేలు చేసేలా 22 ఏ భూములపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఏ జిల్లాలో ఎన్నెన్ని భూములు 22 ఏ కింద ఉన్నాయని, అవి ఏ కేటగిరీల కింద ఉన్నాయో మూడు రోజుల్లో నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గత ప్రభుత్వంలో భూ యజమానులను ఇబ్బంది పెట్టి వారి భూములు లాక్కునేందుకు అక్రమంగా ఆ భూములను 22 ఏ కింద పెట్టారని, వాటన్నింటినీ నిషేద జాబితా నుండి తొలగించాలని ప్రజా ప్రతినిధుల నుండి పెద్ద ఎత్తున వినతులు వస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం నాడు జోన్ 2, జోన్ 3కి సంబంధించిన 11 జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు మరియు ఆ జిల్లాలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి రెవెన్యూ అంశాలపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోదియా, సిసిఎల్ఎ జయలక్ష్మి, అడిషనల్ సిసిఎల్ఎ ప్రభాకర్రెడ్డి పాల్గొన్నారు.

ఈ సమీక్ష అనంతరం మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 22ఏ అనేది ప్రధాన సమస్యగా మారిందని, గత ప్రభుత్వం 22ఏ ను దుర్వినియోగం చేసిందని అన్నారు. అక్రమంగా కొందరి భూములను 22ఏలో చేర్చారని అన్నారు. వీటన్నింటకీ పరిష్కారంగా 22 ఏ లో ఉన్న భూములపై నిషేధాన్ని త్వరలోనే తొలగిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో 22 ఏ భూములను నిబంధనలకు విరుద్ధంగా నాలుగున్నర లక్షల ఎకరాలను నిషేధం నుండి తప్పించారని, వాటిల్లో ఏడు వేల ఎకరాలను అక్రమంగా రిజిస్టర్ చేశారని చెప్పారు. ఈ రిజిస్ట్రేషన్నింటినీ రద్దు చేస్తామని చెప్పారు. వీటిల్లో అవకతవకలకు పాల్పడిన అధికారులపై చర్యలు కూడా తీసుకుంటామన్నారు. కొందరు ఎమ్మార్వోలు అవినీతికి పాల్పడి దొంగ పాస్ పుస్తకాలు పుట్టించి బ్యాంక్ లోన్ కుంభకోణానికి కారణమయ్యారని, వారిపైన కఠిన మైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఈనెల 20 తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని చెప్పారు. అప్పటి నుండి 45 రోజుల లోపు ఈ సదస్సుల్లో వచ్చిన గ్రీవెన్స్ ను పరిష్కరిస్తామని చెప్పారు. ఈనెల 20 తేదీ నుండి రీ సర్వేను తిరిగి ప్రారంభిస్తామన చెప్పారు. గత ప్రభుత్వంలో మాదిరి కాకుండా ఈసారి చాలా పకడ్బందీగా రీ సర్వే నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి మండలంలో గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని రీసర్వే చేస్తామని, ఇందులో అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొంటారని చెప్పారు. ఎలాంటి హడావిడి లేకుండా ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా రోజుకు 20 ఎకరాలు మాత్రమే ఒక టీమ్ రీ సర్వే చేస్తుందని చెప్పారు. రీ సర్వే జరిపిన గ్రామాల్లో సభలు నిర్వహిస్తే లక్షా 80 వేల ఫిర్యాదులు వచ్చాయని, వాటన్నంటినీ కూడా పరిష్కరించి వారికి కొత్త పాస్ పుస్తకాలు ఇస్తామని చెప్పారు.




మిగిలిన వారికి సంక్రాంతి పండుగ తర్వాత కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ పాస్ పుస్తకంపై రాజముద్రతోపాటు క్యూర్ కోడ్ ఉంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. కాగా ప్రాంతీయ సదస్సుకు మంత్రులు కొలుసు పార్థసారథి, గొట్టిపాటి రవి కుమార్ కూడా హాజరయ్యారు. వీరితో తోపాటు హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ 22 ఏ జాబితాలో అక్రమంగా ప్రజల భూములను చేర్చారని, వాటిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే ఈనామ్, ఎస్టేట్ బూములను సెటిల్ చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఫారెస్ట్, రెవెన్యూ భూముల మధ్య స్పష్టమైన సరిహద్దులను నిర్ణయించాలని కోరారు. పట్టణాల్లో ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు కట్టుకున్న సామన్యులకు వెనువెంటనే రెగ్యలరైజ్ చేయాలని కోరారు. జగన్న కాలనీల్లో అవినీతిని వెలికి తీసి నిజమైన లబ్దిదారులకు త్వరగా ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని కోరారు.

## స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సీరాజ్ కు

# మంత్రి లోకేష్ అభినందనలు

**కుటుంబంతో సహా మంత్రిని కలిసిన మాత్రపు జెస్సీరాజ్**

**అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా**



ఉండవల్లి: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్-2025 అవార్డు అందుకున్న గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన స్కేటింగ్ క్రీడాకారిణి మాత్రపు జెస్సీ రాజ్ కుటుంబంతో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్కేటింగ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి బాలపురస్కార్ అవార్డు అందుకున్న జెస్సీరాజ్ ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## ఖరీఫ్ నుంచి డిజిటల్

# లైసెన్సు విధానం

- వ్యవసాయ వనరుల క్రయ విక్రయ లైసెన్సు విధానం మరింత సులభతరం
- ముగిసిన టెండర్ల ప్రక్రియ
- పారదర్శకతకు పూర్తి అవకాశం
- యస్..డిల్లీ రావు, వ్యవసాయ సంచాలకులు, ముఖ్యమంత్రి ఆదేశాలతో డిజిటల్ లైసెన్సు విధానం లో కృతిమ మేధ, డీప్ టెక్ సాంకేతిక వినియోగం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిశుక్రవారం స్థానిక మంగళగిరి వ్యవసాయ సంచాలకులు కార్యాలయం లో శ్రీ యస్ .డిల్లీరావు విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ మాసం నుండి ప్రారంభంఅయ్యే ఖరీఫ్ సీజన్ నుండి వ్యవసాయ వనరులైన విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందుల వ్యాపారం చేయుటానికి అనుమతులు ఇచ్చే లైసెన్సు విధానం లో మార్పులు తో కూడిన డిజిటల్ ఆన్లైన్ లైసెన్సు నిర్వహణ వ్యవస్థను అమలుచేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ వనరుల తయారీదారులు, పంపిణీ దారులు మరియు డీలర్లు ప్రస్తుత విధానములో ఎదురవుతున్న ఇబ్బందులను అదిగమించి, క్రయ విక్రయాల జరువుకోవటాన్ని కాలయాపన లేకుండా మరింత సులభతరం చేయటానికి ఈ డిజిటల్ లైసెన్సు విధానం ను ప్రవేశ పెట్టటం జరిగింది అని తెలిపారు

లైసెన్సు అనుమతుల మంజూరు నిమిత్తం 2019 వరకు పాత విధానం లోని ఆన్లైన్ లైసెన్సు నిర్వహణ వ్యవస్థ వినియోగించడం జరిగింది. తదుపరి 2019 నుండి ఈ - ఆఫీసు విధానం లో వ్యవసాయశాఖ లైసెన్సు లు మంజూరు చేయడం జరిగిందని తెలువుతూ, పై రెండు విధానాలలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, ఆ లోటు బాట్లును సవరించి కొత్త సాంకేతిక పరిజ్ఞానపు ఆవిష్కరణ అయిన డిజిటల్ లైసెన్సు ఆన్లైన్ నిర్వహణ వ్యవస్థ ను ఖరీఫ్ 2025 నుండి అమలు చేయటానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడుకున్న కృత్రిమమేధ మరియు డీప్ టెక్ సాంకేతికను వినియోగించి డిజిటల్ లైసెన్సు విధానం రూపొం దించటం జరిగిందని తెలిపారు. ఈ డిజిటల్ ఆన్లైన్ నిర్వహణ వ్యవస్థను ప్రస్తుతం వ్యవసాయ శాఖ ఎరువులు ,పురుగు మందులు నమూనాలు సేకరించి నాణ్యతను నిర్ధారించే ఇన్సైట్ ఆప్ తో జోడించడం జరుగుతున్నదని తెలిపారు. డిజిటల్ విధానములో వ్యాపారుల లైసెన్సు కాలపరిమితి ,వారి దరఖాస్తు ఏ దశలో వున్నదో సూచింటం మరియు రెన్యువల్ తదితర విషయాలను (మెసేజ్) సంక్షిప్త సమాచారం తో దరఖాస్తు దారునకి తెలియచేయటం జరుగుతుంది అని తెలిపారు.



# కవితకు మంత్రి పొన్నం కౌంటర్

తెలంగాణ బ్యూరో్రపతినిధిః డిక్లరేషన్‌కు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల కోసం మాట్లాడుతున్నందుకు సోదరి కవితకి అభినందనలు అని అన్నారు. నాయకత్వం మధ్య గ్యాప్ ఉందనే కవిత మీటింగ్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. కవిత గతంలో బతుకమ్మ, తర్వాత జాగృతి ఇప్పుడు బీసీ నినాదం అందుకున్నారన్నారు. కొందరికి అధికారం మత్తు దిగి మస్తు గుర్తుకొస్తాయంటూ సెటైర్ విసిరారు. బీఆర్ఎస్ తమ పార్టీ పదవుల్లో బీసీలకు అవకాశమివ్వాలన్నారు. పార్టీ ఓనర్లలో తాను ఒకడిని అని ఈటెల రాజేందర్ అన్నందుకు మెడలు పట్టి బయటకి పంపారని విమర్శించారు. కవిత చేసే పనికి కొంత సంతోషం, కొంత బాధ కలుగుతోందన్నారు. పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్లు ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. బలహీన వర్గాలకు అవకాశం ఇవ్వకుండా తొక్కి పెట్టిన వాళ్లు ఈరోజు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మా పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయమైతే పార్టీలో చర్చి స్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరిగితే మాట్లాడే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. బీసీల శక్తి గుర్తించారు కాబట్టే కవిత బీసీ రాగం ఎత్తుకున్నారన్నారు. కవిత మీటింగ్‌కు జనాల కోసం బ్రతిమా లాడుతున్నారని సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# మంచినీటి సరఫరాపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకోవాలి
- గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళిక తయారు చేయాలని జలమండలి అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో్రపతినిధి : రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా ఫ్యూచర్ ప్లాన్ ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్ను రూపొందించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో శుక్రవారం హైదరాబాద్ జల మండలి బోర్డు సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశమవటం ఇదే తొలిసారి. బోర్డు ఛైర్మన్ హోదాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండబ్ల్యుఎస్ ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీలో ఉన్న జనాభాకు సరిపడే తాగునీటిని సరఫరా చేస్తున్నామని, మొత్తం 9800 కిలోమీటర్ల డ్రింకింగ్ వాటర్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు నీటిని సరఫరా చేస్తున్నట్లు సీఎంకు అధికారులు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి సిటీకి ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోందని, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తెచ్చుకొని ఉస్మాన్ సాగర్ , హిమాయత్ సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్దేశించిన గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకోవాలా, కొండపోచమ్మ సాగర్ ను నీటి వనరుగా ఎంచుకోవాలా.. అనే అంశంపై సమావేశంలో చర్చించారు. కన్సల్టెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన రిపోర్టుతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉండటం, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే తాగునీటి సరఫరా ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జలమండలి ఆదాయ వ్యయాల నివేదికను ఎండీ అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. జలమండలికి వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలకు, తాగునీటి సరఫరా నిర్వహణ ఖర్చులకు సరిపోతుందని వివరించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు, కార్యాలయాల నుంచి దాదాపు రూ. 4,300 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయని, కరెంటు బిల్లులకు జలమండలి దాదాపు రూ.5,500 కోట్లు బాకీ పడిందని, రూ.1,847 కోట్లు గతంలో తీసుకున్న అప్పులున్నాయని, దాదాపు రూ. 8,800 కోట్ల రెవిన్యూ లోటు ఉందని వివరించారు. ఆదాయ వ్యయాలు ఆశాజనకంగా లేవని, వీటిని అధిగమించేందుకు ఆర్థిక శాఖ సమన్వయంతో తక్షణ కార్యాచరణ ప్రణాళికను రూపొందిం చుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటికే 20 వేల లీటర్ల నీటిని సిటీలో ఉచితంగా సరఫరా చేస్తున్నందున, ఇతర కనెక్షన్ల నుంచి రావాల్సిన నల్లా బిల్లు బకాయిలు క్రమం తప్పకుండా వసూలయ్యేలా చూడాలని అన్నారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమ కూర్చు కోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యా మ్నాయాలను ఎంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్లు తయారు చేయించాలని చెప్పారు. మంజీరా నుంచి 1965 నుంచి సిటీలో పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న పైపు లైన్లకు కాలం చెల్లిందని, దీంతో రిపేర్లు వస్తే దాదాపు పది నుంచి 15 రోజులు నీటి సరఫరా నిలిచిపోతోందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ పాత లైను వెంబడి ప్రత్యామ్నాయంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు

## ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వం



**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో్రపతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వమని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదు మాటల ప్రభుత్వం, కోతల ప్రభుత్వమని, రైతు భరోసా లో కోతలు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు ఎందరు ప్రభుత్వం దగ్గర డేటా ఉందని, దద్దమ్మ ప్రభుత్వం%ొ% రైతుల నుండి దరఖాస్తులు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఫసల్ భీమా ఊసే లేదు.. రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. రైతుల మీద అక్రమ కేసులు పెట్టీ%ొ% రైతులకు సంకెళ్లు వేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, అప్పుడు బీఆర్ఎస్ రైతులకు సంకెళ్లు వేస్తే ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు వేస్తుంది సంకెళ్ళు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు అండగా ఉందని, నవంబర్ 30 న నాలుగో విడత రుణమాఫీ చేస్తున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు కిషన్ రెడ్డి. ఆ డబ్బులు ఇంకా రైతుల అకౌంట్ లలో చేరలేదని, ఇంకా నాలుగు సంవత్సరాలు అయిన రుణమాఫీ కాదని ఆయన సెటైర్లు వేశారు. కనీస మద్దతు ధర కొన్ని పంటల మీద 80 శాతం మోడీ ప్రభుత్వం పెంచిందని, కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. ధాన్యం కొనుగోలు లో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది%ొ% ఇది నేరపూరిత చర్య అని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రైవేట్ రైస్ మిల్లర్ లతో ఒప్పందం కుదుర్చుకుని రైతులకు అన్యాయం చేస్తుందని, రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు. ఈ ప్రభుత్వానికి అధికారుల మీద అజమాయిషీ లేదా అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు

## మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు



తెలంగాణ బ్యూరో్రపతినిధిః హైదరాబాద్: మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలంగాణ ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఫార్ములా -ఈ రేసింగ్ కేసులో ఈనెల 6న ఉదయం 10గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఫార్ములా-ఈ రేస్ కేసులో దర్యాప్తును అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) ముమ్మరం చేసింది. తెలంగాణ మున్సిపల్ శాఖ, ఫార్ములా-ఈ ఆపరేషన్స్ లిమిటెడ్(ఎఫ్ఈవో)ల మధ్య జరిగిన ఒప్పందం, అందులో చోటుచేసుకున్న ఉల్లంఘనలపై అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలోనే కేసు ఫిర్యాదుదారు ఎంఏయూడీ(పురపాలక శాఖ) ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నుంచి పలు విడతలుగా సమాచారం సేకరించింది. ఏసీబీ.. ఇటీవల దానకిశోర్ నుంచి సుమారు ఏడు గంటలపాటు వివరాలను తీసుకుంది. వాటి ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకెళ్లే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. ప్రాథమిక దర్యాప్తు క్రమంలో ఎంఏయూడీ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా... ఒప్పందంలో చోటుచేసుకున్న పలు కీలక ఉల్లంఘనలను ఏసీబీ ఇప్పటికే గుర్తించినట్లు తెలుస్తోంది. వీటి కేంద్రంగా నిందితులను విచారించే అవకాశం కనిపిస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం అవి ఇలా ఉన్నాయి... హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్‌ను నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వానికి, లండన్ ఎఫ్ఈవోల మధ్య 2022 జనవరిలోనే ఒప్పందం కుదిరిందని, సంబంధిత దస్త్రం ఎంఏయూడీలో ఇప్పుడు అందుబాటులో లేదని గుర్తించినట్లు సమాచారం. అదే ఏడాది జులై 11న జారీ చేసిన జీవోలో మాత్రం లెటర్ ఆఫ్ ఇంటెంట్ గురించిన ప్రస్తావన ఉన్నట్లు వెల్లడైంది. రేసు నిర్వహణకు సంబంధించిన అధికారిక ఒప్పందంపై సంతకం చేయడానికి ముందే... ఆ జీవో ఆధారంగా మున్సిపల్ శాఖ అప్పటి మంత్రి కేటీఆర్ అధ్యక్షతన నాటి ప్రభుత్వం మేనేజింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తేలింది. 2022 అక్టోబరు 25న హైదరాబాద్‌లో 9, 10, 11, 12 సీజన్‌లలో ఫార్ములా-ఈ రేస్‌లను నిర్వహించేందుకు ఎంఏయూడీ, ఎఫ్ఈవో, ఏస్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య త్రైపాక్షిక(మొదటి) ఒప్పందం కుదిరింది. దీన్ని కుదుర్చుకునేటప్పుడు, సీజన్-9 కోసం నిధులను ఖర్చు చేయడానికి అర్వింద్‌కుమార్... ప్రభుత్వంలోని కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం తీసుకోలేదని, ప్రభుత్వమూ ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని గుర్తించినట్లు సమాచారం.

# గ్రీన్ ఎనర్జీ అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ..

- క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపై స్టేక్ హోల్డర్స్‌తో ప్రత్యేక సమావేశం
- గ్రీన్ ఎనర్జీ అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ- భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో్రపతినిధిః తెలంగాణ రాష్ట్రం గ్రీన్ పవర్ రంగంలో అద్భుత విజయాలను సాధించి, దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాంకేతికత, ఫార్మాస్యూటికల్స్, ఉత్పత్తి, వ్యవసాయా రంగాల అభివృద్ధికి కేంద్రంగా ఉద్భవించిందని తెలిపారు. స్వచ్ఛమైన శక్తి వనరుల వినియోగంలో ముందంజ వేస్తూ.. తెలంగాణ 11,399 గ్రీన్ పవర్ సామర్థ్యాన్ని సొంతం చేసుకుని.. 2030 నాటికి 20,000 మెగావాట్ల లక్ష్యాన్ని చేరుకునే దిశగా ముందుకు సాగుతోందన్నారు. ఫ్యూచర్ సిటీ: విస్తరిస్తున్న పట్టణ జనాభా అవసరాలను తీర్చే ఆకుపచ్చ, స్థిరమైన పట్టణ పర్యావరణ వ్యవస్థ రూపకల్పనకు శ్రీకారం చుట్టనున్నారు.

సిటీ: హైదరాబాద్ సమీపంలో అత్యాధునిక కృత్రిమ మేధస్సు మరియు స్మార్ట్ టెక్నాలజీలతో ఆధునిక నగర అభివృద్ధి. ఫార్మా సిటీ: తెలంగాణను గ్లోబల్ ఫార్మాస్యూటికల్ హబ్‌గా తీర్చిదిద్దుతూ, లైఫ్ సైన్సెస్ రంగంలో అగ్రగామిగా మార్చడం. మెరుగైన కనెక్టివిటీ: నాల్గవ నగరం రీజినల్ రింగ్ రోడ్, మెట్రో రైలు విస్తరణ, విమానాశ్రయం, పారిశ్రామిక కారిడార్‌తో రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ పవర్‌హౌస్‌గా మారుస్తున్నాయి.

పునరుత్పత్తి శక్తి సామర్థ్యాలు: ప్రస్తుత పునరుత్పత్తి శక్తి సామర్థ్యం 11,399 మెగావాట్లు, 7,889 మెగావాట్ల సౌరశక్తి, 2,518 మెగావాట్ల జలశక్తి, 771 మెగావాట్ల పంపిణీ పునరుత్పత్తి శక్తి, 221 మెగావాట్ల ఇతర పునరుత్పత్తి శక్తి (128 మెగావాట్లు పవన శక్తి). శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టుల్లో పంప్డ్ స్టోరేజ్ ఉన్నాయి. ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులు, గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీ వంటి ఆధునిక పరిష్కారాలు పరిశీలనలో ఉన్నాయి. 54,717 మెగావాట్ల గాలివస్తు సామర్థ్యం కలిగి, దేశంలో టాప్-8 రాష్ట్రాలలో ఒకటిగా నిలుస్తోంది. విద్యు వాహన (%జుం%) అభివృద్ధి, 872 %జుం% ఛార్జింగ్ స్టేషన్లు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. %ఖీ% 24లో గరిష్ట విద్యుత్ డిమాండ్ 15,623 %వీఔ% నుండి, %ఖీ% 30 నాటికి 24,215 %వీఔ, ఖీ% 35 నాటికి 31,809 %వీఔ% వరకు పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. 2030 నాటికి 20,000 మెగావాట్లు చేరుకునే లక్ష్యం: ఈ డిమాండ్‌ను నెరవేర్చేందుకు స్వచ్ఛమైన, నమ్మదగిన, సరసమైన, మరియు స్థిరమైన శక్తి వనరులు ముఖ్యమైనవి. తెలంగాణ రాష్ట్రం 54,717 మెగావాట్లకు పైగా గాలివస్తు సామర్థ్యాన్ని కలిగి ఉంది. అదనంగా, 300 సూర్యకాంతి రోజులతో రాష్ట్రం ఫోటోవోల్టిక్ సోలార్ ప్రాజెక్టులకు అనుకూలమైన ప్రాంతంగా నిలుస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులు, గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీ, మరియు పంప్డ్ స్టోరేజ్ వంటి ఆధునిక పద్ధతులను ప్రోత్సహిస్తోంది.సమగ్ర ప్రగతి: విద్యుత్ వాహన ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య ప్రస్తుతం 872కి చేరుకుంది. పారిశ్రామికవేత్తలకు పన్ను మినహాయింపులు, చెల్లింపుల సబ్సిడీలు వంటి ప్రోత్సాహకాలు



అందించడం ద్వారా పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. అంతేకాక.. వ్యర్థాలను శక్తిగా మార్చడం వంటి ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది.ప్రజలకు అందుబాటులో విద్యుత్:తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం ప్రజల జీవితాలను మెరుగుపరచడంతో పాటు శక్తి వినియోగంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం. ఈ క్రమంలో రాష్ట్రం మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టింది.జాతీయ స్థాయి పోటీ:తెలంగాణ పునరుత్పత్తి శక్తి రంగంలో ఇతర రాష్ట్రాల కంటే ముందంజలో ఉంది. ఈ రంగంలో రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలు దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయి.సమగ్రమైన పెట్టుబడులు:ప్రస్తుత పునరుత్పత్తి శక్తి ప్రాజెక్టుల ద్వారా వేలాది కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. ఈ రంగంలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడానికి రాష్ట్రం సుస్పష్టమైన విధానాలను అమలు చేస్తోంది.రాబోయే లక్ష్యాలు:2030 నాటికి 20,000 మెగావాట్ల సామర్థ్యాన్ని చేరుకోవడం మాత్రమే కాకుండా, తెలంగాణ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారాలని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది. తెలంగాణ పునరుత్పత్తి శక్తి రంగంలో సాధిస్తున్న ఈ అద్భుత విజయాలు రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేస్తూ.. శక్తి వినియోగంలో స్వచ్ఛమైన మార్గాలను అనుసరించే దేశానికే ఒక దిశానిర్దేశం అందిస్తున్నాయి.

## బీఆర్ఎస్ నేతలకు సిగ్గు శరం లేదు : కాంగ్రెస్ నేత షబ్బీఆర్ అలీ



తెలంగాణ బ్యూరో్రపతినిధి: బీఆర్ఎస్ నేతలకు సిగ్గు, శరం ఏం లేదని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ విమర్శించారు. మాజీ మంత్రి కేటీఆర్ అవినీతిపై ఓపెన్ చాలెంజ్ చేశారు. ఉద్యమంలో కూడా కేటీఆర్ ఆస్తులు పెరిగాయని ఆరోపించారు. ఇవాళ(శుక్రవారం) గాంధీభవన్‌లో షబ్బీర్ అలీ మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్ ఇన్ని అస్తులు పెరగడానికి కారణమైన అల్లావుద్దీన్ అద్భుత దీపాన్ని చూపెట్టాలని అన్నారు. తాము ఎన్నికల కోసం ఆస్తులు అమ్ముతున్నామని. మీకు ఆస్తులు ఎలా పెరుగుతున్నాయని ప్రశ్నించారు. కేటీఆర్ ఐఏఎస్ అఫీసర్లను బకరాలను చేశారని మండిపడ్డారు. 2008లో రూ.4.32 కోట్ల అఫిడవిట్ చూపించిన కేటీఆర్ 2009లో రూ. 7.99 కోట్లు చూపించారని.. ఇన్ని ఆస్తులు ఎలా పెరిగాయని నిలదీశారు. 2023లో రూ. 50 కోట్లకు పైగా కేటీఆర్ ఆస్తులు ఎలా పెరిగాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు హరీష్‌రావు, కవితల ఆస్తులు కూడా భారీగా పెరిగాయని ఆరోపించారు. గతంలో పార్లమెంటు జరిగే సమయంలో రేవంత్ రెడ్డిని అరెస్టు చేసేటప్పుడు రూల్స్ గుర్తుకు రాలేదా అని షబ్బీర్ అలీ ప్రశ్నించారు.

# ఫీజు బకాయిలు చెల్లించాలి

- 4వేల మందితో తెలుగు సంక్షేమ భవన్ ముట్టడి
- దద్దరిల్లిన తెలుగు సంక్షేమ భవన్
- మద్దతు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో్రపతినిధిః ఫీజుల బకాయిలు చెల్లించాలని, స్కాలర్ షిప్ లు ఒక్కొక్కరికి 20వేలు చొప్పున చెల్లించాలని బి.సి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో 4వేల మంది విద్యార్థులు శుక్రవారం తెలుగు సంక్షేమను ముట్టడించారు. వేలాది మంది విద్యార్థులు రావడంతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. విద్యార్థులు వేల సంఖ్యలో రావడంతో పోలీసులు భారీ బందోబస్తు చేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడారు ఫీజుల బకాయిలలో చెల్లించకపోవడం వలన విద్యార్థుల భవిష్యత్తు అగాగమనం అయ్యింది తెలియజేశారు. కోటి ఆశలతో చదువుకోవడానికి పల్లె నుండి వచ్చిన విద్యార్థుల ఆశయాలు ఆడి ఆశయాలు అవుతున్నాయా అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో విద్యార్థుల చదువులు గాలిలో దీపంలాగా మారనాయి. ఫీజులు సకాలంలో చెల్లించకపోవడం వలన చదువును మధ్యలో ఆపేసి క్యాటరింగ్ పనులకు, రోజువారి కూలి పనుల పైపు విద్యార్థులు మరులుతున్నారు. తల్లిదండ్రులు వారి ఆస్తులను అమ్ముకొని పేదవాళ్లు వారి పుస్తెల నమ్ముకుని ఫీజులను చెల్లిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ హామీలలో భాగంగా వెంటనే ఫీజుల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలోని కొందరు అధికారులు ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఫీజు రియంబర్స్ మెంట్ పథకం పెట్టిన ఈ 16సంవత్సరాల సమయంలో సమాజంలో పెద్ద ఎత్తున గుణాత్మకమైన పరిణామాలు జరిగాయి అన్నారు. ఒక క్రమ పద్ధతిలో జ్ఞాన సమాజం ఏర్పాటుతుంది. పల్లె సీమలలో ప్రతి ఇంటిలో ఇద్దరు-ముగ్గురు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ లేదా డిగ్రీ/పీజీలు చదివిన వారు ఉన్నారు. ఇటీవల జరిపిన సామాజిక సర్వేలో తెలుస్తుంది. అంతేకాదు విదేశీ విద్యకు - ఉద్యోగాలకు వెళ్లిన వారిలో అమెరికా/ఇంగ్లాండ్/కెనడాలో ఒక సర్వేలో తెలుగువారే ఎక్కువ ఉన్నారని దాదాపు 40 శాతం వరకు ఉన్నారని తెలిసింది. సమాజంలో ఇతర మార్పు తెస్తున్న ఈ స్కీము ప్రభుత్వం నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నట్లు విమర్శించారు. ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు 4వేల కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఫీజుల బకాయిలు రాకపోవడం వలన కోర్సు పూర్తి అయినవారికి సర్టిఫికెట్లు ఇవ్వలేదు. సర్టిఫికెట్లు రాకపోవడంతో ఉన్నత కోర్సులలో చేరడం లేదు. అంతే కాదు ఉద్యోగాలు కూడా పొందడం లేకపోతున్నారు. దేశాలలో ఉన్నత కోర్సులలో చేరే వారికి ఉద్యోగాలు వచ్చిన వారు కూడా సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు కోల్పోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11నెలలు నడుస్తున్న ఇంతవరకు బకాయిలు చెల్లించడానికి ముందుకు రావడంలేదని విమర్శించారు. ఈ 11 నెలల కాలంలో ప్రభుత్వం తెచ్చిన అప్పులుగతంలో స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ బంద్ చేస్తే విద్యార్థుల చదువు దెబ్బ తింటుందని కాలేజీ యాజమాన్యాలకు నచ్చజెప్పి పునః ప్రారంభ చేసాము. కానీ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు. ఇప్పుడు అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు కలిపి నిరవదికంగా బంద్ చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11నెలలు నడుస్తున్న ఇంతవరకు బకాయిలు చెల్లించడానికి ముందుకు రావడంలేదని విమర్శించారు. ఈ 11 నెలల కాలంలో ప్రభుత్వం తెచ్చిన అప్పులు 80వేల కోట్లతే ఆదాయం ఏంటంటే ఒక లక్ష కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో కాంట్రాక్టర్లకు ఎంత చెల్లించారు? ఇతర బిల్లులు ఎన్ని చెల్లించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో వేముల రామకృష్ణ, నీల వెంకటేష్, గుజ్జ సత్యం, పగిళ్ళ సతీశ్, అనంతయ్య, రవి కుమార్ యాదవ్, రాజేందర్. పృథ్వీ గౌడ్, చంద్రశేఖర్, నిఖిల్, ప్రసాద్, అరవింద్, రమాదేవి , లక్ష్మి, నరేశ్ గౌడ్, మంజు వాణి, బాలస్వామి, ఉమేశ్, శివ, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# రంగంలోకి మంత్రి సీతక్క



## ఆ టీచర్ల చర్చలు సఫలం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల సమస్యలపై మంత్రి సీతక్క చర్చించారు. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీ చర్ల ప్రతినిధులతో మంత్రి సీతక్క సచివాలయంలోని తన పేషీలో ఇవాళ(శుక్రవారం) భేటీ అయ్యారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల తో మంత్రి సీతక్క చర్చలు సఫలం అయ్యాయి. మంత్రి సీతక్క విజ్ఞప్తి మేరకు సమ్మె విరమిస్తున్నట్లు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు. రేపటి నుంచి విధుల్లో చేరుతున్నట్లుగా కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు. ఉద్యోగ క్రమబద్ధీకరణ, మినిమం టైం స్కేల్ మినహా అన్ని డిమాండ్లకు సానుకూలంగా ప్రభుత్వం స్పందించింది. ప్రతినెలా ఐదో తేదీ లోపు జీతాలు, మహిళా టీచర్లకు 108 రోజుల ప్రసూతి సెలవులు, డెత్ బెనిఫిట్స్ మంజూరు చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఉద్యోగ ప్రతీకరణ మినిమం టైం స్కేల్ డిమాండ్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి మరోసారి సమావేశం అవుదామని మంత్రి సీతక్క చెప్పారు. మంత్రి సీతక్కతో సమ్మె విరమిస్తున్నట్లు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు. “మీరు మారండి.. సమాజాన్ని మార్చుదాం.. చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దుదాం” అని డీడబ్ల్యూలకు మంత్రి సీతక్క ఉద్బోధించారు. ప్రతి అంగన్వాడి కేంద్రాలకు బెల్స్ ప్రొవైడ్ చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# మంత్రివర్గ విస్తరణ మరింత జాప్యం!

తెలంగాణ బ్యూరో్రపతినిధి: రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా విస్తరణపై ఊహాగానాలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. డిసెంబరు ఆఖరులోగా జరిగే అవకాశం ఉందంటూ మంత్రులు సైతం ప్రకటనలు చేయడం.. అధిష్ఠానంతో చర్చలు.. వెరసి విస్తరణ ఉంటుందని అంతా భావించినా, తాజా పరిణామాలను బట్టి మరింత జాప్యమయ్యే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారు. ఈ నెల మూడో వారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. జనవరి 24 నుంచి 27 వరకు దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనడంతోపాటు దీనికి ముందుకానీ, తర్వాత కానీ ఆస్ట్రేలియా, సింగపూర్‌లలో ముఖ్యమంత్రి నేతృత్వంలోని బృందం పర్యటించనుంది. ఆ తర్వాత ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభ మవుతాయి. ఈ నేపథ్యంలో జనవరిలో మంత్రివర్గ విస్తరణకు అవకాశాలు తక్కువేనని కాంగ్రెస్ ముఖ్యనేతలే అభిప్రాయపడుతున్నారు. మరోవైపు మంత్రి పదవుల కోసం పోటీ తీవ్రంగా ఉంది.

**VACANCY**

**Chandra Silks Pvt. Ltd,** a leading textile company, having head office at Noida and branch office at Chennai and Bhagalpur, is in process of hiring of a Production Executive for Nagari, A.P. location.

***Responsibilities***

1. Visit vendors premises and update on production status on daily basis
2. Ensure timely dispatch
3. Ability to understand fabrics quality and do inspection

*Mail your CVs to*
**hr@chandrasilks.com** or whatsapp on **7893801378**

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా **VIJAYAWADA – RAMAVARAPPADU** బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **05.04.2025** నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
D. No.4-55, Ground Floor,
Near Ramachandra Show Room,
Ramavarappadu, Vijayawada,
Krishna District, Andhra Pradesh State,
Pin - 521 108.
Phone No - 0866 2844556, 09188904189/ 08138910800.
Email id - mgram1454@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఒక బిలియన్ అంగవైకల్యం ఉన్న అభాగ్యుల ఉన్నారు. వీరిలో దృష్టి లోపం లేదా దోషం ఉన్న వారు జీవితాంతం చీకటిలో బతుకుతూ, పౌర సమాజానికి దూరంగా, పరిమిత కదలికలతో దుర్భర జీవితాలను గడుపుతున్నారు. అంధులు ఆరోగ్య సంరక్షణ, ఉద్యోగ ఉపాధులు, విద్యాభ్యాసం లాంటి కనీస అవసరాలకు దూరంగా బతుకులను ఈడుస్తున్నారు. అంధుల్లో అధిక శాతం పేదరికం, హింస, నిర్లక్ష్యం, దుర్వినియోగం, స్వేచ్ఛ, ఒంటరితనం, పరిమిత సమాచారం, మానవ హక్కుల ఉల్లంఘనలను నిత్యం అనుభవిస్తున్న వారే అధికంగా ఉండడం విచారకరం. దృష్టి దోషంతో బాధపడుతున్న వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడం, వారి అభ్యున్నతికి కృషి చేయడం, విద్యావకాశాలు కల్పించడం, ఉద్యోగ ఉపాధుల్లో వారికి పెద్ద పీట వేయడం లాంటి లక్ష్యాలను అధిగమించడంతో ఆ వర్గాలకు బ్రెయిలీ లిపి ఒక అద్భుత వరంగా మారడంతో ప్రతి ఏట 04 జనవరిన ప్రపంచ మానవాళి "ప్రపంచ బ్రెయిలీ దినం" ఘనంగా నిర్వహిస్తున్నది. బ్రెయిలీ లిపిని కనుగొన్న అంధ మేధావి "లూయిస్ బ్రెయిలీ" పుట్టిన రోజు సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. అక్షరాలు, అంకెలు, లెక్కలు, సంగీత సంకేతాలు, శాస్త్రీయ సంకేతాలను సూచించడానికి పేపరుపై ఆరు చుక్కలతో రాసిన విలక్షణ లిపిని ఇతర అంధులు తమ చేతి స్పర్శతో చదువుకోగల ప్రత్యేక లిపిని "బ్రెయిలీ భాష" అని పిలుస్తున్నాం. 19వ శతాబ్దంలో లూయిస్ బ్రెయిలీ తన 11వ ఏటనే

## దృష్టి దోషాన్ని ఎదిరించే పదునైన ఆయుధం బ్రెయిలీ లిపి

ప్రారంభించిన బ్రెయిలీ లిపిని తొమ్మిదేళ్లు శ్రమించి ఒక నిర్దిష్ట రూపం ఇవ్వడం జరిగినా తను చనిపోయిన తర్వాత మాత్రమే ఈ లిపికి బహుళ ఆదరణ లభించడం ప్రారంభమైనది. పూర్తి, పాక్షిక అంధులకు అపురూప వరంగా నిలుస్తున్న బ్రెయిలీ లిపిని ఉపయోగించుకున్న అంధులు తమ విద్య, విజ్ఞానం, భావ ప్రకటన స్వేచ్ఛ, అభిప్రాయాల వితరణ, ఉద్యోగ ఉపాధులు, సామాజిక సమ్మిళిత అంశాల్లో ముందుకు సాగడం హర్షదాయకం. 04 జనవరి 1809న జన్మించిన లూయిస్ బ్రెయిలీ తన 3వ ఏట జరిగిన ప్రమాదంలో దురదృష్టవశాత్తు దృష్టిని కోల్పోయినప్పటికీ పాఠశాల విద్యను చురుకుగా కొనసాగిస్తూనే అంధులకు ఉపయుక్తం అయ్యే విధంగా ప్రత్యేక లిపిని రూపొందించడం ప్రారంభించారు. అంధులు చదవడం, రాయడానికి ఉపయోగపడుతున్న బ్రెయిలీ లిపి నేటి అంధుల పాఠశాలల ఉపాధ్యాయులకు, అంధ విద్యార్థులకు, తల్లితండ్రులకు, సంరక్షకులకు, శాస్త్ర సాంకేతిక నిపుణులకు ఒక సవాలుగా నిలుస్తున్నది. నేడు ప్రపంచవ్యాప్త అంధ వర్గాలకు అద్వితీయ వరంగా మారిన బ్రెయిలీ లిపి నేడు విశ్వవ్యాప్త విద్యాలయాల్లో బోధనలకు ఉపయోగపడడం, వారి అభ్యున్నతికి బాటలు వేయడం, అంధుల చీకటి బతుకుల్లో వెలుగులు నింపడం జరుగుతోంది. లూయిస్ బ్రెయిలీ కనుగొన్న ఈప్రత్యేక లిపిని "బ్రెయిలీ భాష లేదా లిపి"గా పిలుచు కోవడం సముచితంగానే కాకుండా బ్రెయిలీ చేసిన కృషికి విలక్షణ గుర్తింపుగా నిలుస్తున్నది. బ్రెయిలీ లిపిని ఆసరాగా చేసుకొని అంధులు పేదరికం లోంచి బయట పడడం, సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయడం, మానవ హక్కులను అనుభవించడం, మేధావులుగా నిలవడం, ఉద్యోగ ఉపాధులు పొందడం నిరంతరం కొనసాగాలని కోరుకుందాం అంధుల సాధికారతకు పెద్ద పేట వేస్తూ బ్రెయిలీ లిపి చుక్కలతో వారి ముఖాల్లో ఆనందభాష్పాలను దర్శిద్దాం. బ్రెయిలీ జీవితం అంధులకే కాకుండా చూపుగల మనందరికి కూడా దారి దీపం కావాలి, మనకు నిత్య ప్రేరణగా నిలవాలి.

## ఈ ' సారీ ' జీవితకాలం లేటు

మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఆ రాష్ట్ర ప్రజల్ని క్షమాపణ కోరారు. అల్లర్లను అదుపు చేయడంలో తన వైఫల్యాన్ని క్షమించి,మర్చిపోండి అని కోరారు.ఇది ఎప్పుడో చెయ్యాల్సిన పని.2023 మే లో మొదలైన అల్లర్లు పెరిగి పెరిగి చాలా నష్టాన్ని కలుగజేశాయి.రాజకీయంగా,సామాజికంగా బలమైన' మైతీ లకు షెడ్యూల్డ్ తెగ స్టేటస్ ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిగణించ వచ్చు ' అంటూ హై కోర్టు చేసిన ప్రకటన నిప్పు రాజేసింది మొదలూ అక్కడి ప్రజలు రెండు వైరి శిబిరాలుగా మారిపోయారు.రెండు వందలకు పైనే మానవ ప్రాణాలు పోవడం, అరవై వేల మంది ఇళ్లు వదిలి శిబిరాల్లో తలదాచుకోవడం జరిగింది. ఇప్పటికీ ఒకరి ప్రాంతం వైపు మరొకరు అడుగుపెట్టలేని శత్రుత్వం.గడిచిన ఈ ఏడాదిన్నర కాలంలో ముఖ్యమంత్రి సమర్థవంతంగా వ్యవహరించిన దాఖలా లేదు. మైతి తెగ కు చెందిన ఆయన,తాను కూడా వారికి కొమ్ము కాస్తున్నట్లు కనబడడం ఎదుటి పక్షానికి అనుమానాలు పెంచింది.ఆయన కూడా అందరివాడుగా, వ్యతిరేక వర్గానికి చేరువ కావడానికి ఎలాంటి ప్రయత్నం చెయ్యలేదు.పైగా ఇదంతా కేవలం శాంతి భద్రతల సమస్యగా భావించి అదుపు చెయ్యడానికి బలగాల్ని దింపాడు గానీ,అంతకు మించిన జాతుల సమస్య గా గుర్తించి సయోధ్య ప్రయత్నాలు చెయ్యలేదు.కాబట్టి అంతా మునిగాక ఆయన చెప్తున్న క్షమాపణ తో ఒరిగేదేమీ ఉండదు.కేంద్రం అక్కడి పాలన, పరిస్థితి ని తన అదుపులోకి పూర్తిగా తీసుకోవాలి.రాజుకున్న కుంపట్లను జాగ్రత్తగా అర్పేయాలి. ప్రజల మధ్య నెలకొన్న చీలికల్ని రూపు మాపే చర్యలు చేపట్టాలి.ఆ మంటలకు చలి కాసుకోడానికి పొంచి ఉన్న రాజకీయాల్ని,వేర్పాటు వాదాన్ని,బయట శక్తుల్ని దూరం పెట్టాలి. అంతవరకూ మణిపూర్ సమస్యకు పరిష్కారం దొరకదు.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. 9440836931.**

# కూటమి ప్రభుత్వంలో వాలంటీర్ల పొజిషన్ ఏంటి?


**బి.వి. రమణ**
**94407 40015**

- వాలంటీర్ల వ్యవస్థ కొనసాగిస్తామన్న కూటమి హామీ
- జీతం కూడా 10 వేలు ఇస్తామని భరోసా
- తాజాగా జగన్ రెన్యువల్ చేయలేదంటూ లీకులు
- ఉద్యోగ భద్రత కల్పించండి.. అనే నినాదంతో వాలంటీర్లు నిరసన
- నిరసనలతో ఎంత వరకు లాభం ఉందన్నది అంతులేని ప్రశ్న

ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి. ఉద్యోగ భద్రత కల్పించండి.. అనే నినాదంతో వాలంటీర్లు నిరసన బాట పట్టారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే మున్ముందు ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామంటున్నారు. ఇంతకీ కూటమి ప్రభుత్వంలో వాలంటీర్ల పొజిషన్ ఏంటి? మున్ముందు సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోంది. ఏపీలో చేసిన వాలంటీర్ల వ్యవస్థ కొనసాగింపు విషయంలో ఉత్కంఠ కొనసాగుతోంది. అధికారంలోకి వస్తే వాలంటీర్లను కొనసాగించటం తో పాటుగా నెలకు రూ 10 వేలు వేతనం ఇస్తామని కూటమి నేతలు ఎన్నికల వేళ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తవుతున్నా.. ఇంకా వాలంటీర్ల అంశం పైన స్పష్టత ఇవ్వలేదు. వైసీపీ హయాంలోనే వారి కొనసాగింపు పైన అధికారిక ఉత్తర్వులు లేవని చెబుతున్నారు. అయితే, కేబినెట్ లో వాలంటీర్ల అంశం పైన చర్చ జరిగినా.. ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ సమయంలోనే కీలక పరిణామాలు చోటు చేసుకుం టున్నాయి.

వైసీపీ హయాంలో ఏపీలో వాలంటీర్ల సేవలను ప్రభుత్వం వినియోగించుకుంది. పెన్షన్ల పంపిణీ దగ్గర నుంచి అనేక ప్రభుత్వ కార్యక్రమాల్లో వాలంటీర్లను వినియోగించుకున్నారు.కరోనా వేళ వాలంటీర్ల సేవలకు గుర్తింపు లభించింది. ఇక, ఎన్నికల సమయంలో వాలంటీర్ల పైన నాడు పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో వివాదం మొదలైంది. ఎన్నికల సంఘం ఆదేశాలతో ప్రతీ నెలా పెన్షన్ల పంపిణీ నుంచి వాలంటీర్లను కోడ్ నేపథ్యంలో పక్కన పెట్టారు. దీంతో, రాజకీయంగా వాలంటీర్ల అంశం ఎన్నికల్లో ప్రచార అస్త్రంగా మారింది. ఆ సమయంలో కూటమి నేతలు తాము అధికారంలోకి వస్తే వాలంటీర్లకు రూ 10 వేలు ఇచ్చి కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

అయితే ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు పూర్తైంది. ఎన్నికల్లో కూటమి గెలిచిన తరువాత మంత్రివర్గ సమావేశంలో వాలంటీర్ల సేవలు కొనసాగింపు .. వారికి స్కిల్ శిక్షణ వంటి అంశాల పైన చర్చించారు. పూర్తి నివేదిక కోరటంతో ఆ చర్చ అంతటితో ఆగిపోయింది. ఆ తరువాత అసలు వాలంటీర్ల వ్యవస్థ మనుగడలో లేదని.. జగన్ హయాంలోనే వారి సేవలను కొనసాగిస్తూ నిర్ణయం జరగలేదని ప్రభుత్వంలోని ముఖ్యులు వెల్లడించారు. కానీ, విజయవాడ వరదల సమయంలో మాత్రం కొన్ని ప్రాంతాల్లో వాలంటీర్ల సేవలను వినియోగించు కొన్నారు. కాగా, వాలంటీర్లు ఇప్పటికే ప్రభుత్వానికి అభ్యర్ధన చేసారు. కానీ, ప్రభుత్వం నుంచి వారిని ఇక తొలిగించినట్లేనా .. లేక, అవకాశం




ఇస్తారా అనేది మాత్రం తేల్చటం లేదు. వాలంటీర్లను కొన్ని రకాల ప్రభుత్వ సేవల కోసం వాడుకోవడం ద్వారా..ప్రభుత్వానికి ప్రజలకు మధ్య బలమైన వారధిని ఏర్పాటు చేసుకోవాలని బాబు ఆలోచిస్తున్నారని అంటున్నారు. వాలంటీర్ల విషయంలో వైసీపీ చేసిన తప్పులు చేయకుండా బాగా నడిపిస్తే మంచి వ్యవస్థగా ఉంటుందని భావిస్తున్నారట. ఇక మొత్తం వాలంటీర్లను తీసుకోవడం కంటే రాజీనామా చేసిన వారిని పక్కన పెట్టాలనుకుంటున్నారు.

మిగిలిన వారిలో కూడా అర్హత ఉన్నవారిని..అవసరమైన వరకే వాలంటీర్లను తీసుకుని మాట నిలబెట్టుకోవాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తుందని అంటున్నారు. వాలంటీర్ల వ్యవస్థపై త్వరలో మంచి నిర్ణయం రాబోతుందన్న టాక్ వినిపిస్తోంది

ఇంత వరకు వాలంటీర్ల విషయంలో సరైన స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో వాళ్లు ఆందోళన బాట పట్టారు. మూడు రోజుల నిరసనల్లో భాగంగా ఇవాళ గ్రామ, వార్డు సచివాలయం అడ్మిన్లకు వాలంటీర్లు వినతి పత్రాలు ఇచ్చారు. ఇక, వైసీపీ హయాంలో వాలంటీర్ల తో ప్రతీ నెలా ఇంటింటికి అందించిన పెన్షన్లను ఇప్పుడు కూటమి ప్రభుత్వం సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయిస్తోంది. వాలంటీర్ల ప్రస్తావన కూడా రావటం లేదు. దీంతో, వాలంటీర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. నేటి నుంచి మూడు రోజుల పాటు నిరసనలకు సిద్ధమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నిరసనలు కొనసాగుతాయని వాలంటీర్ల సంఘాల నేతలు వెల్లడించారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వాలంటీర్లు డిమాండ్ చేస్తూ గ్రామ, వార్డు సచివాలయాల్లో వితని పత్రాలు ఇవ్వనున్నారు. కూటమి సర్కార్ వాలంటీర్ వ్యవస్థకు మంగళం పాడినట్లేనని విమర్శిస్తోంది అపోజిషన్ వైసీపీ. తాము లక్షల మంది వాలంటీర్లను పెట్టి ప్రజలకు ప్రభుత్వ సేవలను దగ్గర చేస్తే..కూటమి సర్కార్ ప్రజలను ఇబ్బంది పెడుతోందని మండిపడుతోంది. అంతేకాదు వాలంటీర్లకు 10వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు..అసలుకే ఎసరు పెట్టే కుట్రకు తెరలేపారని అంటున్నారు. వాలంటీర్లను కొనసాగించలేమని డైరెక్టుగా చెప్పకుండా.. కుంటిసాకులు చెప్పి ఎస్కేప్ అయ్యే స్కెచ్ వేశారని అటాక్ చేస్తోంది వైసీపీ.

అయితే వాలంటీర్ వ్యవస్థతో వైసీపీ ఉమెన్ ట్రాఫికింగ్కు పాల్పడిందని అప్పట్లో పవన్ చేసిన కామెంట్స్ పెద్ద వివాదం అయ్యాయి. సేమ్టైమ్ వాలంటీర్లలో ఎక్కువ మంది వైసీపీ కార్యకర్తలే ఉన్నారన్న ప్రచారం ఉంది. అందుకే ఎన్నికల ముందు కొంతమందితో రాజీనామా చేయించి..పార్టీకి పని చేయించుకున్నారని అంటోంది టీడీపీ. దాంతో వాలంటీర్ వ్యవస్థను కొనసాగించే విషయం కూటమి ప్రభుత్వ పెద్దలు డైలమాలో ఉన్నట్లు తెలుస్తోంది. అటు వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని..సర్పంచ్లు, పార్టీ ప్రజాప్రతినిధుల నుంచి కూడా ఒత్తిడి పెరుగుతుండటంతో ఏ నిర్ణయానికి రాలేకపోతోంది ప్రభుత్వం. ఇదే సమయంలో వాలంటీర్లు అసలు వ్యవస్థలోనే లేరంటూ పవన్ స్టేట్మెంట్ ఇవ్వడం చూస్తుంటే..కూటమి పెద్దలు వాలంటీర్ వ్యవస్థను పునరుద్దరించే ఆలోచనలో లేరన్న టాక్ వినిపిస్తోంది.

విజయవాడలో ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వాలంటీర్లు నిరసన తెలిపారు. ఆందోళనలో భాగంగా స్థానికంగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని నీటితో కడిగి.. ఆ విగ్రహం ముందు ఆందోళన చేపట్టారు. తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎన్టీఆర్ విగ్రహానికి అందించారు. ఉద్యోగ భద్రత కల్పించాలి.. పెండింగ్ వేతనాలు చెల్లించాలనేది వాలంటీర్ల ప్రధాన డిమాండ్. కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామంటున్నారు వాలంటీర్లు. జనవరి 04న బ్యాక్ టూ వాక్ పేరుతో వాలంటీర్లు వెనక్కి నడుస్తూ నిరసన తెలపబోతున్నారు. వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు కాబట్టే ఇప్పుడు అడుగుతున్నాం. వాలంటీర్లను మళ్లీ విధుల్లోకి తీసుకుని న్యాయం చేయండి అంటూ నిరసనకు దిగారు వాలంటీర్లు. రేపు మోకాళ్ల మీద కూర్చొని భిక్షాటన కార్యక్రమం చేపట్టనున్నారు. అయితే.. మరి ప్రభుత్వం వీరి నిరసనల వేళ స్పందిస్తుందా.. నిర్ణయం తీసుకుంటుందా అనేది ఆసక్తి గా మారుతోంది.

# "తెలంగాణ తల్లి ఆకాంక్షలే లక్ష్యం కావాలి"!



**మేరుగు రాజయ్య**
**944144079**

- తల్లిని ఉద్యమ స్ఫూర్తిగా భావించడం దేశంలో కొత్త కాదు
- బ్రిటీష్ పాలన వ్యతిరేక పోరాటానికి నాంది భరత మాత చిత్ర ప్రేరణే
- తొలిసారి తన రచనల్లో తెలంగాణ తల్లిని సంబోధించిన దాశరథి కృష్ణమాచార్య
- తెలంగాణ రాష్ట్ర ఆలోచనలకు బీజం అక్కడే ఆరంభం
- తొలి దశ ఉద్యమంలో తెలంగాణ కల వాయిదా పడినా సాధించగలిగాం

అందరికీ జన్మనిచ్చేది తల్లి.ఆ మాటకు వస్తే ప్రతి జీవికి జన్మనిస్తుంది.అందుకే తల్లి నిజం.ఇక తల్లి విగ్రహం భావన.భావన అనేది ""భావ"" పదం నుండి ఉద్భవించింది. మానసిక స్థితిని ప్రేరేపించే ఆత్మాశ్రయ ప్రక్రియ.మహిళ లేక పురుషుడు మట్టిని సిద్ధం చేసి విత్తనాన్ని నాటి వ్యక్తం చేసేదే భావన.ఇక రెండోది విగ్రహ రూపం.రూపంలో ఆకారం,స్వభావం, సౌందర్యం, ఆకృతి,స్ఫూర్తి, సాంప్రదాయం,సంస్కృతి, చైతన్యం, ప్రేరణ,కర్తవ్యం,లక్ష్యం ఉండాలి.భారత దేశంలో తల్లిని ఉద్యమ స్ఫూర్తిగా భావించడం ఇనాటిది కాదు.1770లో బెంగాల్ లో కరువు వచ్చినప్పుడు ఒక నాటకంలో గృహిణి తరువాత ఆమె భర్త అడవిలోకి పోయి తిరుగుబాటు దారులలో కలిసినట్లుగా చూపించారు.1870లో బంకిం చంద్ర చటోపాధ్యాయ భారత మాత చిత్రాన్ని చిత్రించాడు. సాధ్వి వేషాధారణలో కుంకుమ ధరించి,పుస్తకం, వడ్లు,తెల్లటి గుడ్డ ముక్క,నాలుగు చేతులలో రుద్రాక్ష మాల పట్టుకున్న మహిళను చిత్రీకరించాడు.బెంగాల్ జాతీయ వాది కిరణ్ చంద్ర బందోపాధ్యాయ 1873 లో భారతమాత మూలలను ప్రదర్శించాడు.పంజాబ్ లో జె.ఎం చటర్జీ 1904లో ""భారత మాత సొసైటీని స్థాపించి దేశ భక్తి ప్రేరణను కలిగించాడు.1905 లో అబనీంద్రనాథ్ ఠాగూర్ కూడా భారత మాత చిత్రాన్ని చిత్రీకరించాడు .తామర చెరువు అంచున నారింజ రంగు చీరను ధరించిన సాధ్విని పోలిన అందమైన మహిళ చిత్రాన్ని చిత్రించాడు.ఇట్టి చిత్రాన్ని అవిభక్త బెంగాల్ అవతారమని,బంగా మాతగా ఉందనే అభిప్రాయాలు వ్యక్తమైనవి.1906 లో లాలా లజపతి రాయ్,సూఫీ అంబా ప్రసాద్,సర్దార్ అజిత్ శింగ్, ఆనంద్ కిషోర్ మెహతా, లాలా హార్దియల్ మరియు దేశభక్త యువకులు సమాజం యొక్క అధికారిక వయవాలే భారత మాత ప్రేరణనని బ్రిటీష్ పాలన వ్యతిరేక పోరాటానికి నాంది పలికారు.ఇదే స్ఫూర్తితో నీలకంఠ బ్రహ్మచారి, వాంఛి నాథన్, శంకర్ కృష్ణయ్యర్ లు పోరాటంలో పాల్గొన్నారు.అలా మొదలైన భారత స్వాతంత్ర్య ఉద్యమం వందలు,వేల అమరుల త్యాగఫలంగా,దాదాపు 90సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అనంతరం,ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామిక ఆకాంక్షల స్వాతంత్ర్య దేశాల ఆవిర్భావ పరిణామాల వలన బ్రిటిష్ వలస పాలకుల పారాయణం చేయడంతో 1947 ఆగస్ట్ 15 న, భారతదేశంకు స్వాతంత్ర్యం వచ్చింది.

ప్రముఖ కవి దాశరథి కృష్ణమాచార్య తన రచనల్లో తెలంగాణ తల్లిని సంబోధించాడు. మహాంధ్రోదయంలో తెలంగాణ తల్లి,ఆంధ్ర అంబిక పదాలను రెండు ప్రాంతాలకు పర్యాయ పదాలుగా రాశారు.మద్రాస్ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ గా విడిపోవాలనే ఆకాంక్షతో ఆంధ్ర మాత భావన వచ్చింది.పొట్టి శ్రీరాములు ఆత్మార్పనతో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం కొనసాగిన పోరాట ఫలితంగా 1953 అక్టోబర్ 1న,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భవించింది.తెలుగు తల్లి భావనతో,పెట్టుబడి దారుల కుట్రల వలన,భాషాప్రయుక్త రాష్ట్రాలప్రతిపాదికన తెలంగాణ రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కలిసి 1956 నవంబర్ 1న,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఆవిర్భవించింది.అవిభక్త ఆంధ్రప్రదేశ్ లో రాజ్యాంగ బద్ధంగా తెలంగాణ ప్రాంత అభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు, కల్పించిన రక్షణలను పాలకులు అమలు చేయలేదు.దానితో ఖమ్మం జిల్లా ""పాల్వంచ థర్మల్ ఫవర్ స్టేషన్ ఉద్యోగ ఉపాధి అవకాశాలను తెలంగాణ ప్రాంత యువకులకు ఇవ్వాలని 1969 జనవరి 5 న దినసరి కార్మికులు నిరసనకు దిగారు.కార్మిక నాయకుడు కృష్ణ జనవరి 10న నిరాహారదీక్షలో కూర్చున్నాడు.వీరికి మద్దతుగా నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా విద్యార్థి నాయకుడు రవీంద్రనాథ్ మరియు మద్దతుగా మున్సిపాలిటీ ఉపాధ్యాక్షుడు శ్రీకవిరాజ మూర్తి ఖమ్మం జిల్లా కేంద్రం గాంధీ చౌక్ లో నిరాహార దీక్షలో కూర్చున్నారు.జనవరి 13న,ఉస్మానియా యూనివర్సిటీ లో "" తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి "" ఏర్పాటుతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలతో తొలిదశ ఉద్యమం ఉధృతం అయింది.దానితో రాజకీయ పార్టీ ఏర్పడింది.1969 ఫిబ్రవరి 28 న ""తెలంగాణ ప్రజా సమ్మేళనం ఏర్పడి, మార్చి 25 న ""తెలంగాణ ప్రజా సమితి""గా పేరు మార్చుకుంది. 1971 మార్చి 5 న జరిగిన లోకసభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజాసమితి పార,నీటి తొట్టి గుర్తుతో 47.5 శాతం ఓట్లతో 10 లోకసభ స్థానాలను గెలుచుకుంది.కాని అవకాశవాద రాజకీయ ఎజెండాగా 1971 సెప్టెంబర్ లో కాంగ్రెస్ లో విలీనమైంది.సెప్టెంబర్ 24న ముఖ్యమంత్రిగా ఉన్న కాసు బ్రహ్మానంద రెడ్డిని రాజీనామా చేయించి పి.వి నర్సింహారావు చేతికి పాలన పగ్గాలను ఇచ్చారు. పాలకుల దుర్నీతి,రాజకీయ పార్టీల కుతంత్రాల వలన, పోలీసుల కాల్పుల్లో 369 మంది విద్యార్థులఅమరత్వంతో తెలంగాణ తొలి దశ ఉద్యమం కల వాయిదా పడింది. విద్యార్థులు, మేధావులు, విద్యావంతులు,సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్,కవులు,కళాకారులు, రచయితలు చేసిన తెలంగాణ భావజాల వ్యాప్తి వలన తెలంగాణ మలి దశ ఉద్యమం పునఃప్రారంభ ము అయింది.1996 అక్టోబర్ 27న నిజామాబాద్ లో ప్రజా సంఘాలు కలిసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుపై జరిపిన సభకు కాళోజీ నారాయణ రావు, కొత్తపల్లి జయశంకర్ సార్, కొండా లక్ష్మణ్ బాపూజీ, భూపతి కృష్ణమూర్తి, గద్దర్,రఘువీరా రావు, 1997 మార్చి 8,9 తేదిలలో కూడా భువనగిరిలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై సభలు జరిగాయి.సూర్యాపేట డిక్లరేషన్ ను డాక్టర్ చెరుకు సుధాకర్ ప్రకటించారు. 1997 ఆగస్ట్ లో ""తెలంగాణ మహాసభ ఏర్పడింది. 1997 డిసెంబర్ 28,29 తేదిలలో హన్మకొండలో ""ప్రజాస్వామిక తెలంగాణ ఆకాంక్షల పేరుతో ""ఆలిండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరం ఆధ్వర్యంలో సభలు జరిగాయి. ప్రొపెసర్ జి.ఎన్ సాయిబాబా 50 డిమాండ్లతో""వరంగల్ డిక్లరేషన్ ""ను ప్రకటించారు. 1998 జూలైలో హైదరాబాద్ రాణా ప్రతాప్ పంక్షన్హాల్లో జరిగిన సమావేశంలో "తెలంగాణ జనసభ"ఏర్పడింది. 2001 ఏప్రిల్ 21న కల్వకుంట్ల చంద్రశేఖరరావు తన ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేశాడు. హైదరాబాద్ జలదృశ్యంలో జరిగిన సమావేశంలో ఏప్రిల్ 27 న "" తెలంగాణ రాష్ట్ర సమితి "" రాజకీయ పార్టీని ప్రకటించారు.2009 నవంబర్ 29 నుండి సిద్దిపేటలో అమరణ నిరాహారదీక్ష చేయడానికి కరీంనగర్ నుండి బయలుదేరిన కేసీఆర్ ను అలుగునూర్ దగ్గర అరెస్ట్ చేసి ఖమ్మం జిల్లా కేంద్రానికి తరలించారు.కేసీఆర్ అరెస్ట్ కు వ్యతిరేకంగా కాసోజు శ్రీకాంతాచారి హైదరాబాద్ ఎల్.బి నగర్ చౌరస్తాలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమ జాలను రగిల్చినాడు. హాస్పత్రిలో చికిత్స పొందుతూ డిసెంబర్ 3నాటి రాత్రి 10- 30 గంటలకు మలి దశ తెలంగాణ ఉద్యమం మొదటి అమరుడిగా చరిత్రలో నిలిచాడు.ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో కెసిఅర్ ఆమరణ నిరాహారదీక్షను విరమించినట్లుగా మీడియాలో ప్రసారం కావడంతో ఉస్మా నియా యూనివర్సిటీ విద్యార్థులు శవయాత్ర నిర్వహించి నిరసనను తెలిపి విద్యార్థి లోకమే ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. దానితో కెసిఅర్ స్పందించి నేను ఆమరణ నిరాహారదీక్షను విరమించలేదని,మాత్రలు వేసుకుని నీళ్లు తాగిన సంఘటనను మీడియాలో ప్రసారం చేసి ఉద్యమ కుట్రకు పాల్పడినారని, విద్యార్థులు ఎవరు ఆత్మబలిదానాలు చేసుకోవద్దని హితవు చెప్పారు.కెసిఅర్ ను నవంబర్ 30 న హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ కు తరలించగా 10 రోజుల దీక్ష అనంతరం కేంద్రంలోని యుపిఎ కాంగ్రెస్ పార్టీల కూటమి ప్రభుత్వం డిసెంబర్ 9న అప్పటి హోం మంత్రి పి.చిదంబరంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రకటించడంతో కెసిఅర్ అమరణ నిరాహారదీక్షను విరమించాడు.2010 అక్టోబర్ 9న ""తెలంగాణ ప్రజా ఫ్రంట్ ""2011 ఫిబ్రవరి 21 న ""తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ ""ఏర్పడింది. ఉస్మానియా యూనివర్సిటీలో""సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్,తెలంగాణ ఐక్య వేదిక, తెలంగాణ విద్యార్థుల ఐక్య వేదిక, విద్యావంతుల వేదిక,2005 జనవరిలో ""తల్లి తెలంగాణ పార్టీ, ఇంకా గ్రామ గ్రామాన అన్నీ సామాజిక సంఘాలు జేఏసీ సంఘాలుగా ఏర్పడి తెలంగాణ ఉద్య మ సంస్థలు ఇచ్చిన కార్యచరణతో ఉవ్వెత్తున ఉద్యమంలో పాల్గొన్నారు.

2010 మార్చి 10 న టాంక్ బండ్పై లక్ష మందికి పైగా ఉద్యమకారులతో ""మిలియన్ మార్చ్" పోరు జరిగింది.సకల జనుల సమ్మెలో భాగంగా 2011 సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 17 వరకు సింగరేణి కార్మికులు చేసిన సమ్మె వలన 62.69 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి కుంటుపడింది. దానితో రామగుండం నేషనల్ ఫవర్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ 546.2 మిలియన్ యూనిట్స్, అలాగే సింహాద్రి ఎన్టీపీసీ 294.9 మిలియన్ యూనిట్స్ విద్యుత్ ఉత్పత్తి సన్నగిల్లింది.ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కాకతీయ థర్మల్ ఫవర్ స్టేషన్ లో 28 మిలియన్ యూనిట్ల విద్యుత్ కుంటుపడింది. రాష్ట్ర విద్యుత్ అవసరాల గురించి కొనుగోలు చేసిన విద్యుత్ వలన 250 కోట్ల భారం పడింది.విద్యుత్ కొరత కారణంగా అనేక పరిశ్రమలలో ఉత్పత్తి కుంటుపడింది.వ్యవసాయ రంగంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొనవి.ఇంకా సింగరేణి కార్మికులు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై జరిపిన రబ్బరు బుల్లెట్ల కాల్పులకు వ్యతిరేకంగా,తెలంగాణ ప్రాంత ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ,పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టా లని,శ్రీకృష్ణ కమిటీ పర్యటనకు వ్యతిరేకంగా వివిధ సందర్భాలలో 9 రోజులు సమ్మె చేశారు. తెలంగాణ ఫిల్మ్ చాంబర్ పిలుపుతో సెప్టెంబర్ 14,15 తేదిలలో 450 సినిమా థియేటర్ల మూసివేత. సెప్టెంబర్ 24,25 తేదిలలో రెండు రోజులు ఆటోల బంద్ జరిగింది. సెప్టెంబర్ 16 నుండి అక్టోబర్ 24 వరకు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు 42 రోజులు సమ్మెలో పాల్గొన్నారు. సెప్టెంబర్ 19 నుండి ఆర్టీసీ విద్యుత్ బోర్డ్ ఉద్యోగుల సమ్మె 22 రోజులు కొనసాగింది. ఆర్టీసీకి రూ.200 కోట్ల నష్టం జరిగింది.నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కు రూ.320 కోట్ల ఆదాయాలు నిలచిపోయినవి.ఎక్సైజ్ ఉద్యోగుల సమ్మె వలన రూ.50 కోట్లు,ఫార్మా స్యూటికల్ పదార్థాల తయారీదారులు రూ.500 కోట్లు అసోచామ్ (అసోసియేటెడ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇం డస్ట్రీ ఆఫ్ ఇండియా) వెల్లడించిన నష్టం రూ.10 వేల కోట్లుగా చెప్పింది.

**(మిగతా రేపటి సంచికలో)**

# తైవాన్ కు అమెరికా అండ

చైనా మళ్ళీ తైవాన్ మాదే నంటూ దూకుడు పెంచింది.అది మా అంతర్భాగం అని చైనా వాదిస్తోంది. గతంలో భారత్ లోని అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం కూడా మావే అని భారత్ తొ కూడా కయ్యానికి కాలు దువ్వింది. భారత్ దీటుగా సమాధానం ఇచ్చే సరికి వెనుకంజ వేసింది. కాని తైవాన్ విషయం వేరు. తైవాన్ మాది ప్రజాస్వామ్య దేశమని, మా పౌరులు చైనా లో కలసి పోమని, తైవాన్ ను కాపాడుకుంటామని చెబుతున్నారు. ప్రజల అండ తైవాన్ కు పుష్కలంగా ఉంది. దీనికి తోడు అగ్రరాజ్యం సహాయం, సహకారం తైవాన్ కు ఉంది. అమెరికా బలం తైవాన్ కు ఉండటంతో చైనా జాప్యం చేస్తోంది. కేవలం మాటలు ధోరణితో తైవాన్ ను దెబ్బ తీయాలనీ చూస్తోంది.ఒక వేళ చైనా, తైవాన్ ను ఆక్రమించాలి అని అనుకుంటే పెద్ద మూల్యమే చెల్లించాల్సి వస్తుంది. చైనాకు మద్దతుగా ఉత్తర కొరియా రావొచ్చు. రష్యా వస్తుంది కాని ఇటీవల ఐరోపా దేశాలకు రష్యా సరఫరా చేసే గ్యాస్ ఉక్రైన్ మార్గం గుండా పోతుండడం తొ ఉక్రైన్ గ్యాస్ మార్గాన్ని ధ్వంసం చేసింది. దీనితో భారీ నష్టం రష్యాకు సంభవించింది ఇప్పుడు దాని పునర్ నిర్మాణం పనులలో, యుద్ధ ఆలోచనలతో రష్యా ఉంది. ఇది ఆర్థికంగా రష్యాకు తీ రని నష్టం. రష్యా ఊహించని పరిణామం ఇది.ఈ దిశలో చైనా కు రష్యా అండగా నిలబడుతుందా అనేది ప్రశ్నగా ఉంది.చైనా మాత్రం తైవాన్ ను మా భూభాగంలో కలుపుతాం అని బీరాలు పలుకుతూ ఉంది. దీనికి తైవాన్ అధ్యక్షుడు లాయి చింగ్ స్పందిస్తూ పునరేకికరణ చైనా అనుకున్నట్లు అంత సాధ్యం కాదు అని చెప్పడం గమనార్హం. తైవా న్ అంత ధీమాగా చెప్పడం చుస్తే అమెరికా మద్దతు ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా ఇప్పటికే రక్షణ ఆయుధాలు తైవాన్ కు సహాయం చేసింది. తైవాన్ అమెరికా ల మధ్య లోపాయకారి ఒప్పంధం జరిగినట్లు అనుమానాలు పొడచూపుతున్నాయి. అందుకే చైనా మా అంతర్గత వ్యవహారాలలో అమెరికా జోక్యం చేసుకోకుంటే మంచింది అని అమెరికాను హెచ్చరించింది. ఇవి చైనా తాటాకు చప్పుడులని అమెరికాకు తెలుసు. చైనా, తైవాన్ చుట్టూ సైనిక, వైమానిక విన్యాసాలు చేపట్టిన దరిమిలా వాషింగ్టన్, బీజింగ్ ల మధ్య దూరం పెరిగింది. తైవాన్ ను కాపాడి ప్రజాస్వామ్యన్ని నిలబెడతాం అనే దృక్పధంతొ అమెరికా ఉంది.ఇదే అమెరికా, చైనా ల మధ్య ఉద్రిక్తతలు పెంచుతావుంది.చైనా, తైవాన్ మధ్య ఆరోగ్య కర చర్చలు జరగాలని తైవాన్ వాదిస్తోంది.కాని చైనా స్పందించ లేదు. తైవాన్ కు ఆర్థిక నష్టం కలిగించాలనే తలంపుతో తైవాన్ కు వచ్చే పర్యాటకులను, విద్యార్థులను చైనా నిషేధించిందని ఇది సబబు కాదని తైవాన్ వాదన.పునరేకికరణ మా లక్ష్మం అని చైనా చెబుతున్నా , తైవాన్ బెదరడం లేదు. అమెరికా పూర్తి భరోసా తైవాన్ కు ఇచ్చినట్లు తెలుస్తోంది. చైనా వైమానిక విన్యాసాలతో మమ్మలను భయ కంపితులను చేయాలని చూసినా మా తైవాన్ ప్రజలు తమ మాతృదేశాన్ని చైనా పరం కానివ్వమని, అది మాకెంతో ధైర్యాన్ని ఇస్తుందని లాయి చింగ్ వ్యాఖ్యానించాడు.ఏది ఏమైనా చైనా చేసే బెదరింపులు, విన్యాసాలు మాలో ఇంకా దేశభక్తిని కలిగిస్తాయని చెప్పడం చూస్తే తైవాన్ అక్రమణ చైనా కు అంత సులభం కాదని స్పష్టమవుతోంది.చైనా, తైవాన్ అక్రమిస్తే అమెరికా తప్పకుండా తైవాన్ పక్షం నిలుస్తుంది. అప్పుడు విశ్వం మరో యుద్ధం చూస్తుందేమో ఆ భయమే చైనా ను ఆందోళనకు గురి చేస్తోంది. మొత్తానికి చైనా, తైవాన్ తొ స్నేహ పూర్వక సంబంధాలను మెరుగు పరచుకుని యుద్ధ భయాన్ని ఆపుతుందని ఆశిద్దాం.


**- కనుమ ఎల్లారెడ్డి,**
**93915 23027.**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# గం.180 కి.మీ వేగంతో వందే భారత్ స్లీపర్ రయ్ రయ్

న్యూఢిల్లీ : దేశంలో మొట్టమొదటిసారిగా వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలు ఎక్కించేందుకు రైల్వే శాఖ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇందులోభాగంగానే రైలు వేగాన్ని క్రమక్రమంగా పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకున్నట్లు తెలిసింది. ఈమేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఓ వీడియోను షేర్ చేశారు.
అందులో వందే భారత్ స్లీపర్ రైలు 180 కి.మీవేగంతో రయ్యమ్మంటూ దూసుకెళ్లింది. అంత వేగంలోనూ రైల్లో సీటు వద్ద ఉన్న ట్రేపై పెట్టిన గ్లాసులో చుక్క నీరు కూడా కింద పడకపోవడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్గా మారింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సూచనల మేరకు రాజస్థాన్లోని కోటా రైల్వే డివిజన్లో ఈ పరీక్షలు నిర్వహించారు.
తొలుత జనవరి 1న రైలును 130 కి.మీ వేగంతో నడిపారు. ఆ తర్వాత వేగాన్ని 140, 150, 160కి పెంచారు. తాజాగా గురువారం ఈ వేగాన్ని గంటకు 180 కిలోమీటర్లకు పెంచారు. రాజస్థాన్లోని కోటా నుంచి లబాన్ స్టేషన్ల మధ్య 180 కి.మీ వేగంతో దూసుకెళ్లింది. ఆ సమయంలో సాధారణ ప్రయాణికులను సమం చేసేంత బరువును రైల్లో ఉంచారు. విభిన్నమైన ట్రాక్ పరిస్థితుల్లో దీన్ని పరీక్షించారు. వచ్చే నెలలోనూ ఈ ట్రయల్స్ కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.
మరికొన్ని నెలల్లో వందే భారత్ స్లీపర్ రైళ్ల ను పట్టాలెక్కించే అవకాశాలున్నాయి. ఈ స్లీపర్ రైల్లో మొత్తం 16 బోగీలు ఉంటాయని అందులో 10 థర్డ్ ఏసీకి, 4 సెకండ్ ఏసీకి, ఒక బోగీ ఫస్ట్ ఏసీకి కేటాయించారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. వందే భారత్ స్లీపర్ రైలులో సీటింగ్తో పాటు లగేజీ కోసం రెండు బోగీలు అందుబాటులో ఉంటాయి.



# డిల్లీకి ఆపదగా ఆప్ సర్కార్

■ మళ్లీ ఆ పార్టీ పాలన కొనసాగితే కష్టమే ■ ఆప్, అరవింద్ కేజ్రీవాల్ పై ప్రధాని మోడీ విమర్శలు
■ నాకు అద్దాల మేడ లేదు.. పేదల కోసం కోట్ల ఇళ్లు నిర్మించాం

న్యూఢిల్లీ :ఆమ్ ఆద్మీ పార్టీ దిల్లీకి ఆపదగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. ఆపద పదేళ్ల నుంచి దేశ రాజధానిని తన గుప్పిట్లోకి తీసుకుందని దుయ్యబట్టారు. ఆప్ పాలన ఇంకా కొనసాగితే దిల్లీ పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దిల్లీలో గృహ, విద్యా రంగాలకు చెందిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం రాంలీలా మైదానంలో జరిగిన సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ క్రమంలో ఆప్, డిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్పై మండిపడ్డారు. దిల్లీ డెవలప్మెంట్ అథారటీ ఆధ్వర్యంలో నిర్మించిన పలు నివాస సముదాయాలను ప్రారంభించిన ఆయన.. ఇటీవల చోటుచేసుకున్న సీఎం అధికారిక నివాసం పునరుద్ధరణ వివాదాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని, కానీ.. తానేమీ అద్దాల మేడ కట్టుకోలేదన్నారు. ఈ సందర్భంగా అధికార పార్టీని విపత్తు గా పేర్కొన్న మోదీ.. ప్రజలకు సౌకర్యాలను కల్పించడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైందన్నారు.
"మోదీ తన కోసం ఇల్లు కట్టుకోలేదన్న విషయం దేశం మొత్తానికి తెలుసు. అయినప్పటికీ గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లను నిర్మించి వారి కలలను సాకారం చేశాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆప్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన మోదీ.. లిక్కర్, స్కూల్, పొల్యూషన్ స్కామ్లకు పాల్పడ్డారని ఆరోపించారు. బహిరంగంగానే అవినీతికి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. గత పదేళ్లుగా దిల్లీని ఓ విపత్తు చుట్టు ముట్టిందని.. ప్రజలు దానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమయ్యారని అన్నారు. "ఒకవైపు దిల్లీ అభివృద్ధి కోసం కేంద్రం చాలా ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు దిల్లీలోని ఆప్ సర్కార్ కేంద్రంపై అబద్ధాలు ప్రచారం చేస్తోంది. పాఠశాల విద్య, కాలుష్యంపై పోరాటం, మద్యం వ్యాపారం వరకు అనేక రంగాల్లో ఆప్ సర్కార్ అవినీతికి పాల్పడుతోంది. దిల్లీలో ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆపద ప్రభుత్వం కేంద్రంపై యుద్ధం ప్రారంభించింది. దాని నుంచి బయటపడాలని నిర్ణయించుకున్నాను. అని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.




దక్షిణ కొరియాలో

# ప్రజాస్వామ్యం కుప్పకూలింది

### అమెరికా చేతిలో కీలుబొమ్మగా మారింది
### ఉత్తర కొరియా సర్కారు ఎద్దేవా

పాంగ్యాంగ్ : దక్షిణ కొరియాలో నెలకొన్న రాజకీయ సంక్షోభాన్ని ఉత్తం కొరియా న్యూస్ ఏజెన్సీ ఎద్దేవా చేసింది. ఈ మేరకు పాంగ్యాంగ్లోని కేసీఎన్ఏ (కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ) కథనం వెలువరించింది. చాలా అరుదుగా మాత్రమే దక్షిణ కొరియా విషయాలపై ఈ పత్రిక స్పందిస్తుంది. "డిసెంబర్ 3వ తేదీన మార్షల్ లా తర్వాత కీలుబొమ్మ దేశమైన దక్షిణ కొరియాలో అసాధారణంగా అభిశంసనలు చోటు చేసుకొంటున్నాయి. ఇప్పటికే అధ్యక్షుడిపై అరెస్టు వారెంట్ జారీ అయింది. అక్కడ సామాజిక, రాజకీయ గందరగోళం నెలకొంది" అని పేర్కొంది.దక్షిణ కొరియాలో ప్రభుత్వ రంగ సంస్థలు, వ్యవస్థలను ఉత్తర కొరియా తరచూ అమెరికా చేతిలో కీలుబొమ్మలుగా అభివర్ణిస్తుంది. అయితే.. డిసెంబర్ 3వ తేదీన మార్షల్లా ప్రకటనపై మాత్రం ఆ దేశ పత్రికలు ఏమీ స్పందించలేదు. కిమ్ పాలనలో రాజకీయ సుస్థిరతను హైలైట్ చేసేందుకు ఈ కథనాలు, వ్యాఖ్యానాలు ప్రచురిస్తున్నట్లు దక్షిణ కొరియా సంస్థ యోన్ హాప్ పేర్కొంది.ప్రస్తుతం ఇరు కొరియా దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గతేడాది వరుసగా పాంగ్యాంగ్ క్షిపణి పరీక్షలు చేయడంతో పరిస్థితి దిగజారింది. దీంతోపాటు సియోల్పై వేల సంఖ్యలో చెత్త బెలూన్లను ప్రయోగించడంతో అక్కడి విమానయాన సంస్థలు తీవ్రంగా ఇబ్బంది పడ్డాయి. కొన్ని సందర్భాల్లో విమాన సర్వీసులను గంటల కొద్ది నిలిపివేయాల్సిన పరిస్థితి నెలకొంది.

# చైనాలో హెచ్ఎంపీవీ కలకలం



చైనా లో మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని, ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రుల ఎదుట క్యూ కట్టారంటూ వస్తోన్న వార్తలు మరోసారి ప్రపంచాన్ని వణికిస్తున్నాయి. 2001లోనే గుర్తించిన హ్యూమన్ మెటానిమోవైరస్ .. ప్రస్తుతం డ్రాగన్ దేశంలో వెలుగు చూస్తోన్న కేసులకు ఓ కారణం. చైనా ఉత్తర ప్రాంతంలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఆసియా దేశాలు కూడా దీనిపై దృష్టిసారించాయి. ఇంతకీ దీని లక్షణాలు ఏంటి..? నివారణ ఎలా..?
హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.
**వ్యాప్తి ఇలా..** దగ్గు, తుమ్ము వల్ల వెలువడే తుంపర్లు , వైరస్ బారిన పడిన వ్యక్తులతో సన్నిహితంగా మెలగడం, కరచాలనం, తాకడం వంటి చర్యలు, వైరస్ వ్యాపించిన ప్రాంతాలను తాకిన తర్వాత నోరు, ముక్కు, కళ్లను తాకితే నివారణ ఇలా..చిన్నపాటి ముందుజాగ్రత్త చర్యలతో ఈ వైరస్ దరిచేరకుండా చూసుకోవచ్చు.సబ్బుతో 20 సెకండ్ల పాటు తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలిశుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని తాకకుండా చూసుకోవాలి వైరస్ బారినపడిన వ్యక్తులకు దూరం పాటించాలి, తరచూ తాకాల్సి వచ్చే పరిసరాలను శుభ్రం చేసుకోవాలి, వైరస్ బారినపడినవారు దగ్గు, తుమ్ము వచ్చేప్పుడు నోరు, ముక్కును కవర్ చేసుకోవాలి. ఆ తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలి, ఆ వ్యక్తులు తమ వస్తువులను ఇతరులతో పంచుకోకుండా చూసుకోవాలి, లక్షణాలు కనిపిస్తున్నప్పుడు నలుగురిలోకి వెళ్లడం కంటే ఇంట్లో రెస్ట్ తీసుకుంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. దానివల్ల వ్యాప్తికి అడ్డుకట్ట వేయవచ్చని చెప్తున్నారు

# ప్రపంచం ఎదుట అమెరికా నవ్వులు

### అమెరికాలో ఇటీవల జరిగిన దాడులపై డెమోక్రట్లు సిగ్గు పడాలి
### అగ్రరాజ్యానికి కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్




వాషింగ్టన్ః న్యూఇయర్ వేళ.. అగ్రరాజ్యం లో వరుస ఘటనలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం ముందు అమెరికాను నవ్వులపాలు చేశారంటూ డెమోక్రట్లపై విరుచుకుపడ్డారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. 'అమెరికా విఫలమైంది. ప్రపంచమంతా మనల్ని చూసి నవ్వుతోంది. సరిహద్దులు తెరిచిపెట్టడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. బలహీనమైన, అసమర్థమైన, మనుగడ లేని నాయకత్వమే వీటికి కారణం. డిపార్ట్మెంట్ ఆఫ్ జస్టిస్ ఎఫ్బీఐ డెమోక్రట్ల ప్రభుత్వం, స్థానిక న్యాయవాదులు తమ విధిని సరిగా నిర్వర్తించడం లేదు. రాజకీయ ప్రత్యర్థులపై చట్టవిరుద్ధమైన దాడి చేయడానికే ఎక్కువ సమయాన్ని వెచ్చించారు. దేశం లోపల, బయట జరుగుతున్న హింసాత్మక ఘటనల గురించి, వాటినుంచి అమెరికన్లను రక్షించడం వంటి వాటిపై దృష్టి సారించలేదు. ఫలితంగా చొరబాటుదారులు మన దేశం, ప్రభుత్వం వంటి అన్ని అంశాల్లోకి ప్రవేశించారు. దేశంలో ఇలాంటివి జరిగినందుకు డెమోక్రట్లు సిగ్గుపడాలి. మరింత ఆలస్యం కాకముందే సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (%జుఱూ%) రంగంలోకి దిగాలి. అమెరికాలో జాతీయ భద్రతా, ప్రజాస్వామ్యం క్షీణిస్తోంది. బలమైన, శక్తివంతమైన నాయకత్వం ఉన్నప్పుడే దానిని ఆపగలదు. జనవరి 20న కలుద్దాం' అని రాసుకొచ్చారు.
బుధవారం న్యూ ఆర్లీన్స్లో కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా ఓ దుండగుడు తన వాహనంతో బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 15 మంది మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. ఇంతలోనే లాస్ వెగాస్లో మరో పేలుడు చోటుచేసుకుంది. అది కూడా అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ( నకు చెందిన ఇంటర్నేషనల్ హోటల్ వెలుపల ఉన్న టెస్లా కారులో ఈ పేలుడు జరిగింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. ఏడుగురు గాయపడ్డారు. కారులో ఉన్న పేలుడు పదార్థాల కారణంగా ఈ ఘటన చోటుచేసుకుందని అధికారులు తెలిపారు. మరోవైపు న్యూయార్క్ లోని క్వీన్స్ కౌంటీకి చెందిన అమజురా నైట్క్లబ్లో జరిగిన కాల్పుల్లో 11 మంది గాయపడ్డారు. ఈ వరుస ఘటనలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ భార్యకు ప్రధాని మోదీ ఖరీదైన గిఫ్ట్

■ ఇప్పటికీ కొనసాగుతున్న అమెరికా- భారత్ మధ్య సంబంధాలు


న్యూఢిల్లీ : విదేశీ అతిథుల పర్యటనల్లో బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం చాలా సాధారణం. ఒకదేశం నాయకులు మరో దేశ నాయకులకు ఖరీదైనా బహుమతులు బహుకరిస్తుంటారు. వాటిలో.. వారి అభిరుచులు, వారి దేశాలు, ప్రాంతాల ప్రత్యేకతల్ని తెలిపేలా ప్రత్యేకంగా రూపొందించిన గిఫ్ట్స్ ఇస్తుంటారు. అలా..వచ్చిన వాటిని ఆయా దేశ నాయకులు ఎంతో ఇష్టంతో అందుకుంటారు. అలా నాలుగేళ్లుగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఆయన సతీమణి జిల్ బైడెన్ ఎన్నో ఖరీదైన బహుమతులు అందుకున్నారు. కానీ.. వీటిలో ఎక్కువ విలువైన బహుమతి భారత్ నుంచి అందింది. ఈ విషయాన్ని తాజాగా.. అమెరికా అధికారులు వెల్లడించారు. దాంతో.. మోదీ ఏ బహుమతి ఇచ్చారు. దాని ప్రత్యేకతలు ఏంటి అనే విషయాల గురించి ప్రత్యేకంగా చర్చ జరుగుతోంది.
**ఇంతకీ.. ఆ గిఫ్ట్ ఏంటో తెలుసా..** అమెరికా – భారత్ మధ్య సంబంధాలు చాలా బాగుంటాయి. అధ్యక్షులు మారుతున్నా.. అంతర్జాతీయ పరిస్థితులు మారుతున్నా.. నాయకుల మధ్య మాత్రం సత్సంబంధాలు కొనసాగుతూనే ఉంటాయి. వీటిలో భాగంగానే ఇరు దేశాల అధినేతలు.. ఒకరి దేశంలో మరొకరు పర్యటిస్తుంటారు. ఆ సమయాల్లో వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంటారు. వారికి ఇష్టమైన వస్తువుల్ని ఇస్తుంటారు. అలా.. 2023లో విదేశీ నాయకుల నుంచి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, అమెరికా ప్రథమ మహిళ జిల్ బైడెన్ లక్షల డాలర్ల బహుమతులు అందాయి. వాటిలో.. భారత ప్రధాని మోదీ అందించిన గిఫ్ట్ అన్నింటికంటే ఎక్కువ విలువైందిగా అధికారులు తెలిపారు. అవును.. 2023లో అమెరికాలో పర్యటించిన ప్రధాని మోదీ.. వివిధ గిఫ్ట్స్ అందించగా.. అందులో జిల్ బైడెన్ కోసం 20 వేల డాలర్ల విలువైన వజ్రాన్ని అందిచారు. దీని విలువ మన కరెన్సీలో అయితే రూ.17 లక్షల 15 వేల వరకు ఉంటుంది.
జిల్ బైడెన్ కోసం ప్రధాని మోదీ 7.5 క్యారెట్ల వజ్రాన్ని బహుకరించారు. ఆ తర్వాత ఉక్రెయిన్ రాయబారి నుంచి 14,063 డాలర్ల విలువైన బ్రూచ్ అనే ఆభరణాన్ని బహుకరించారు. వీటితో పాటే.. బ్రాస్ లైట్లు, ఫోటో గ్రఫీ ఆల్బమ్ వంటివి ఈజిప్ట్ అధ్యక్షుడు, ఆయన సతీమణి నుంచి బైడెన్, జిల్ బైడెన్ అందుకున్నారు. ఈ విషయాన్ని స్టేట్ డిపార్ట్మెంట్ వార్షిక మదింపు సమయంలో రూపొందించిన నివేదికలో వెల్లడించింది.
అయితే.. ఈ బహుమతులు అధ్యక్షులు కానీ వారి కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగా చెందవని అమెరికా అధికారులు తెలిపారు. వాటిలో దాదాపు మొత్తం స్టేట్ డిపార్ట్మెంట్ కు చెందిన ఆర్కివ్స్ కు వెళతాయి. అక్కడ వాటిని భద్రపరుస్తారు. వాటితోనే.. కొన్ని మ్యూజియమ్స్, మరికొన్ని వాటిని జాగ్రత్తగా భద్రపరుస్తారు. తర్వాత తరాలకు తెలిసేలా, అధ్యక్ష పాలనల్లో అందుకున్న వస్తువులు తెలిసేలా.. ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు. అమెరికా అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు బైడెన్ ఎన్నో ఖరీదైన బహుమతులు అందుకున్నారు. వాటిలో ఇటీవల అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు సుక్ యోల్ యూన్ అందించిన యుఎస్ డాలర్లు 7,100 విలువైన స్మారక ఫోటో ఆల్బమ్, మంగోలియన్ ప్రధాన మంత్రి బహుకరించినయుఎస్ డాలర్లు 3,495 మంగోలియన్ యోధుల విగ్రహం, యుఎస్ డాలర్లు 3,300 వెండి గిన్నె సహా.. అనేకం ఉన్నాయి. బ్రూనై సుల్తాన్.. యుఎస్ డాలర్లు 3,160 స్టెర్లింగ్ వెండి ట్రే, ఇజ్రాయెల్ అధ్యక్షుడు, ఉక్రేనియన్ ప్రెసిడెంట్ వ్లాదిమిర్ జెలెన్స్కీ నుంచి యుఎస్ డాలర్లు 2,400 విలువైన కోల్లెజ్ ఉన్నాయి.
ఫెడరల్ చట్టం ప్రకారం ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ అధికారులు విదేశీ నాయకులు నుంచి అందిన బహుమతులు యుఎస్ డాలర్లు 480 కంటే ఎక్కువగ ఉంటే



వాటిని ప్రత్యేకంగా నేషనల్ ఆర్కైవ్స్కు బదిలీ చేస్తారు. లేదా.. అధికారిక ప్రదర్శనలలో ఉంచుతారు. కొన్ని సార్లు ఈ బహుమతుల్ని వేలంలో విక్రయిస్తారు కూడా.. కానీ ఇది చాలా అరుదుగా జరుగుతుంటాయని అమెరికా అధికారులు తెలుపుతున్నారు.
అయితే.. అమెరికా నాయకులతో పాటు సెంట్రల్ ఇంటిలిజెన్స్ ఏజెన్సీ అధికారులు సైతం అనేక ఖరీదైన బహుమతులు అందుకుంటుంటారు. కానీ.. వాటిని ఎట్టిపరిస్థితుల్లో వినియోగించడం కానీ, అధికారిక నివాసాలు, సీఐఏ కార్యాలయాల్లో ఉంచకూడదని డిపార్ట్మెంట్ ఆఫీస్ ఆఫ్ ప్రోటోకాల్ సూచిస్తుంది. వీటిలో పలువురు ఉద్యోగులకు చేతి గడియారాలు, పెర్ఫ్యూమ్, ఆభరణాలు, విలాసవంతమైన బహుమతులు అందుకున్నట్లు నివేదికలో వెల్లడించారు. అయితే.. భద్రతా కారణాల దృష్ట్యా.. వీటిని నాశనం చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా.. వీటి విలువ %ఖూణ% 1,32,000 కంటే ఎక్కువని తెలిపారు.

# పెట్టుబడి కంటే ఐడియా ముఖ్యం

■ ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలలో ఏపి సీఎం చంద్రబాబు ■ ఏపీలో జరుగుతున్న అభివృద్ధి ఉద్యమంలో అంతా పాల్గొనాలని పిలుపు ■ ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించడం అభినందనీయం
■ ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ గురించి ఆరోజు తాను చెప్పింది ఇవాళ నిజమైందని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ప్రాంతం గొప్ప ఐటీ సిటీగా మారుతుందని ఆనాడే ఊహించానని, విజన్ 2020 తయారు చేసుకుని ఆనాడు ముందుకెళ్లామని గుర్తు చేశారు. హైదరాబాద్లోని హెచ్ఐసీసీలో ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలను సీఎం చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.
**ఇది చాలా సంతోషకరమైన రోజు:**
ప్రపంచ నలుమూలలా ఉన్న వివిధ దేశాల తెలుగు సమాఖ్యల అధ్యక్షులు ఇక్కడకు వచ్చారని సీఎం చంద్రబాబు అన్నారు. తన జీవితంలో ఇది చాలా సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ ఉత్సవాలు జరుపుకుంటున్నామని, ఎన్టీఆర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైందని గుర్తు చేశారు. అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు, శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు తెలుగువారు ఎక్కడున్నా ఒకటేనని అన్నారు.ఐటీ సిటీగా మారుతుందని ముందే ఊహించా: ఈ ప్రాంతం గొప్ప ఐటీ సిటీగా మారుతుందని ఆనాడే ఊహించానని, ఆరోజు నేను చెప్పింది ఇవాళ నిజమైందిని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విజన్ 2020 తయారు చేసుకుని ఆనాడు ముందుకెళ్లామని, తెలుగు ఏంజిల్స్ అనే పేరుతో అద్భుత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారమని గుర్తు చేశారు. ప్రపంచంలోనే మేటి నగరంగా హైదరాబాద్ మారిందంటే దూరదృష్టే కారణమని, ఆనాడు టీడీపీ ప్రభుత్వం వేసిన పునాది వల్లే ఇక్కడ ఆదాయం పెరిగిందని వెల్లడించారు. దేశ విదేశాల్లో తెలుగువాళ్లు గొప్పగా రాణిస్తున్నారని, దేశానికి దశ, దిశ చూపించిన వ్యక్తి పీవీ నరసింహారావు అని కొనియాడారు.
ఆనాడు ఐటీ అంటే అనేకమంది ఎగతాళి చేశారు. విదేశాల్లో అనేకమంది తెలుగువారు పారిశ్రామికవేత్తలుగా మారారు. అమెరికాలో మన తెలుగువాళ్లే ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నారు. మీరు ఏ దేశానికి వెళ్లినా అద్భుతంగా రాణించిన తెలుగువాళ్లు కనిపిస్తారు. ఉన్నత చదువులకు అమెరికా వెళ్లిన వారిలో 55 శాతం తెలుగువాళ్లే. ఎక్కడికి వెళ్లినా మాతృభూమిని మరిచిపోకూడదని అనేకసార్లు చెప్పా. నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువాళ్లు మరింత ఉన్నతస్థితికి ఎదగాలి". – చంద్రబాబు, సీఎం ఏఐ, డీప్ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి: ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలని, ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఉండాలని తెలిపారు. పెట్టుబడుల కంటే ఐడియాలు చాలా ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. దుబాయి ప్రభుత్వ సాయంతో ఆనాడు ఈ కన్వెన్షన్ నిర్మించామని, ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా అనేక భవనాలు నిర్మించినట్లు తెలిపారు. అనేక దేశాలు తిరిగి ఐటీ కంపెనీలు ఇక్కడకు వచ్చేలా చేశానని గుర్తు చేశారు. తెలుగువాళ్లు ఎక్కడున్నా పరస్పరం సహకరించుకోవాలని, ఐక్యంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఏఏ దేశాల్లో ఎలాంటి అవకాశాలు ఉన్నాయో తెలుగువాళ్లకు తెలుసన్న సీఎం, విజన్ 2047తో ముందుకెళ్తున్నామని తెలిపారు. 2047 నాటికి మనం ప్రపంచంలోనే మొదటి, రెండో స్థానంలో ఉంటామని, చిన్న ఆలోచనతో అనేకమంది తెలుగువాళ్లు కోటీశ్వరులు అయ్యారని పేర్కొన్నారు.పుట్టిన రాష్ట్రాన్ని మరవకూడదు: చిన్న ఆలోచనతో ర్యాపిడో స్థాపించి గొప్పగా రాణించారని, కో వర్కింగ్ స్పేస్ ద్వారా వేలమందికి ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. వినూత్నంగా ఆలోచిస్తే తెలుగువాళ్లు మరింత రాణిస్తారని, జీరో పావర్టీ మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. 90 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత మనదన్న సీఎం, పీపీపీ విధానంలో అనేక ప్రాజెక్టులు కట్టుకున్నామని తెలిపారు. పీపీపీ విధానం భవిష్యత్తులో మరింత విస్తరించాలన్న సీఎం, టాప్-10లో ఉన్న తెలుగు పారిశ్రామికవేత్తలు ఇతరులకు మెంటార్గా ఉండాలని ఆకాంక్షించారు. ఎక్కడున్నా, ఎంత సంపాదించినా పుట్టిన రాష్ట్రాన్ని మరవకూడదన్నారు. ఐటీలో రాణించినవారు తెలుగు రాష్ట్రాల్లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని కోరారు. కొన్ని దేశాల్లో జనాభా రేటు తగ్గిపోతోందని, జపాన్, జర్మనీ దేశాలు భారతీయుల వైపు చూస్తున్నాయని తెలిపారు. చదువు, సంపద, జనాభాకు అవినాభావ సంబంధం ఉంటుందని తెలిపారు. ఏపీలో నదులు అనుసంధానం చేస్తున్నాం: ఏపీలో నదులు అనుసంధానం చేస్తున్నామన్న సీఎం, పంటలకు సాగునీరు కొరత లేకుండా చూస్తామని అన్నారు. రైతుల ఆదాయం పెంచేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇళ్లపై, పొలాల్లో ప్యానళ్లు ఏర్పాటుచేసి సౌరశక్తి తయారుచేస్తున్నామని తెలిపారు. ఉత్పత్తుల తయారీలో మరింత నాణ్యత, కచ్చితత్వం పాటించాలన్న సీఎం చంద్రబాబు, సింగపూర్ను చూసి హైదరాబాద్లో రాత్రిపూట శుభ్రత చేపట్టామని అన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ఉద్యమంగా తీసుకుని ముందుకెళ్తున్నామని, డీప్టెక్ ఆధారంగా మరింత ముందుకెళ్లాలని కోరుతున్నానన్నారు. వాట్సప్ ద్వారా 150 సేవలు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధి ఉద్యమంలో మీరంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎలాంటి ఆలోచనలున్నా మా ప్రభుత్వంతో పంచుకోవాలని కోరుతున్నానన్నారు.
టెక్నాలజీకి బానిసగా మారితే జీవితాలు నాశనం అవుతాయి: తెలుగువారికి గౌరవం తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని, తెలుగుభాష వికాసానికి రామోజీరావు ఎంతో కృషి చేశారని, తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఇప్పుడు చేయాల్సింది హార్డ్వర్క్ కాదని, స్మార్ట్వర్క్ అని సీఎం తెలిపారు. టెక్నాలజీకి డబుల్ ఎడ్జ్ ఉందని, చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. టెక్నాలజీని సరిగా వినియోగించుకుంటే మీరు ప్రపంచాన్ని శాసించవచ్చని, దానికి బానిసగా మారితే జీవితాలు నాశనం అవుతాయని అన్నారు

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో

# తాత్కాలిక సభ్యదేశంగా పాక్

### తాత్కాలిక సభ్యుడిగా తన రెండేళ్ల పదవీకాలం

న్యూఢిల్లీ : కొత్త సంవత్సరం ప్రారంభంతో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో చాలా మంది సభ్యులు మారిపోయారు. ఇప్పుడు దాయాది దేశం పాకిస్థాన్ కూడా సభ్యదేశంగా చేరింది. జనవరి 1, 2025 నుండి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లో తాత్కాలిక సభ్యుడిగా పాకిస్తాన్ తన రెండేళ్ల పదవీకాలాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా రాయబారి మునీర్ అక్రమ్ మాట్లాడుతూ ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లను పరిష్కరించేందుకు పాక్ ప్రతినిధి బృందం కృషి చేస్తుందన్నారు.
**'యాక్టివ్ అండ్ కన్స్ట్రక్టివ్' పాత్ర బీ**
భద్రతా మండలిలో మా ఉనికిని చాటుకుంటామని అక్రమ్ ప్రభుత్వ వార్తా సంస్థ %ూూూ% (అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్థాన్)కి తెలిపారు. 2025-26లో భద్రతా మండలిలో పాకిస్థాన్ తాత్కాలిక సభ్యదేశంగా ఉంటుంది. ప్రపంచ రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్న తరుణంలో మండలిలో సభ్యులుగా మారుతున్నామని అక్రమ్ అన్నారు. యూరప్, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా ఇతర చోట్ల యుద్ధాలు జరుగుతున్నాయి. ఆయుధ పోటీ వేగంగా పెరుగుతోంది.
**జూన్లో తాత్కాలిక సభ్యత్వం :**
15 మంది సభ్యులతో కూడిన భద్రతా మండలిలో పాకిస్థాన్ ఎనిమిదోసారి తాత్కాలిక సభ్యత్వం పొందింది. జూన్లో మెజారిటీ ఓటుతో పాకిస్తాన్ తాత్కాలిక సభ్యునిగా ఎన్నికైంది. 193 మంది సభ్యుల జనరల్ అసెంబ్లీలో పాకిస్తాన్కు 182 ఓట్లు వచ్చాయి. ఇది అవసరమైన 124 ఓట్ల కంటే చాలా ఎక్కువ. పాకిస్తాన్ గతంలో 2012-13, 2003-04, 1993-94, 1983-84, 1976-77, 1968-69, 1952-53లలో భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశంగా ఉంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో మొత్తం 15 సభ్య దేశాలు ఉన్నాయి. వాటిలో 5 శాశ్వతమైనవి. 10 తాత్కాలిక సభ్య దేశాలు. శాశ్వత సభ్యులుగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, చైనా ఉన్నాయి. భద్రతా మండలిలో 2 సంవత్సరాల పాటు 10 తాత్కాలిక దేశాలు చేర్చబడ్డాయి. ప్రాంతీయ ప్రాతిపదికన ఒక్కొక్కరిని ఎంపిక చేస్తారు. 5 సీట్లు ఆఫ్రికన్, ఆసియా దేశాలకు, ఒకటి తూర్పు ఐరోపా దేశాలకు, రెండు లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలకు, రెండు పశ్చిమ ఐరోపా, ఇతర దేశాలకు ఇవ్వబడ్డాయి.



# దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్సిసి రిటైనింగ్వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15 వ తేదీలోగా ఎట్టి పరిస్దితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రివర్యులు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిల తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం ఉండగా 64 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగా 170 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని వెంటనే ఈ భూములను సేకరించడానికి యజమానులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన భూసేకరణ జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నేరు వాగు పొంగి పొర్లడం వల్ల ఖమ్మం, పాలేరు నియోజకవర్గం ప్రజలు తరచూ వరద సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి పరిస్థితిని నియంత్రించడానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం ఒకటే పరిష్కారం అని అన్నారు. రిటైనింగ్ వాల్ డిజైన్ చేసే సమయంలో చెక్ డ్యాం ప్రవాహం పరిగణలోకి తీసుకున్నారా, నగరంలోని క్యాచ్ మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద అంచనా ఎంత వంటి వివరాలను ఈ సందర్భంగా మంత్రి గారు ఆరా తీశారు. ప్రతి నెల రెండు రోజులు ఈ పనులను తనిఖీ చేయడం ం ఫీల్డ్ లెవల్లో ఏర్పాటు చేయాలని

# ఏపి ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలకు వన్-స్టాప్ హెల్ప్ లైన్

● ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని మరింత బలోపేతం ● మంత్రి టీ.జీ భరత్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ః రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ భరత్ తెలిపారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో ఆహార పరిశ్రమల ప్రోత్సాహక సౌలభ్య వన్-స్టాప్ హెల్ప్లైన్ - 04045901100 ను మంత్రి టీజీ భరత్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలలో పారదర్శకతను పెంచడం, ఆహార ప్రాసెసింగ్ రంగంలోని పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, వారి సమస్యలకు పరిష్కార మార్గాలను చూపడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ హెల్ప్లైన్ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కు సంబంధించిన కీలకమైన సమాచారం, స్పష్టతలను అందించడం ద్వారా పెట్టుబడిదారులు మరియు పరిశ్రమలు సులభంగా తమ వ్యాపార కార్యకలాపాలను కొనసాగించేందుకు సహాయపడుతుందన్నారు. అంతేకాకుండా, ప్రాజెక్ట్ రిపోర్ట్ సమర్పణ నుండి అన్ని అవసరమైన దశల్లో ప్రభుత్వ అనుమతులు పొందే వరకు నూతన పరిశ్రమలకు సహాయ సహకారం అందించడంలో ఈ హెల్ప్లైన్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.దీని ద్వారా కొత్త పెట్టుబడులకు త్వరితగతిన అనుమతులు లభించేలా చూడబడుతుందన్నారు.మైక్రో-ఎంటర్ప్రెన్యూర్స్ తమ పరిసరాల్లో ఆహార ప్రాసెసింగ్ వ్యాపార అవకాశాలను గుర్తించేందుకు ఈ హెల్ప్లైన్ మార్గనిర్దేశం చేస్తుందని, ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం కింద జిల్లా రిసోర్స్ పర్సన్ (డి.ఆర్.పి) లను మైక్రో-ఎంటర్ప్రెన్యూర్లు అనుసంధానం చేస్తుందన్నారు. తద్వారా వారు తమ స్వంత ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి సహాయపడుతుందని తెలిపారు.పారిశ్రామిక రంగంలో సులభతరం చేయబడిన వ్యాపార కార్యకలాపాలను మరింత మెరుగుపరచేందుకు, ఈ హెల్ప్లైన్ ప్రభుత్వ అనుమతులు, ఆమోదాలు, ఇతర పరిపాలనా సమస్యలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు క్రియాశీలంగా పని చేస్తుందన్నారు. అలాగే, పిఎంఎఫ్ఎంఈ లోన్స్ కు సంబంధించి బ్యాంకుల సమస్యలను పరిష్కరించేందుకు మధ్యవర్తిగా వ్యవహరించి, తక్షణ రుణ ఆమోదాలు అందించేందుకు సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తుందనే విషయాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తుందని మంత్రి టీజీ భరత్ చెప్పారు.మరిన్ని వివరాల కోసం పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు 04045901100 నంబర్కు సంప్రదించి తక్షణ సహాయం, మార్గదర్శనం పొందవచ్చని కోరారు

## మార్చి నెలలో పిఠాపురంలో జనసేన ప్లీనరీ సమావేశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ః జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు ప్లీనరీ నిర్వహించాలని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయం. తీసుకున్నారు. మార్చి 12,13,14 తేదీల్లో పిఠాపురం నియోజక వర్గంలో ఆవిర్భావ దినోత్సవ ప్లీనరీ.జరుగుతుందని, ప్లీనరీ నిర్వహణపై విజయవాడలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. పలు అంశాలు చర్చించారు.

# రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

● ఆర్ఓ ఎఫ్ఆర్ పట్టాలు సాగు చేసుకుంటున్న రైతుల ఇబ్బందులకు చెక్ ● అన్ సర్వే ల్యాండ్స్ కు కొత్త నెంబర్లు కేటాయింపు మండలాల వారీగా రీ సర్వే చేపడతాం ● సన్న, చిన్నకారు రైతు భూ సమస్యలను పరిష్కరిస్తాం ● దేవాదాయ భూముల వివరాలు క్రమబద్ధీకరించేలా చర్యలు ● రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసుపార్థసారథి

మంగళగిరిః అటవీ భూములకు ఆర్ఓ ఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చినా అటవీ శాఖాధికారులు సాగు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు వెల్లువెత్తుతున్నాయి, వాటిపై ప్రభుత్వం దృష్టి సారించి సమస్యలకు చెక్ పెట్టి రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కోరారు. మంగళగిరి సీసీఎల్ఏ రాష్ట్ర కార్యాలయంలో రెవెన్యూ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం ప్రాంతీయ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సు దృష్టికి మంత్రి పార్థసారథి పలు సమస్యలను తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. అటవీ సరిహద్దుల్లో ఇచ్చిన ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులు సాగు చేసుకుంటున్నారని, కాని అటవీ పరిధి విషయంలో అధికారులు మారిన ప్రతిసారి ఇది అటవీ భూమి సాగు చేయకూడదని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంత్రి పార్థసారథి తెలిపారు. ఇప్పటికైనా రెవెన్యూ, అటవీ జాయింట్ కమిటీ ఏర్పాటు చేసి సర్వే చేసి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అన్ సర్వే ల్యాండ్స్ కు నూతన నెంబర్లు కేటాయించాలని మంత్రి పార్థసారధి కోరారు. అన్ సర్వే ల్యాండ్ సాగు చేసుకుంటున్న రైతుల ఇబ్బందులను గుర్తించి వారి సమస్యకు చెక్ పెట్టాలని సూచించారు. అలాగే గతంలో అటవీ భూమిగా నమోదై ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలను అందించాలని కోరారు. అభివృద్ధిలో భాగంగా పరిశ్రమలకు భూములు కేటాయిస్తున్నామని అలాగే సన్న, చిన్నకారు రైతులకు కూడా సాగు భూమి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఇక ప్రధాన సమస్య ఆన్ లైన్ నమోదైన వివరాలను సైతం కొందరు మండల స్థాయి అధికారులు మార్పులు చేస్తున్నారన్నారు. వాటితో గ్రామాల్లో సమస్యలు పెరిగిపోతున్నాయని, జిల్లా ఉన్నతాధికారులు అలాంటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అలాగే ఆన్ లైన్ లో మార్పులు చేసిన సదరు ఉద్యోగి పై చర్యలు తీసుకోవాలని కోరారు.సాగు భూములకు పట్టాలు ఉంటాయి, పట్టాదారు పాస్ పుస్తకాలు ఉంటాయి, యాజమాన్య ధృవీకరణ పత్రాలు అన్నీ ఉన్నా కాని సదరు యజమానులు ఇతర ప్రాంతాల్లో ఉండటాన్ని అవకాశంగా తీసుకుని ఆక్రమణలు జరుగుతున్నాయని వాటికి చెక్ పెట్టి వాస్తవ యాజమానులకు న్యాయం చేయాలన్నారు. అలాగే దేవాలయాలకు వందల ఎకరాలను దాతలు దానం చేయడం జరిగిందని, కాని అవి ఆక్రమణల్లో ఉన్నాయని, దేవాలయ భూసమస్యలను పరిష్కరించాలని కోరారు. నూజివీడు, ఉయ్యూరు తదితర ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకుని ఉంటున్న గృహాలకు సంబంధించి ఇటీవల వక్ఫ్ ఆస్తులంటూ క్లెయిమ్ చేయడంపై ఆ ప్రాంత ప్రజలు మల్లగుల్లాలు పడుతున్నారన్నారు. ఈ సమస్య పరిష్కారానికి రికార్డులు పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.ఈ సదస్సులో ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్యేలు బొండా ఉమా మహేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, గద్దె రామ్మోహన్, వసంత కృష్ణ ప్రసాద్, రాజగోపాల శ్రీరామ్ (తాతయ్య), వర్ల కుమార్ రాజా, కొలికపూడి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు రామరాజు, అశోక్ బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోదియా, సీసీఎల్ఏ జయలక్ష్మీ, 12 జిల్లాల కలెక్టర్లు, జేసీలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు




## తెలంగాణలో బ్లాక్ చెయిన్ సిటీ

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిది ,: తెలంగాణలో బ్లాక్ చైన్ సిటీని ఏర్పాటు చేయ బోతున్నట్లు రాష్ట్ర ఐటీ, పరి శ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఎక్కడ..ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలనే అంశం పై ఇప్పటికే సంబం ధిత పరిశ్రమలు, నిపుణు లతో సంప్రొదింపులు ప్రారంభిం చామన్నారు. శుక్రవారం మాదాపూర్ లో డ్రోన్ టెక్నాలజీ, రోబోటిక్స్ రంగంలో సుమారు 1800 మందికి ఉపాధి కల్పిస్తున్న 'సెంటిలియన్ నెట్ వర్క్స్ అండ్ హెచ్ సీ రోబోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్' నూతన క్యాంపస్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'కొత్త సాంకేతికల ఆవిష్కరణలో తెలంగాణను నంబర్ వన్ గా నిలిచేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం. ఆయా రంగాల్లో తెలంగాణ యువతకు స్కిల్స్ యూనివర్సిటీ, పరిశ్రమల సహకారంతో శిక్షణ ఇచ్చి.. ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నా. ఫ్యూచర్ సిటీలో నిర్మించ తలపెట్టిన ఏఐ యూనివర్సిటీకి త్వరలో శంఖుస్థాపన చేయబోతున్నాం. ప్రత్యేకంగా క్వాంటం కంప్యూటింగ్ లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ప్రారంభించబోతున్నాం' అని వివరించారు. 'దేశంలో ఫ్రాంటియర్ టెక్నాలజీ హబ్ ను ఏర్పాటు చేసే యోచనలో కేంద్రం ఉంది. ఆ హబ్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలంటూ ఇప్పటికే కేంద్రాన్ని కోరాం. ఇక్కడి అనుకూలతలను ప్రత్యేకంగా వివరించాం. ఈ విషయంలో కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నాం ' అని పేర్కొన్నారు. 'పౌర సేవలను చివరి వ్యక్తి వరకు సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఏఐ, బ్లాక్ చెయిన్ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను విరివిగా వినియోగించుకోబోతున్నాం. ఇటీవలి కాలంలో కీలకంగా మారిన డ్రోన్ టెక్నాలజీపై తెలంగాణ యువతకు ప్రత్యేకంగా శిక్షణనిచ్చి..వారికి ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కసరత్తు చేస్తున్నాం' అని వివరించారు.

## తెలంగాణ ఉపాధ్యాయ సంఘం దైనందిని ఆవిష్కరణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన డైరీని కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్ర సంఘం కార్యాలయం హైదరాబాద్ లో రాష్ట్ర అధ్యక్షులు హన్మంత్ రావు అధ్యక్షతన జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో కేంద్ర మంత్రి వర్యులు జి. కిషన్ రెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఏవియన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయనైనది.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తపస్ నిర్మాణాత్మకంగా బాధ్యతగా రాష్ట్రం లో పని చేస్తోంది. ప్రత్యేకంగా ప్రజా ప్రతినిధులు ఉండరు కేవలం ఉపాధ్యాయ వర్గాలకు ఆ సదుపాయము ఉన్నది.. రాబోయే ఎన్నికల్లో నిబద్దత గల జాతీయ వాదులను గెలిపించుకోవాలి. చట్టాల రూపకల్పనలో తపస్ భాగస్వామ్యం పెరగాలి. తెలంగాణ ఉపాధ్యాయ వర్గాలు, సంఘాలు ఉపాధ్యాయ పక్షంగా జాతీయ వాద సంఘానికి మద్దతుగా నిలబడాలని కోరారు. 317 జిఓ పరిష్కారం కోసం,జీతాల కోసం, ఇతర అనేక సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రభుత్వధోరణి ని ఎండగట్టాలంటే తపస్ ఏకైక ప్రత్యామ్నాయం అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనది ఈ బాధ్యతలు పవిత్ర భావన తో నిర్వహించడం లో తపస్ కీలక భూమిక పోషిస్తుంది అని ఉపాధ్యాయ లోకం తపస్ సంఘానికి తమ మద్దత్తు ఇవ్వాలి. నూతన జాతీయ విద్యా విధానం తెలంగాణ లో అమలు అయ్యేలా ఉపాధ్యాయ భూమిక సమర్ధవంతంగా నిర్వహించేలా కృషి చేయాలి.

కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రైల్వే ట్రాక్ ల నిర్మాణం

## భాగ్యనగర్ లో చర్లపల్లి టెర్మినల్ మణిహారం

### కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రైల్వేల ఆధునీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూకేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి మాట్లాడారు. జనవరి 6, 2025 న భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని చర్లపల్లి టెర్మినల్ ను ప్రారంభించుకోనుండడం గర్వకారణం అని అన్నారు..భాగ్యనగర మణిహారంలో చర్లపల్లి టెర్మినల్ మరొక మణిపూసగా చేరనుంది. భారత్ అభివృద్ధే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో దేశాన్ని పరుగులు పెట్టిస్తున్న నరేంద్ర మోదీ నాయకత్వం లో కేంద్ర రైల్వే శాఖా మంత్రివర్యులు అశ్వినీ వైష్ణవ్ సారథ్యంలో దేశమంతా రైల్వేరంగం అభివృద్ధి చెందుతోంది..భారతదేశానికి స్వాంతంత్ర్యం సిద్ధించిన తర్వాత తెలంగాణలోనే మొట్టమొదటి టెర్మినల్ గా చర్లపల్లి టెర్మినల్ చరిత్రలో నిలిచిపోనుంది. హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లలో నెలకొన్న ప్రయాణికుల రద్దీని తగ్గించేలా దోహదపడుతూ, ప్రతి రోజు సుమారు 24 ట్రైన్లు చర్లపల్లి టెర్మినల్ కేంద్రంగా రాకపోకలు సాగించనున్నాయి.రాబోయే కాలంలో గూడ్స్ రైళ్ల రాకపోకలకు కేంద్రంగా హైదరాబాద్ పారిశ్రామిక రంగం అభివృద్ధికి ఈ టెర్మినల్ మరింత దోహదపడనుంది.కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా రైల్వే ట్రాక్ ల నిర్మాణం, వరల్డ్ క్లాస్ లెవల్ లో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, వందేభారత్ రైళ్లను అందుబాటులోకి తేవడం కేవలం మోదీ గారి ప్రభుత్వానికే సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం గత పదేళ్లుగా రూ. 32 వేల కోట్లు కేటాయించి, 40 రైల్వేస్టేషన్లను, పలు రైల్వేలైన్లను ఆధునీకరించడం, 5 వందే భారత్ ట్రైన్లను కేటాయించడం తెలంగాణ పట్ల బిజెపి కి ఉన్న ప్రత్యేక అభిమానాన్ని చూపిస్తున్నది.బిజెపి ప్రభుత్వం కేవలం ఒక్క 2024-25 బడ్జెట్ లోనే రూ. 5,336 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన విధంగా కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఏ ఒక్క సంవత్సరం బడ్జెట్ లో ఇన్ని నిధులు కేటాయించడం సాధ్యపడలేదు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ను రూ. 720 కోట్లతో, నాంపల్లి రైల్వేస్టేషన్ ను రూ. 350 కోట్లతో ఆధునీకరించడం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సహకరించకపోయినా చర్లపల్లి టెర్మినల్ ను పూర్తిచేసుకుని, జనవరి 06, 2025 న హైదరాబాద్ లో ప్రారంభించుకోనుండడం గర్వకారణం అని అన్నారు.


# వితంతువుల హక్కుల కోసం పోరాటం చేశారు

● సంస్కర్త, ఉద్యమశీలి సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆడబిడ్డల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు చేపట్టింది.● రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సమాజంలో అనేక రుగ్మతలను పారద్రోలడానికి సావిత్రి బాయి పూలే గారు జీవితమంతా పోరాటం చేశారు. స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించారు. విద్యద్వారానే వికాసం చెందుతారని బలంగా విశ్వసించి, బాలికా విద్య కోసం విశేష కృషి చేశారు. మహిళలకు చదువు ముఖ్యమని భావించి అనేక కట్టుబాట్లు దాటుకుని, ప్రతిబంధకాలను ఎదుర్కొని అణగారిన ప్రజల కోసం, బీసీల అభ్యున్నతి కోసం పూలే దంపతులు ఉద్యమించారు.కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తూ పాలన అందిస్తున్నది.మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేలా నారీ శక్తి వందన్ అధినియమ్ చట్టాన్ని తీసుకొచ్చింది. వీధి వ్యాపారుల కోసం అనేక సంక్షేమ పథకాలతో ఆర్థిక సాయం అందిస్తోంది. మహిళా స్వయం సహాయ సమూహాలకు డ్రోన్స్ ను అందించేందుకు నమో డ్రోన్ దీదీ పథకాన్ని ప్రారంభించింది. మహిళా స్వయం సహాయక బృందాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నది. వ్యవసాయ రంగంలో పురుగుమందులను పిచికారీ చేసేందుకు మహిళా సంఘాలకు చేయూతను అందిస్తున్నది. మహిళలు సావిత్రిబాయి పూలే ని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి రావాల్సిన ఆవశ్యకత ఉంది. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రీబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం శుభపరిణామం. ఎన్నికలకు ముందు బీసీలకు అనేక హామీలిచ్చి, బీసీల ఓట్లు పొందిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి. బీసీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధత కల్పించి జనాభాకు అనుగుణంగా బడ్జెట్ లో నిధులు కేటాయించి, బీసీల అభివృద్ధికి పాటుపడుతామని హామీ ఇచ్చింది. ఇప్పటివరకు దానిపై కనీసం ఆలోచన చేయలేదు.బీసీల సంక్షేమం కోసం ప్రతిఏటా రూ. 20 వేల కోట్లు, ఐదేళ్లలో లక్షకోట్లు ఖర్చుపెడతామన్నరు. బడ్జెట్ లో అరకొర నిధులతో అన్యాయం చేశారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నరు. ఇచ్చిన హామీ ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి.ముస్లింలను ఓబీసీల్లో చేర్చి బీసీల వాటా దండుకుంటామంటే సహించేది లేదు.దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీతో పాటు కొన్ని ప్రాంతీయ పార్టీలు.. ముస్లింలను ఓబీసీల్లో చేర్చి ఓబీసీల హక్కులను కాలరాస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం బీసీల ఫలాలను పణంగా పెడుతోంది.వెనుకబడిన వర్గాల కోసం రిజర్వేషన్లు, విద్యా అవకాశాలు, ఉపాధి అవకాశాల మీద దృష్టిపెట్టేలా రిజర్వేషన్లు కల్పించే కాకా కలేకర్ కమిషన్ ను బుట్టదాఖలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ హోదా కల్పించి, బీసీల హక్కులను కాపాడిన పార్టీ భారతీయ జనతా పార్టీ. బీసీలను మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా బిజెపి చేస్తున్నది. తెలంగాణలో ప్రజలు అవకాశమిస్తే బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన పార్టీ బీజేపీ. గత కేసీఆర్ ప్రభుత్వం, ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం బీసీలను కేవలం ఓటర్లుగానే వాడుకుని, వారి ప్రయోజనాలను పణంగా పెట్టి పదవులు అనుభవిస్తున్నారు..బీసీల హక్కుల కోసం, రాజ్యాధికారం కోసం బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తాం అని అన్నారు.

## సావిత్రిబాయి పూలే కు బండారు దత్తాత్రేయ నివాళి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:సామాజిక న్యాయం, సమానత్వం అందరికీ విద్య కోసం క్రూసేడర్గా నిలిచిన మాతా సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటా నికి శుక్రవారం హర్యానా రాజ్ భవన్, చండ ీగఢ్లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పూల మాలలు వేసి నివాళులర్పించారు.కుల వివక్షకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి, సమాజంలోని బల హీన వర్గాల స్త్రీ, పురుషుల హక్కుల కోసం పోరాడిన మాతా సావిత్రిబాయి పూలే శాశ్వత వారసత్వాన్ని బండారు దత్తాత్రయ గుర్తు చేశారు. మాతా సావిత్రిబాయి పూలే భారతదేశపు మొదటి మహిళా ఉపా ధ్యాయురాలు మాత్రమే కాదు, రాబోయే తరాలకు ఆశాకిరణం సాధికారత కూడా. విద్య సామాజిక సంస్కరణల విషయంలో ఆమె నిబద్ధత మనందరికీ స్ఫూర్తిదాయకంగా మిగిలిపోయింది"అని దత్తాత్రేయ అన్నారు. పౌరులు సావిత్రిబాయి పూలే జీవితం నుండి పాఠాలు నేర్చుకుని అందరినీ కలుపుకొని సమానమైన సమాజాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని గవర్నర్ బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. వివక్షను రూపుమాపడం మరియు సాధికారత కోసం విద్యను ఒక సాధనంగా ప్రోత్సహించడం అనే ఆమె మిషన్ ను కొనసాగించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. దత్తాత్రేయ మాట్లాడుతూ 1831 జనవరి 3న జన్మించిన సావిత్రీబాయి పూలే అగ్రగామి సంఘ సంస్కర్త అని, లింగ, కుల సమానత్వం కోసం పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆమె రచనలు భారతీయ సమాజంలో ప్రగతిశీల మార్పుకు పునాది వేసింది, ఆమె ధైర్యం మరియు స్థితిస్థాపకతకు శాశ్వత చిహ్నంగా నిలిచింది' అన్నారు. కుల, లింగ, నేపథ్యాలకు అతీతంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం ద్వారా మాతా సావిత్రిబాయి పూలే వారసత్వాన్ని స్మరించుకోవాలని దత్తాత్రేయ కోరారు.

# ప్రతిభకు దక్కిన గౌరవం

## దరువు అంజన్నకు నంది అవార్డు



● నంది అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించిన మోక్షిత సేవా సమితి ● కళా రంగానికి అందించిన అంజన్న తెలంగాణ ఉద్యమంలో ఎనలేని సేవలు ● నిరుద్యోగ కళాకారు వెన్నుదన్నుగా నిలిచిన అంజన్న

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ఉద్యమంలో ప్రతి పల్లె పల్లె తిరిగి ఉద్యమానికి ఊతమిచ్చింది దరువు అంజన్న అని, 1994 లో మొదలైన అంజన్న ఉద్యమ ప్రస్థానం నేటికీ పీడిత తాడిత హక్కులకై కొనసాగుతూనే ఉందని, తెలంగాణ ఉద్యమంలో ఆడి పాడి తెలంగాణను తీసుకురావడంలో కీలక భూమిక పోషించిన అంజన్న, నేడు నిరుద్యోగ కళాకారులకు న్యాయం జరగాలని, వారికి ఉద్యోగాలు రావాలని వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్న అంజన్న ను నంది అవార్డు ఇచ్చి సత్కరించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని మోక్షిత సేవా సమితి ఫౌండర్ సంతోష్ తెలిపారు, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో జరిగిన నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నేషనల్ నంది అవార్డు పురస్కారాలలో భాగంగా దరువు అంజన్నకు నంది అవార్డు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మాట్లాడుతూ, దరువు అంజన్న పటిమను తెలంగాణ ఉద్యమంలో చూస్తూనే ఉన్నానని, తెలంగాణ తీసుకురావడంలో అంజన్న పాత్ర గణనీయమైనదని, మారుమూల ప్రాంతం సిద్దిపేట జిల్లా రాయపోల్ గ్రామంలో జన్మించిన అంజన్న ఉద్యమంలో అంచలంచలుగా ఎదిగి ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు సంపూర్ణంగా విజయవంతం చేశాడని, నిస్వార్థపరుడైన ఇంత గొప్ప ఉద్యమ నాయకుడిని సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు ప్రస్తావించిన విషయాలపై స్పందిస్తూ తప్పనిసరిగా నేను శాసనసభలో నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే విధంగా మాట్లాడతానని ప్రభుత్వం పై వత్తిడి తెస్తానని అన్నారు, ప్రభుత్వం దగ్గర ఉన్న 720 మంది లిస్టులో అందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా నేను ప్రతిపక్షంగా కోరుతానని అన్నారు.

### తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న త్యాగం గొప్పది

తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న నిస్వార్థంగా ముందుండి ఉద్యమాన్ని నడిపించారని ఉస్మానియా ఉద్యమంలో ఎనలేని కృషి చేశారని తెలంగాణ రావడంలో కీలక భూమిక వహించారని అన్నారు, దరువు అంజన్న తో కలిసి నేను కొన్ని వందల ధూమ్ ధామ్ లో పాలుపంచుకున్నానని అంజన్న గానం చేసిన వీరులారా వందనం అనే పాట కండంతరాలు దాటిందని, వీరులారా వందనం ప్రతి ధూంధాంలో తప్పనిసరిగా పాడామని, మా ఉమ్మడి అదిలాబాదు జిల్లా నుండి అవార్డు పొందడం గర్వంగా ఉందని అన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు రావడం ఖాయం

గత పది సంవత్సరాలుగా నిరుద్యోగులుగా మేము చేస్తున్నటువంటి ఉద్యమం ఫలించే రోజులు దగ్గర పడ్డాయని, దానికి తార్కాణమే సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శాసనసభలో ఉద్యోగాల గురించి ప్రస్తావించడం, అదేవిధంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శాసనమండలిలో అర్హులైన వారికి ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారు అని వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత అనుమోజ్ వెంకటేశ్ అన్నారు, ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత నగరికంటి కిరణ్ మాట్లాడుతూ అనుమోజు వెంకటేష్ సారధ్యంలో గత పది సంవత్సరాలుగా ఎండకు ఎండి వానకు తడిసి ఎన్నో ఉద్యమాలు చేపట్టామని, గత ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టినా వాటిని లెక్కచేయకుండా ఉద్యమాలు నడిపామని, మా ఉద్యమాన్ని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఉద్యోగాలు ఇస్తానని పేర్కొనడం ఆనందదాయకం అని అన్నారు..ఈ కార్యక్రమంలో సుందిళ్ల రాజన్న, మందమర్రి నరేష్, శశికుమార్ రెడ్డి, సత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ నగర పాలక సంస్థ

'E' Procurement Notice No.38/VMC/CDB/2024-25, Dt.03-01-2025

Roads. Pipe lines, Toilets, Drain, Culvert, Compound wall, Water supply, repairs, painting, bins (Total 71 works)-Est. Amount Rs.1192.54 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in.

S/d- For COMMISSIONER



**యుద్ధానికి కోళ్లు సిద్ధమవుతున్నాయి కయ్యానికి కత్తి కట్టి కాలు దువ్వుతున్నాయి. కోతలు కోసిన పంట పొలాలు యుద్ధ భూమిగా మారనున్నాయి. కోట్లలో డబ్బు చేతులు మారే కాలం వచ్చేసింది సంక్రాంతి పండుగ వేల ఏపీలో కోడి పందేల హడావుడి మొదలైంది హైకోర్ట్ వద్దన్నా, పోలీసులు అడ్డుకుంటున్నా పందెం రాయుళ్లు మాత్రం తగ్గట్లేదు.సంక్రాంతి సంబరాలంటే పంట చేతికందడం, కొత్త అలుళ్లు ఇంటికి రావడం, ఇంటి ముందు ముగ్గులు వేసి గొబ్బమ్మలు పెట్టడం ఆనందం, సంబరం మాత్రమే కాదు వీటన్నిటికీతోడు ఆమాటకొస్తే అంతకు మించి ఉభయ గోదావరి జిల్లాలో పందెం రాయుళ్లకు మాంచి కిక్కిచ్చేది కోళ్ల పందాలు. దీని కోసం నెల రోజుల ముందునుంచే ప్రక్రియ ప్రారంభమవుతుంది. పంట**

# సంక్రాంతి పందేలకు పందెం కోళ్ళు సై

## తగ్గేదెలే అంటున్న కోడి పందెం రాయుళ్లు

ప్రారంభం కావడంతో క్రయ, విక్రయాలు ఊరీపందుకుంటున్నాయి. బలమైన ఆహారంతోపాటు పోరాటంలో ప్రత్యే క శిక్షణ ఇచ్చి బరులకు సిద్ధం చేస్తు న్న కోళ్ళకు ఏ వ్యాధులు సోకకుండా ఉండేందుకు నిరంతరం వైద్యుని పర్యవేక్షణ ఉంచడం గమనార్హం.

**పందెం కోళ్ళపై దొంగల కన్ను..**

ఏడాది శ్రమించి పెంచి, సరిగ్గా సంక్రాంతికి రెండు నెలల నుంచి లక్షల్లో గిరాకీకి సిద్ధం చేస్తున్న ఈ ఖరీదైన పందెం కోళ్ళపై దొంగల కన్ను పడింది. గత కొద్దిరోజులుగా గోదావరి, కృష్ణా జిల్లాలకు చెందిన పందెం కోళ్ళ పెంపకం దారులకు దొంగల బెడద పట్టుకుంది. యుద్ధానికి సిద్ధంగా ఉన్న కోడిపుంజులను రాత్రికి రాత్రే దొంగలు ఎత్తుకెళుతున్నారు. సీజన్ దగ్గర పడుతున్న కొద్దీ ఈ కోళ్ళ దొంగతనాలు జోరందుకుంటున్నాయి. వీటిని దొంగిలించి అమ్ముకుని లక్షలు చేసుకుంటున్నారు. దొంగలు. ఈ క్రమంలోనే ఏలూరు జిల్లా నూజివీడు మండలం రావిచర్ల గ్రామానికి చెందిన మోతుమిల్లి శ్రీనివాసరావు ఖరీదైన జాతి కోడిపుంజులను పెంచుతున్నారు.

శిక్షణ పొందిన కోళ్ళు కావడంతో వీటిపై దొంగల కన్ను పడింది. కొద్దిరోజుల క్రితం భార్యాభర్తలను క త్తులతో బెదిరించిన దుండగులు సుమారు రూ. 4 లక్షల విలువైన 11 జాతి పుంజులను అపహరించుకుపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు నూజివీడు పోలీసులు కేసు నమోదు చేసి దొంగల కోసం గాలిస్తున్నారు. అయితే సీజన్ దగ్గరపడుతున్నందున ఖరీదైన కోళ్ళ పెంపకం దారులు రక్షణ ఏర్పాటు చేసుకోవాలని ఇందుకోసం ప్రత్యేకంగా సీసీ కె మేరాలు పెట్టుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.



ప్రస్తుత సంక్రాంతి పండుగ అంటే కోడి పందాలు అనే విధంగా ట్రెండ్ మారిపోయింది. సంక్రాంతి పండుగకు జరిగే కోడిపందాలు చూసేందుకు దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి సైతం వస్తున్నారంటే కోడి పందాలకు ఎంతటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పండుగ మూడు రోజులు కోడిపందాల పేరుతో కోట్లాది రూపాయలు చేతులు మారతాయి. ఈ క్రమంలో పందెం రాయుళ్లు తమ కోళ్లను రణరంగంలో దింపడానికి సిద్ధం చేశారు. పందెం పుంజులు తోపాటు పందాలు వేసే బరులు సిద్ధమయ్యాయి.

**సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ :** సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ ఈ కోడిపందేలకు హాజరవుతారు. కోడిపందేలు చూడకపోతే పండగ పూర్తి కానట్టేనని భావిస్తారు. అందుకే సంక్రాంతి పండగ వేళ జరుగుతున్న కోడి పందేల కోసం వేల సంఖ్యలో జనం ఎదురు చూస్తుంటారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించే కోడి పందేల కోసం ఏడాదంతా కోడి పుంజులను బరిలోకి దింపేందుకు సన్నద్ధం చేస్తుంటారు. వాటికి బలిష్టమైన ఆహారం ఇవ్వడంతో పాటు వివిధ రకాల ఎక్సర్సైజులు కూడా చేయిస్తారు. స్విమ్మింగ్ కూడా చేయిస్తారు. పందెం కోళ్లను సిద్ధం చేయడానికి ప్రత్యేకంగా కొందరిని నియమించుకుంటారు. వేల రూపాయలు జీతాలిచ్చి వీరిని అందుకోసమే వినియోగిస్తారు. ఈ పందేలలో కోట్లాది రూపాయలు చేతులు మారతాయి. అనకాపల్లి నుంచి అమెరికా వరకూ సంక్రాంతి సంబరాలే పోలీసుల అనుమతి లేకున్నా... పోలీసుల అనుమతి అధికారికంగా లేకపోయినా.. అనధికారికంగా ఏటా జరుగుతూనే ఉంటాయి. ఈసారి సంక్రాంతి పండగకు మరొక ప్రత్యేకత ఉంది. ఎన్నికల ఏడాది కావడంతో పార్టీల వారీగా బరులను ఏర్పాటు చేస్తున్నారు. ఏ పార్టీకి చెందిన అభిమానులు, కార్యకర్తలు ఆ బరుల వద్దకు వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగే ఈ పందేలను చూసేందుకు పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలి వస్తుంటారు.

**కోనసీమ కోడిపందేలకు ప్రసిద్ధి:** శాసనసభ ఎన్నికలు జరుగుతుండటంతో ఈసారి సంక్రాంతికి కోడి పందేల బరులు పెద్ద సంఖ్యలో ఉండే అవకాశాలున్నాయి. బరులను ఏర్పాటు చేయడమే కాదు.. ఎక్కడ ఏ బరి ఉంది? అక్కడ ఏ సౌకర్యాలున్నాయన్న దానిపై సోషల్ మీడియాలో ఇప్పటికే ప్రచారం మొదలయింది. ఫుడ్ దగ్గర నుంచి అన్ని రకాలుగా వినోదాలను బరుల దగ్గర సిద్ధం చేస్తున్నారు. దీంతో సంక్రాంతి పండగకు ఉభయ గోదావరి జిల్లాలకు వెళ్లే వారికి సులువుగా సమాచారం లభిస్తుంది. ఇప్పటికే భీమవరం, ఏలూరు వంటి నగరాల్లో ప్రధాన లాడ్జీలన్నీ ముందుగానే బుక్ అయిపోయాయి. పందెంరాయుళ్లు ఈ మూడు రోజులు అదే పనిలో ఉంటారు. పందెం కాయడమే కాదు... గెలవడమూ ముఖ్యమే... అన్ని రకాలుగా ఎంజాయ్ చేయడానికి ఉభయ గోదావరి జిల్లాలు రెడీ అయ్యాయి.

**కోడి పందాలపై దాడులు.. :** ఇదిలావుండగా సంక్రాంతి సమీపిస్తున్నందున మరోవైపు కోడి పందాలు ఊరీపందుకుంటున్నాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఎక్కడిక్కడ దాడులు ముమ్మరం చేశారు. దీనిలో భాగంగా చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం, బావిరంగన్న చెరువు గుట్ట వద్ద కోడి పందాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. 25 మందిని అరెస్ట్ చేసి రూ. 1,13,300 లక్షలు నగదు, పందెం కోళ్ళు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఏలూరు, గోదావరి జిల్లాల పరిధిలో ఇప్పటికే పోలీసులు కోడి పందాలపై దాడులు కొనసాగిస్తున్నారు. నిర్వహకులపై ప్రత్యేక నిఘా ఉంచారు.

తెలంగాణ, ఛత్తీస్గఢ్ రాష్ట్రం సరిహద్దుల్లో గుట్టు చప్పుడు కాకుండా కోళ్ల పందాలు అధిక సంఖ్యలో ప్రతి సంక్రాంతి పండగ కి జరుగుతుందనీ పందెం రాయుళ్ల లక్షల రూపాయలు వెచ్చించి రంగు రూపు ఉన్న కోళ్లను యుద్ధానికి సిద్ధం చేస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతుంది. వాజేడు, వెంకటాపురం, మండలం లో పలు గ్రామాల నుండి చతిస్గడ్ రాష్ట్రంలో తాళ్ల గూడెం గ్రామంలో జరిగే కోళ్ల పందేనికి నా దేగాకి, లక్ష, రూపాయలు, నా కాకి కోడికి, లక్ష యాభై వేలు, కోళ్ల రంగును బట్టి కుక్కుట శాస్త్రాన్ని అధ్యయనం చేసి పక్కా ప్రణాళిక తో నిర్ణీత సమయంలో ముహూర్తాలతో సహా కోళ్ల పందాలు జరుగుతాయని తెలిపేవారు లేకపోలేరు, సంక్రాంతి, పండగ అంటేనే కోడిపుంజుల పందెం అన్నట్లుగా పండగ వాతావరణం ఉంటుంది. పందెం రాయుళ్ల లక్షలకు, లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని సంకేతాలు లేకపోలేదు, ఈ నేపథ్యంలో ఒక్కరోజులో లక్ష అధికారులు అయ్యేవారు ఉన్నారు.లక్షలు పోయి కుటుంబాన్ని రోడ్డుకు ఈడ్చేవారు ఉన్నారు. ఏది ఏమైనా సంక్రాంతి పండగ అంటేనే ఓ సంబరం. ఆ సంబరంలో కోడి పందాలు మరింత స్పెషల్, మరోపక్క పోలీసుల కేసులు అయినా సరే మాకు సంబంధం లేదంటూ పందెంరాయుళ్ల కోళ్లను సిద్ధం చేస్తున్నారు. అటు పంజులు కూడా బరుల్లో కత్తులు దూసేందుకు కఠోర సాధన చేస్తున్నాయి. ఏడాది నుంచి ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటూ నువ్వా నేనా అంటూ తలపడేందుకు సిద్ధంగా ఉన్నాయి. కోర్టుల ఆంక్షలు, పోలీసుల హెచ్చరికలు ఎన్ని ఉన్నా పందాల రాయుళ్లు మాత్రం వాటిని లెక్కచేయడం లేదు. ఒకపక్క పందాలకు బరులను సిద్ధం చేసే పనిలో నిర్వాహకులు బిజీగా ఉంటే మరోపక్క కోళ్ల పందాలకు లక్షలు, కోట్ల రూపాయలు సిద్ధం చేసుకున్నారు.

**మూడు ముక్కలాట పండుగకు పక్క :** సంక్రాంతి పండగ అంటేనే కోడి పందాలకు ప్రత్యేకత ఉంది, ఆనాదికాలం నుండి సాంప్రదాయ బద్దంగా వ్యవహరించే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. సంక్రాంతి పండగ లోగిళ్ళలో మరో జూదం మూడు ముక్కలాట నీడ పట్టున చేరి శారీరక శ్రమ లేకుండా పేక ముక్కలతో లోనకి వెయ్యి రూపాయలు, బయటకి లక్ష రూపాయలు,అంటూ పేకాట పాపారాయుల్లు కోట్ల రూపాయలతో జూదం ఆడుతున్న వారు సంఖ్య ఎక్కువే, ఒక పట్టాన పేకాట, ఒక పట్టాన,కోళ్ల పందాలు జోరందుకుంటే ఇవే ఇప్పుడు పోలీసులకు సవాళ్లుగా మారిన పరిస్థితి కనబడుతుంది, సంక్రాంతి పండగ సందర్భంగా కోర్టులు కోడిపందాలు కానీ పేకాట మరే ఇతర జూతాలకు తావు లేదంటూ జడ్జి సమక్షంలో తీర్పులు వచ్చిన అవేవీ తమకు పట్టవంటూ సంక్రాంతి పండగ అంటేనే కోడి పందాలు, అన్నట్లుగా పందెం రాయుళ్లు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం కోనసీమలో పలు ప్రాంతాల్లో కోడిపందేల నిర్వహణకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నట్టు సమాచారం. ఇక ఎన్నికల సంవత్సరం కావడంతో పందాలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది చర్చనీయాంసమైంది. మరోవైపు కోడిపందేలను సంస్కృతి సంప్రదాయండా ఆడుకోవచ్చుగానీ, అదొక జూదంగా ఆడటం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. సంప్రదాయ ముసుగులో కోడిపందేలను బెట్టింగులతో నిర్వహించకుండా అరికట్టాలని కోరుతున్నారు.

**– సత్య ఎంవిఎస్**
**అమలాపురం**



సంక్రాంతి వచ్చేస్తోంది. సరిగ్గా మరో రెండు నెలల్లో ఊరీరంతా పండుగ ముస్తాబుకు సిద్ధమవుతోంది. అయితే సంక్రాంతి అనగానే గుర్తొచ్చేది కోడి పందాలు.. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తున్న కోడి పందాలకు ఇప్పటి నుంచే బరులు సిద్ధమవుతున్నాయి. ఈ బరుల్లో కాలు దువ్వేందుకు కోళ్ళు కూడా రెఢీ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాలతోపాటు, దేశ, విదేశాల నుంచి తరలివచ్చే ఎంతో మంది సంక్రాంతి కోడి పందాలపై ఆసక్తి చూపేవారే. ముఖ్యంగా గోదావరి జిల్లాలో భారీ ఎత్తున ఈ కోడిపందాలు జరుగుతాయి. పందాల పేరుతో కోట్ల రూపాయలు చేతులు మారతాయి.

కోడిపందేల విషయంలో తొలుత పోలీసులు ఎన్ని అడ్డంకులు చెప్పినా తర్వాత సదా మామూలే అన్న స్ట్రాంగ్ ఫీలింగ అందరిలోనూ ఉంది. పందాలు తమ సంస్కృతి, సాంప్రదాం అంటూ నేతలు, ప్రజాప్రతినిధులు సైతం స్వయంగా భాగస్వాములై దగ్గరుండి పందాలు నిర్వమిస్తుండటం ఆనవాయితీ అయిపోయింది. అయితే ఈ సారి హైకోర్టు ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకోవడంతో. కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు అంటున్నారు. పోలీసులు హెచ్చరిక నేపథ్యంలో గోదావరి జిల్లాల్లో పందెం కోళ్ల పెంపకం దారులు తమ కోళు అమ్ముడు పోతాయో లేవో అని ఆందోళన చెందుతున్నారు. కోడి పందాల నిర్వహణకు ప్రభుత్వం, కోర్టు నిబంధనలు ఓ వైపు.. పోలీసు దాడులు, కేసులు మరోవైపు అయినా కోడి పందాల నిర్వహకులు మాత్రం తగ్గేదేలే అన్నట్లు వ్యవహరిస్తారు. మరి అం తటి ప్రాముఖ్యత కలిగిన పందాల బరిలో నిలిచి సై అనాల్సింది మాత్రం కోళ్ళే. లక్షలు, కోట్ల రూపాయల పందాలు వేసే యజమానులకు గెలుపు తెచ్చి పెట్టాల్సింది ఈ పందెం కోళ్ళే. అందుకే వీటికి అంత డిమాండు.. ఖరీదు. లక్షల రూపాయలు విలువ చేసే పందెం కోళ్ళ పెంపకానికి కృష్ణా, గోదావరి జిల్లాలు ప్రసిద్ధి. సంక్రాంతి బరుల్లో నిలిపేందుకు రెండు నెలల ముందు నుంచే సిద్ధం చేస్తున్న పందెం కోళ్ళకు ఇప్పుడు మంచి గిరాకీ పలుకుతోంది. జాతి పందెంకోడి తయారీకి సుమారు రూ. 25 నుంచి 50వేల వరకు వరకు ఖర్చు అవుతుంది. అలా తయారు చేసిన కోడిపుంజులను వాటి రంగు, ఎత్తు, బలం, పటిష్టత పరిగణనలోకి తీసుకుని సుమారు రూ.50 వేల నుంచి రూ. 5లక్షల వరకు రేటు నిర్ణయించి విక్రయిస్తారు. అందుకే సంక్రాంతి ముగిసి మళ్ళీ వచ్చే సంక్రాంతికి పందెం కోళ్ళను సిద్ధం చేసేందుకు ఏడాది పాటు పెంపకందారులు శ్రమించాల్సి ఉంటుంది. ఒకరకంగా వీరికి ఇదే జీవనాధారం కూడా. విశాలమైన ప్రదేశంలో ప్రత్యేకంగా షెడ్లు నిర్మించి కోళ్ళ పెంపకానికి అనువైన వాతావరణ పరిస్థితులు కల్పించాలి.

జాతి కోళ్ళ నుంచి సేకరించిన గుడ్లను పొదిగించి పిల్లలను చేసి బలమైన పోషకాహారంతో పెంచి పోషించాలి. అయితే విదేశీ జాతి కోళ్ళకు మంచి డిమాండు ఉంది. అందుకే దేశీయ జాతులతోపాటు విదేశీ జాతి కోళ్ళను కూడా పెంపకందారులు గత ఏడాదిగా పెంచి పోషిస్తూ బరులకు సిద్ధం చేస్తున్నారు. అయితే రెండు మాసాల ముందు నుంచే ఈ పందెం కోళ్ళకు బేరాలు



## ఆస్ట్రేలియా ఓవరాక్షన్ - తోక కత్తిరించిన బుమ్రా!

ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024 - 25 వివాదాలకు కేంద్రబిందువుగా మారుతుంది. గేమ్ కంటే కూడా ప్లేయర్ల మధ్య జరుగుతున్న ఫైట్స్, స్లెడ్జింగ్ లాంటివి హైలెట్ గా నిలుస్తున్నాయి. పెర్త్ టెస్ట్ లో జరిగిన విషయం కాస్త మామూలే అనుకుంటే.. అడిలైడ్ టెస్ట్ లో మాత్రం కాంట్రవర్సీ డోస్ బాగా పెరిగింది. భారత జట్టులో నుంచి విరాట్ కోహ్లీ, మొహమ్మద్ సిరాజ్, బూమ్రా.. ప్రత్యర్థులతో ఢీ అంటే ఢీ అంటూ హీటెక్కిస్తున్నారు. ఇక ఆస్ట్రేలియా నుంచి సామ్ కాన్ స్టాస్, లబుషెన్, ట్రావిస్ హెడ్, మిచెల్ స్టార్క్ కూడా వివాదాలకు తెరలేపుతూ మ్యాచ్ లపై మరింత ఇంట్రెస్ట్ ని పెంచుతున్నారు. అయితే సిడ్నీ వేదికగా జరుగుతున్న అయిదవ టెస్ట్ తొలి రోజు కూడా గేమ్ రసవత్తరంగా మారింది. ఇరుజట్ల క్రికెటర్లు నువ్వా నేనా అన్నట్లు పోటీపడ్డారు. గేమ్ ముగిసే సమయంలో ఆఖరి బంతికి చోటు చేసుకున్న పరిణామం భారత క్రికెట్ అభిమానులకు మంచి కిక్ ఇచ్చింది. ఈ సిడ్నీ టెస్ట్ లో రోహిత్ శర్మ స్థానంలో బూమ్రా తాత్కాలిక కెప్టెన్ గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. అయితే టాస్ గెలిచిన భారత సారథి బూమ్రా మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కానీ భారీ స్కోరు చేయడంలో భారత జట్టు విఫలమైంది. 72.2 ఓవర్లలో కేవలం 185 పరుగులకే ఆల్ అవుట్ అయింది. ఈ క్రమంలో తొలిరోజు ఆటలోనే తమ తొలి ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఆసీస్ బ్యాటర్లకు షాక్ తగిలింది. శుక్రవారం రోజు ఆట పూర్తయ్యేసరికి 3 ఓవర్లలో ఓ వికెట్ నష్టానికి 9 పరుగులు మాత్రమే చేసింది ఆస్ట్రేలియా. అయితే ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ చివరి ఓవర్ లో ఇంట్రెస్టింగ్ ఫైట్ నడిచింది. ఆఖరి బంతి పడడానికి ముందు ఆస్ట్రేలియా యువ ఓపెనర్ సామ్ కాన్ స్టాస్ కాస్త ఓవరాక్షన్ చేశాడు. భారత జట్టు పేసుగుర్రం బూమ్రాతో వాదులాటకు దిగాడు. చివరి బంతి వేయడానికి బూమ్రా ముందుకు కదులుతున్న సమయంలో క్రేజ్ లో ఉన్న ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా కాస్త ఆగమనట్లు సైగ చేశాడు. దీంతో కాస్త అసహనం వ్యక్తం చేశాడు భారత బౌలర్ బూమ్రా. ఈ క్రమంలో నాన్ - స్ట్రైకర్ ఎండ్ లో ఉన్న సామ్ కాన్ స్టాస్ బూమ్రాను చూస్తూ ఏదో అన్నాడు. దీంతో బూమ్రా వెంటనే సీరియస్ అయ్యాడు. నీ ప్రాబ్లం ఏంటి..? అన్నట్లుగా ముందుకి వెళ్ళాడు. దీంతో వెంటనే కలగజేసుకొని ఎంపైర్ ఇద్దరినీ కూల్ చేశాడు. మరోవైపు విరాట్ కోహ్లీ వీరి వివాదాన్ని నిశితంగా గమనించాడు. ఇక ఈ ఘటన జరిగిన తర్వాత తన అద్భుతమైన బంతితో క్రేజ్ లో ఉన్న ఉస్మాన్ ఖవాజా (2) నీ పెవిలియన్ చేర్చాడు. బూమ్రా వేసిన బంతి ఖవాజా బ్యాట్ ని తాకి స్లిప్ లో ఉన్న కేఎల్ రాహుల్ చేతికి చిక్కింది.

# టీమ్ఇండియాలో భారీ మార్పులు

### వన్డే కెప్టెన్సీలోనూ మార్పు - రోహిత్ ప్లే స్‌లో హార్దిక్- ఐపిఎల్ సీన్ రిపీట్?

కొత్త సంవత్సరంలో టీమ్ఇండియాలో భారీ మార్పులు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ లేకుండానే ఆస్ట్రేలియాతో భారత్ ఐదో టెస్టు ఆడుతోంది. రోహిత్తోపాటు విరాట్ కోహ్లీ కూడా సుదీర్ఘ ఫార్మాట్కు గుడ్ బై చెబుతారనే వార్తలు వస్తున్నాయి. తాజాగా మరో అంశం ప్రచారంలోకి వచ్చింది. టీమ్ఇండియా వన్డే కెప్టెన్సీలో మార్పు జరగనున్నట్లు తెలుస్తోంది.

ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యకు వన్డే బాధ్యతలు అప్పగించేందుకు బీసీసీఐ రెడీ అవుతోందని క్రీడా వర్గాలు చెబుతున్నాయి. 2025 జనవరిలోనే ఇంగ్లాండ్, భారత్ పర్యటనకు రానుంది. ఈ టూర్లో భారత్తో ఇంగ్లాండ్ 5 టీ20, 3వన్డేలు ఆడనుంది. ఈ సిరీస్లోనే పాండ్యను వన్డే కెప్టెన్గా నియమించే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం.

ఒకవేళ అదే జరిగితే ఫిబ్రవరిలో ప్రారంభం కానున్న 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియా రోహిత్కు బదులు పాండ్య నాయకత్వంలోనే బరిలోకి దిగుతుంది. అప్పుడు రోహిత్ జట్టులో ప్లేయర్గా ఉంటాడా? టెస్టులతోపాటు వన్డేలకూ గుడ్బై చెబుతాడా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కాగా, 2024 ఐపీఎల్కు ముందు రోహిత్ను కాదని ముంబయి ఇండియన్స్ జట్టుకు హార్దిక్ను మేనేజ్మెంట్ కెప్టెన్గా నియమించింది.

**మూడు ఫార్మాట్లకు ముగ్గురు :** స్టార్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ ఇప్పటికే టీమ్ఇండియా టీ20 రెగ్యులర్ కెప్టెన్గా కొనసాగుతున్నాడు. ఇక టెస్టుల్లో రోహిత్ స్థానంలో కెప్టెన్గా ఎంపికైన బుమ్రా సైతం రాణిస్తున్నాడు. భవిష్యత్లోనూ బుమ్రాకే టెస్టు పగ్గాలు అప్పగించే ఛాన్స్ ఉంది. వన్డే ఫార్మాట్ బాధ్యతలు పాండ్య అందుకుంటే అప్పుడు మూడు ఫార్మాట్లకు భారత్ను ముగ్గురు వేర్వేరు నాయకులు నడిపించనున్నారు. ఇలా భారత క్రికెట్లో గతంలో ఎప్పుడూ లేదు. లిమిటెడ్ ఓవర్ల క్రికెట్ (వన్డేలు, టీ20)కు ఒకరు, టెస్టులకు మరొకరు కెప్టెన్సీ చేసిన దాఖలాలు మాత్రమే ఉన్నాయి.

**రోహిత్ బాటలోనే :** మరో స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ కూడా ఆసీస్ పర్యటనలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నాడు. బహుషా విరాట్కు కూడా ఇదే ఆఖరి టెస్టు సిరీస్ అంటూ ప్రచారం సాగుతోంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడేసి అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలుకుతాడని విరాట్ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. కానీ, ఫామ్లో లేకపోతే ఎంతటి ప్లేయర్ అయినా బెంచ్కే పరిమితం అవ్వడం ఖాయమని తాజాగా రోహిత్ను చూస్తే తెలిసిపోతుంది. మరి ఈ ఇద్దరు స్టార్ ప్లేయర్లు భవిష్యత్ గురించి ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి!



## 'పారిపోవద్దు రోహిత్, ఫైట్ చెయ్'

### రోహిత్ శర్మపై ఇర్ఫాన్ పఠాన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్
### సిడ్నీ టెస్టు ఆడాలంటూ సూచన!




టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ సిడ్నీ టెస్టు నుంచి తప్పుకున్నాడని వార్తలు వస్తున్న నేపథ్యంలో మాజీ ఆల్రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ అతడి ఫామ్పై కీలక వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొని పోరాడాలని పఠాన్ సూచించాడు. సిడ్నీ టెస్టులో రాణించి కఠిన పరిస్థితుల నుంచి రోహిత్ బయటపడాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపాడు.

**'సిడ్నీ టెస్టులో రోహిత్ రాణించాలి' :** 'సిడ్నీ టెస్టులో రోహిత్ ఎక్కువ పరుగులు చేసి టీమ్ఇండియాను గెలిపించాలి. నా అభ్యర్థనను రోహిత్ శర్మ పాటిస్తాడు. కఠిన పరిస్థితుల నుంచి పారిపోవద్దని రోహిత్ శర్మకు నా అభ్యర్థన. అతడు ఈ పరిస్థితుల నుంచి బయటపడి రాణించాలి. ఇది నా వ్యక్తిగత కోరిక. అయితే రోహిత్ ఫామ్లో లేడన్నది నిజం. కానీ రోహిత్ శర్మ బ్యాటింగ్లో రాణించాలి' అని ఇర్ఫాన్ పఠాన్ వ్యాఖ్యానించాడు.

**కూర్పుపై పఠాన్ :** అలాగే సిడ్నీ టెస్టులో ప్లేయింగ్ ఎలెవన్లో మార్పుల గురించి పఠాన్ స్పందించాడు. మెల్ బోర్న్ టెస్టులో జట్టులో మార్పులు చేసి ఉండాల్సిందని అభిప్రాయ పడ్డాడు. చివరి మ్యాచ్లో చాలా మార్పులు చేయడం అంత మంచిదికాదని తెలిపాడు.

**దారుణంగా విఫలం :** టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జనవరి 3న సిడ్నీలో జరగబోయే టెస్టుకు రోహిత్ ను తప్పిస్తారనే వార్త లు కూడా వస్తున్నాయి. ఈ క్రమంలో రోహిత్ ఫామ్ పై ఇర్ఫాన్ పఠాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు.

**సగటు 6 మాత్రమే :** పెర్త్లో జరిగిన తొలి టెస్టుకు రోహిత్ శర్మ దూరమయ్యాడు. ఆ తర్వాత అడిలైడ్ లో జరిగిన రెండో టెస్టుకి అందుబాటులోకి వచ్చాడు. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో రోహిత్ ఇప్పటివరకు ఐదు ఇన్నింగ్స్ ల్లో 6.20 సగటుతో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో రోహిత్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.



# గంభీర్ పోస్ట్ ఊస్టింగ్!

### టీమిండియా కొత్త కోచ్‌గా హైదరాబాదీ క్రికెటర్ ?

బోర్డర్ గవాస్కర్ టెస్టు సిరీస్లో చివరిదైన ఐదో టెస్టు సిడ్నీ వేదికగా జరుగుతోంది. ఈ మ్యాచ్లో భారత్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి ఇన్నింగ్స్లో టీమ్ఇండియా భారీస్కోరు చేస్తుందనిపించింది. కానీ అలాంటిదేమీ జరగలేదు. 185 పరుగులకే భారత జట్టు చాప చుట్టేసింది. రిషబ్ పంత్ అత్యధికంగా 40 పరుగులు చేశాడు. ఇతర బ్యాటర్లలో ఒక్కరు కూడా చెప్పుకోదగ్గ స్కోరు చేయలేకపోయారు. నితీష్ కుమార్ రెడ్డి ఖాతా కూడా తెరవలేకపోయారు. బోలాండ్ 4, స్టార్క్ 3, కమిన్స్ 2, లియాన్ 1 వికెట్లు తీసుకున్నారు. దీంతో తొలి రోజు నుంచి ఆస్ట్రేలియా మ్యాచ్పై పట్టు సాధించింది. ఈ టెస్టు మ్యాచ్లోనూ టీమిండియా ఓడిపోతే గౌతమ్ గంభీర్ స్థానం కూడా ప్రమాదంలో పడినట్లే. మీడియా కథనాల ప్రకారం, ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ప్రధాన కోచ్ పదవి నుంచి గౌతమ్ గభీర్ను తొలగించే అవకాశం ఉంది. అతని స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్ వచ్చే అవకాశం ఉంది.

గౌతమ్ గంభీర్ టీమ్ ఇండియా ప్రధాన కోచ్గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి టీమ్ లో ఏదో తప్పు జరిగినట్లు కనిపిస్తోంది. గౌతీ కోచింగ్లో టీమ్ ఇండియా ఆట తీరు బాగా దిగజారిపోయింది. మొదట శ్రీలంకలో వన్డే సిరీస్, తర్వాత న్యూజిలాండ్తో 3-0తో టెస్టు, ఇప్పుడు బోర్డర్ గవాస్కర్ టెస్టు సిరీస్ కూడా కోల్పోవాల్సి వచ్చింది. నివేదికల ప్రకారం, గంభీర్, కెప్టెన్ రోహిత్ మధ్య సత్సంబంధాలు లేవనే టాక్ కూడా ఉంది. వీరి ఆలోచనా విధానం వల్లనే టీమ్ ఇండియా వరుసగా ఓడిపోతోందని అంటున్నారు. గౌతమ్ గంభీర్ శిక్షణ టీమిండియా ఆటగాళ్లకు నచ్చట్లేదని తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో దీని ప్రభావం కనిపిస్తోంది.

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్కు టీమ్ ఇండియా చేరుతుందా లేదా అనేది ఇప్పటికీ ప్రశ్నార్థకమే. ఒకవేళ సిడ్నీ టెస్టులో ఓడిపోతే, టీమిండియా జూన్ నెలలో ఇంగ్లండ్ లో నేరుగా టెస్ట్ సిరీస్ ఆడుతుంది. ఐదు టెస్టు మ్యాచ్ల సిరీస్ కోసం టీమిండియా ఇంగ్లండ్లో పర్యటించనుంది. ఇలాంటి పరిస్థితుల్లో వీవీఎస్ లక్ష్మణ్కు టెస్టు జట్టు కోచ్ బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. వీవీఎస్ లక్ష్మణ్ ప్రస్తుతం జాతీయ క్రికెట్ అకాడమీ అధిపతిగా ఉన్నారు. ఇప్పటికే అతను టీ20ల్లో టీమ్ ఇండియాకు ప్రధాన కోచ్గా పనిచేసిన అనుభవం ఉంది. అయితే ఇప్పుడు అన్ని ఫార్మాట్లలోనూ ఈ హైదరాబాదీ క్రికెటర్ నే ప్రధాన కోచ్ గా చేయాలని బీసీసీఐ యోచిస్తున్నట్లు సమాచారం.

## చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్ బౌలర్లు

### ఏకంగా 7 వికెట్లు !



బంగ్లాదేశ్ ఫాస్ట్ బౌలర్ టస్కిన్ అహ్మద్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. తన కెరీర్ లో బెస్ట్ బౌలింగ్ రికార్డ్ సృష్టించాడు బంగ్లా బౌలర్ టస్కిన్ అహ్మద్ . టి20 క్రికెట్ ఫార్మాట్ లో ఒక్క ఇన్నింగ్స్ లోనే అత్యధిక వికెట్లు తీసిన మూడవ బౌలర్గా చరిత్ర సృష్టించాడు టస్కిన్ అహ్మద్ . తాజాగా బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ లో ) జరిగిన మ్యాచ్లో ఈ రికార్డు సృష్టించాడు. ఈ టోర్నమెంటులో 19 పరుగులు ఇచ్చి ఏకంగా ఏడు వికెట్లు పడగొట్టాడు టస్కిన్ అహ్మద్.

ఈ మ్యాచ్ వివరాలు ఇలా ఉన్నాయి బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ లో దర్బార్ రాజ్ షాహి జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు బంగ్లా బౌలర్ తస్కిన్ అహ్మద్ అయితే ఇవాళ ఈ టోర్నమెంట్లో భాగంగా దర్బార్ రాజ్ షాహి వర్సెస్ డాకా క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. అయితే ఈ మ్యాచ్ లో బంగ్లాదేశ్ బౌలర్ టస్కిన్ అహ్మద్ 19 పరుగులు ఇచ్చి ఏకంగా ఏడు వికెట్లు పడగొట్టడం జరిగింది. దీంతో ప్రత్యర్థి ధాకా కాపిటల్స్ జట్టు విలవిలలాడిపోయింది. అయితే 19 పరుగులు ఇచ్చి ఏడు వికెట్లు తీసిన నేపథ్యంలో టస్కిన్ అహ్మద్అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు. గతంలో 8 పరుగులు ఇచ్చి ఏడు వికెట్లు తీసిన రికార్డు శ్యాజ్రుల్ ఇద్దరూస్ పేరు పైన ఉంది. ఆ తర్వాత అకర్మాన్.. నిలిచాడు. ఇతను 18 పరుగులు ఇచ్చి ఏడు వికెట్లు తీయడం జరిగిం ది. ఇక ఇద్దరి తర్వాత తస్కిన్ అహ్మద్ 19 పరుగులు ఇచ్చి ఏడు వికెట్లు తీయడం జరిగింది. దీంతో మూడవ బౌలర్గా రికార్డు సృష్టించాడు. ముఖ్యంగా బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ లో ఒకే ఇన్నింగ్స్ లో అత్యధిక వికెట్లు తీసిన ప్లేయర్గా కూడా చరిత్ర సృష్టించాడు తస్కిన్ అహ్మద్ (ఇక ఈ మ్యాచ్లో అద్భుతమైన ప్రదర్శన కనబ రిచిన తస్కిన్ అహ్మద్కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ కూడా వచ్చింది. ఇక ఈ మ్యాచ్ లో ధాకా కాపిటల్స్ మొదట బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 174 పరుగులు చేసింది ధాకా క్యాపిటల్స్ . అనంతరం బ్యాటింగ్కు దర్బార్ రాజు సాహి 18.1 ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి టార్గెట్ రీచ్ అయింది. దీంతో ధాకా కాపిటల్స్ పై దర్బార్ రాజ్ షాహి జట్టు ఏడు వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది.

## చాంపియన్స్ ట్రోఫీకి ముందు పాకిస్తాన్‌కు భారీ షాక్!

చాంపియన్స్ ట్రోఫీ-2025కి ముందు పాకిస్తాన్కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సూపర్ ఫామ్లో ఉన్న యువ బ్యాటర్ సయీమ్ ఆయుబ్ తీవ్రంగా గాయపడ్డాడు. సౌతాఫ్రికాతో రెండో టెస్టు సందర్భంగా అతడు చీలమండ నొప్పితో విలవిల్లాడాడు. ఈ క్రమంలో ఫిజియోలు వచ్చి పరీక్షించినా ఫలితం లేకపోయింది.

ఫలితంగా ఆయుబ్ను మైదానం నుంచి బయటకు తీసుకువెళ్లారు. కాగా 2023లో పాక్ తరఫున అంతర్జాతీయ క్రికెట్లో అడుగుపెట్టిన 22 ఏళ్ల ఈ బ్యాటింగ్ ఆల్రౌండర్.. గతేడాది వన్డే, టెస్టుల్లోనూ ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటి వరకు 27 టీ20లలో 498 పరుగులు చేసిన ఆయుబ్.. ఏడు టెస్టుల్లో 364 రన్స్ చేయడంతో పాటు నాలుగు వికెట్లు తీశాడు.

**సౌతాఫ్రికా గడ్డపై పాక్ చరిత్రద:** అయితే, వన్డేల్లో మాత్రం ఆయుబ్ మంచి ఫామ్లో ఉన్నాడు. ఇప్పటి వరకు తొమ్మిది ఇన్నింగ్స్ ఆడిన ఈ లెఫ్టాండ్ బ్యాటర్ మూడు శతకాల సాయంతో.. 515 పరుగులు సాధించాడు. కాగా పాకిస్తాన్ జట్టు ప్రస్తుతం సౌతాఫ్రికా పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ప్రొటిస్ జట్టుతో టీ20 సిరీస్లో ఓడిపోయిన పాక్.. వన్డేల్లో మాత్రం 3-0తో క్లీన్స్వీప్ చేసి.. సౌతాఫ్రికా గడ్డపై ఈ ఘనత సాధించిన తొలిజట్టుగా నిలిచింది. ఇక ఈ టూర్లో భాగంగా ఆఖరి గా టెస్టు సిరీస్లో తలపడుతున్న పాకిస్తాన్.. తొలి మ్యాచ్లో ఆతిథ్య జట్టు చేతిలో రెండు వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఈ క్రమంలో ఇరు జట్ల మధ్య శుక్రవారం ఆఖరిదైన రెండో టెస్టు మొదలైంది. కేప్టౌన్లో జరుగుతున్న ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన సౌతాఫ్రికా తొలుత బ్యాటింగ్కు దిగింది.

**ఫీల్డింగ్ చేస్తూ గాయపడిన ఆయుబ్ :** ఈ క్రమంలో ప్రొటిస్ ఇన్నింగ్స్లో ఏడో ఓవర్ను పాక్ పేసర్ మహ్మద్ అబ్బాస్ వేయగా.. క్రీజులో ఉన్న రియాన్ రెకెల్టన్ షాట్ బాదాడు. బంతి గల్లీ, బ్యాక్వర్డ్ పాయింట్ల మీదుగా దూసుకుపోతుండగా.. ఫీల్డర్లు జమాల్- ఆయుబ్ దానిని ఆపే ప్రయత్నం చేయగా... బంతి జమాల్ చేజిక్కింది.

**సౌతాఫ్రికాలో వరుస సెంచరీలు :** అయితే, ఈ క్రమంలో ఆయుబ్ కుడికాలి మడిమ మెలిక పడింది. తీవ్ర నొప్పితో అతడు మైదానం వీడాడు. అతడి స్థానంలో అబ్దుల్లా షఫీక్ సబ్స్టిట్యూట్ ప్లేయర్గా ఎంట్రీ ఇచ్చాడు. కాగా సయీమ్ ఆయుబ్ మడిమ విరిగినట్లు సమాచారం. దీంతో అతడు సొంతగడ్డపై జరిగే ఐసీసీ టోర్నీ చాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉండకపోవచ్చని తెలుస్తోంది. అదే జరిగితే పాక్కు మాత్రం గట్టి షాక్ తగిలినట్లే. ఎందుకంటే ఆస్ట్రేలియా వంటి పటిష్ట జట్టుపై పరుగుల వరద పారించడంతో పాటు సౌతాఫ్రికా గడ్డపై కూడా రెండు శతకాలతో చెలరేగాడు. ఇలాంటి ఇన్ ఫామ్ ఓపెనర్ సేవలను కోల్పోతే మెగా టోర్నీలో పాకిస్తాన్ జట్టుకు ఎదురుదెబ్బలు తప్పవు!



## ప్రభ్ సిమ్రన్ సింగ్ హ్యాట్రిక్ సెంచరీ



టీమ్ఇండియాలో చోటు కోసం ఎదురుచూస్తున్న పంజాబ్ ఓపెనర్ ప్రభ్ సిమ్రన్ సింగ్ విజయ్ హజారే ట్రోఫీ లో దుమ్మురేపుతున్నాడు. హైదరాబాద్తో జరుగుతున్న మ్యాచ్లో ప్రభ్సిమ్రన్ (137బీ 105 బంతుల్లో 20 ఫోర్లు, 3 సిక్సు) శతక్కొట్టాడు. ఇది అతడికి వరుసగా మూడో సెంచరీ కావడం విశేషం. గత రెండు మ్యాచ్లో..ముంబయిపై (150లి), సౌరాష్ట్రపై (125) సెంచ రీలు బాదాడు. హైదరాబాద్తో మ్యాచ్లో అభిషేక్ శర్మ (93బీ 72 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సు) కూడా అదరగొట్టాడు. అభిషేక్, ప్రభ్సిమ్రన్ జోడీ తొలి వికెట్కు 196 పరుగుల భాగస్వామ్యాన్ని నెల కొల్పింది. రమణ్దీప్ సింగ్ (80బీ 53 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సు) కూడా దంచికొట్టాడు. అన్మోల్ప్రీత్ (46), నేహల్ వధేరా (35) పరుగులు చేశారు. దీంతో పంజాబ్ 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 426 పరుగులు చేసింది. ఈ క్రమంలోనే విజయ్ హజారే ట్రోఫీలో ఒకే సీజన్లో రెండు సార్లు 400 పైచిలుకు స్కోరు చేసిన తొలి జట్టుగా పంజాబ్ రికార్డు సృష్టించింది. 427పరుగుల లక్ష్యఛేదనలో హైదరాబాద్ 346 రన్స్కు ఆలౌటైంది. కె నితీశ్ రెడ్డి (111) శతకం బాదాడు. తనయ్ త్యాగరాజన్ (74) రాణించాడు. గత మ్యాచ్లో పంజాబ్.. సౌరాష్ట్రపై 424/5 స్కోరు చేసిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్లో అభిషేక్ (170బీ 96 బంతుల్లో 22 ఫోర్లు, 8 సిక్సు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 425 పరుగుల లక్ష్యఛేదనలో సౌరాష్ట్ర 367 పరుగులకు ఆలౌటైంది. 24 ఏళ్ల ప్రభ్సిమ్రన్ ఐపీఎల్లోనూ పంజాబ్కే ఆడాడు. గత రెండు సీజన్లలో మెరుగైన ప్రదర్శన చేసి జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. 2023 సీజన్లో ఓ సెంచరీ కూడా చేశాడు. దీంతో 2025 సీజన్కు ముందు నిర్వహించిన మెగా వేలానికి ముందు ఇతడిని రూ.4 కోట్లకు పంజాబ్ రిటైన్ చేసుకుంది.

# ప్రాణం పెట్టి మరీ ఆడాడు - పంత్‌పై ప్రశంసలు

టీమిండియా స్టార్ రిషభ్ పంత్పై భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ ప్రశంసలు కురిపించాడు. ప్రాణం పెట్టి మరీ సిడ్నీ టెస్టులో జట్టును పటిష్ట స్థితిలో నిలిపేందుకు కృషి చేశాడని కొనియాడాడు. పదునైన బంతులు శరీరానికి గాయం చేస్తున్నా పట్టుదలగా నిలబడ్డ తీరు ప్రశంసనీయమని పేర్కొన్నాడు.

**చావో రేవో :** కాగా బోర్డర్- గావస్కర్ ట్రోఫీ లో భాగంగా ఆస్ట్రేలియాతో టీమిండియా ఐదు టెస్టులు ఆడుతోంది. ఈ సిరీస్లో ఇప్పటికే 1-2తో వెనుకబడి ఉన్న భారత్.. చావో రేవో తేల్చుకునేందుకు సిడ్నీ వేదికగా శుక్రవారం ఆఖరిదైన ఐదో టెస్టు మొదలుపెట్టింది. ప్రఖ్యాత సిడ్నీ క్రికెట్ గ్రౌండ్లో జస్ప్రీత్ బుమ్రా సారథ్యంలో టాస్ గెలిచిన టీమిండియా తొలుత బ్యాటింగ్ చేసింది. అయితే, ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి భారత బ్యాటర్లు త్వరత్వరగానే పెవిలియన్ చేరారు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్(10), కేఎల్ రాహుల్(4) పూర్తిగా విఫలం కాగా.. శుబ్మన్ గిల్(20) ఫర్వాలేదనిపించాడు.

**టీపంత్ పోరాటం :** అయితే, సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లి(17) మాత్రం మరోసారి తీవ్రంగా నిరాశపరిచాడు. ఈ క్రమంలో వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ . రవీంద్ర జడేజాతో కలిసి పోరాడే ప్రయత్నం చేశాడు. ఆసీస్ బౌలర్ల నుంచి దూసుకువస్తున్న బంతుల కారణంగా శరీరానికి గాయాలవుతున్నా.. పట్టుదలగా నిలబడ్డాడు. మొత్తంగా 98 బంతులు ఎదుర్కొన్న పంత్ మూడు ఫోర్లు, ఒక సిక్స్ సాయంతో 40 పరుగులు చేశాడు. అయితే, దురదృష్టవశాత్తూ స్కాట్ బోలాండ్ బౌలింగ్లో కమిన్స్కు క్యాచ్ ఇవ్వడంతో పంత్ ఇన్నింగ్స్కు తెరపడింది. మిగిలిన వాళ్లలో జడ్డూ 26 పరుగులు చేయగా.. నితీశ్ రెడ్డి డకౌట్ అయ్యాడు. వాషింగ్టన్ సుందర్ 14, ప్రసిద్ కృష్ణ 3, కెప్టెన్ బుమ్రా 22, సిరాజ్ 3లి పరుగులు చేశారు. ఫలితంగా టీమిండియా తొలి ఇన్నింగ్స్లో 185 పరుగులకు ఆలౌట్ అయింది.



అనంతరం ఆసీస్ బ్యాటింగ్‌కు దిగి ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి కేవలం తొమ్మిది పరుగులు చేసింది. ఈ నేపథ్యంలో ఇర్ఫాన్ పఠాన్ స్పందిస్తూ.. పంత్ పోరాట పటిమను ప్రశంసించాడు.

**ప్రాణాన్ని పణంగా పెట్టి మరీ ఆడాడు :** "రిషభ్ పంత్ ఆట గురించి మనం చాలానే మాట్లాడేశాం. అయితే, ఐదో టెస్టులో మాత్రం అతడి అద్భుత, కీలకమైన ఇన్నింగ్స్‌ను కొనియాడకతప్పదు. అలాంటి పరిస్థితుల్లో అంతసేపు బ్యాటింగ్ చేయడం సులువుకాదు. భారత బ్యాటర్లలో ఒక్కరూ కనీసం 30 పరుగుల మార్కును చేరుకోలేదు. పంత్ ఒక్కడు మాత్రం 40 రన్స్‌తో టాప్ స్కోరర్ అయ్యాడు. పదే పదే బంతులు అతడి శరీరానికి తగిలాయి. అయినా.. సరే పంత్ వెనక్కి తగ్గలేదు. తన ప్రాణాన్ని పణంగా పెట్టి మరీ ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పటికే అతడిపై మానసికంగా ఒత్తిడి ఉంది. ఈ రోజు మ్యాచ్‌లో శరీరం కూడా గాయపడింది. అయినా అద్భుతంగా పోరాడాడు. అత్యద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు" అని ఇర్ఫాన్ పఠాన్ కొనియాడాడు.




ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన సూర్య -2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ. తమీమ్ అన్సరి

## 'భైరవం' బ్యూటిఫుల్ రస్టిక్ మెలోడీ రిలీజ్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ 'భైరవం' ఫస్ట్ లుక్ పోస్టర్లు క్యూరియాసిటీని పెంచాయి. అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై కథానాయికలుగా నటిస్తున్నారు. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తు న్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్‌పై డాక్టర్ జయంతిలాల్ గదా సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. నేచురల్ స్టార్‌నాని ఫస్ట్ సింగిల్ ఓ వెన్నెల సాంగ్ లాంచ్ చేశారు. శ్రీచరణ్ పాకాల వైబ్రెంట్‌ఎనర్జిటిక్ మెలోడీని కంపోజ్ చేశారు. రస్టిక్ బ్యాక్ డ్రాప్‌లో సెట్ చేసిన ఈ సాంగ్ విజువల్స్ కంపోజిషన్ గ్రాండెడ్ ఫీల్‌ని అందిస్తున్నాయి. బెల్లంకొండ సాయిశ్రీనివాస్ రగ్గడ్ రస్టిక్ అవ తార్‌లో కనిపించారు. లుంగీ ధరించి ఎనర్జిటిక్ మాస్ డ్యాన్స్ మూమెంట్స్‌తో అలరించారు. వెన్నెల పాత్రలో అదితి పల్లెటూరి అమ్మా యిగా ఆకట్టుకుంది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా కుదిరింది. అనురాగ్ కులకర్ణి, యామిని ఘంటసాల కంప్లీట్ ఎనర్జీతో పాడారు.



# సూర్య సినిమా

suryachitramagazine@gmail.com

## క్యారెక్టర్‌ను నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ "దిల్ రూబా" నచ్చుతుంది

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ ధిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా ఫిబ్రవరిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా టీజర్ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్




లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ - "దిల్ రూబా" గురించి మాట్లాడేముందు ఫస్ట్ మా ప్రొడక్షన్ హౌస్ సారెగమా వారికి థ్యాంక్స్ చెప్పాలి. తెలుగులో వారి ఫస్ట్ మూవీలో నేను హీరో కావడం సంతోషంగా ఉంది. నన్ను, మా టీమ్ ను వారు ఎంతో బాగా చూసుకున్నారు. అలాగే సారెగమా సంస్థ ప్రొఫెషనలిజం నాకు బాగా నచ్చింది. మా ప్రొడ్యూసర్ రవి చాలాకాలంగా డిస్ట్రిబ్యూషన్‌లో ఉన్నారు. నాకు రవి, సురేష్ రెడ్డి 2019లో పరిచయం. నా రాజావారు రాణిగారు సినిమా డిస్ట్రిబ్యూట్ చేస్తారా అని అడిగేందుకు వెళ్లాను. సినిమా మీద ప్యాషన్ ఉన్న వ్యక్తి రవి అన్న. ఈ కథ నచ్చి ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చారు. అప్పటి నుంచి ఇప్పటివరకు సినిమా కోసమే కష్టపడుతున్నారు. సినిమాను ఎంత బెటర్ మెంట్ చేయొచ్చు, ఇంకా ఎంతగా ఆడియెన్స్ దగ్గరకు రీచ్ చేయొచ్చు అనేది ప్రతి రోజు ఆలోచిస్తూ వర్క్ చేస్తుంటారు. తనొక ప్రొడ్యూసర్ అయినా సినిమా కోసం ప్రతి ఒక్కరినీ రిక్వెస్ట్ చేస్తుంటారు. డైరెక్టర్ కరుణ్ నాకు మూడేళ్లుగా తెలుసు. ఒకరోజు వచ్చి కథ చెప్పాడు. అతను కథ చెప్పే విధానం చాలా కొత్తగా అనిపించింది. ఏ సందర్భాన్నైనా ఆకట్టుకునేలా చెప్పగలడు. "దిల్ రూబా" సినిమాలో నేను చేసిన సిద్ధు, సిద్ధార్థ్ క్యారెక్టర్ చాలా స్పెషల్ గా హార్ట్ హిట్టింగ్ గా ఉంటుంది. తను నమ్మిన సిద్ధాంతం కోసం ప్రేమతో సహా ఏ విషయంలోనైనా వెనక అడుగు వేయడు. తన నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం కట్టుబడి ఉంటాడు. అలాంటి సిద్ధార్థ్ లు మీలోనూ ఉంటారు. వారందరికీ "దిల్ రూబా" బాగా నచ్చుతుంది. నా టీమ్ లో డీవోపీ విశ్వాస్ ఉంటే ఎంతో ధైర్యంగా ఉంటుంది. అలాగే ప్రొడక్షన్ డిజైనర్ సుధీర్ సినిమా కోసం ఎంతైనా కష్టపడతాడు. "దిల్ రూబా" నా కెరీర్ లో బెస్ట్ ఆల్బమ్. సామ్ సీఎస్ కి థ్యాంక్స్ చెబుతున్నా. అలాగే నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ ప్రవీణ్ సినిమాను బ్యూటిఫుల్ గా ఎడిట్ చేశారు. ఫిబ్రవరిలో "దిల్ రూబా" సినిమాను రిలీజ్ చేయబోతున్నాం.

## 'స్వప్నాల నావ'.. సిరివెన్నెల సీతారామశాస్త్రికి అంకితం



డల్లాస్‌లో స్థిరపడిన తెలుగు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గోపీ కృష్ణ కొటారు .. శ్రీ క్రియేటివ్ మ్యూజిక్ అండ్ ఎంటర్టైన్‌మెంట్ అనే నిర్మాణ సంస్థను ప్రారంభించారు. మొదటి ప్రయత్నంగా తన కుమార్తె శ్రీజ కొటారు పాడి, నటించిన "స్వప్నాల నావ" వీడియో చిత్రీకరణను ప్రారంభించారు. దివంగత గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి దివ్య స్మృతికి అంకితంగా రూపొందిస్తున్న ఈ పాటని ఓ.ఎమ్.జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సినీ నిర్మాత మీనాక్షి అనిపిండి సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు. ఈ పాటకు పార్ధసారథి నేమాని స్వరాలు సమకూర్చగా.. యశ్వంత్ సాహిత్యం అందజేశారు. ప్రముఖ దర్శకుడు వీ.ఎన్. ఆదిత్య చిత్రీకరణ చేశారు. ఈ మ్యూజిక్ వీడియోకి బుజ్జి.కే సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించారు. పూర్తిగా అమెరికాలోని డల్లాస్ నగరంలో చిత్రీకరించిన స్వప్నాల నావ పాట పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా జరిగిన వీడియో లాంచ్ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని నిర్మాత గోపీకృష్ణ కొటారు, కుమారి శ్రీజ కొటారును అభినందించారు.

## 'బార్బరిక్' టీజర్ లాంచ్



డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్న 'బార్బరిక్' మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, ఉదయ భాను,సత్యం రాజేష్, క్రాంతి కిరణ్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన మోషన్ పోస్టర్‌తో సినిమా మీద అంచనాలు పెరిగాయి. ఇక తాజాగా ఈ చిత్ర టీజర్‌ను రిలీజ్ చేశారు. 'స్వీయ నాశనా నికి మూడు ద్వారాలున్నాయి.. ఇది నువ్వో నేనో చేసే పని కాదు దిమాక్ ఉన్నోడే చేయాలి.. ఒకడు తాచు పాము తోకని తొక్కాడు.. తొక్కిన వాడ్ని పాము కాటేయబోతోంది.. మరి తొక్కించిన వాడి సంగతేంటి?'.. అంటూ అదిరిపోయే డైలాగ్స్‌తో సాగిన ఈ టీజర్‌లో ఎన్నో హైలెట్స్ ఉన్నాయి. టీజర్‌లో సత్యరాజ్, వశిష్ట, సత్యం రాజేష్ ఇలా చాలా పాత్రలకు ఉన్న ఇంపార్టెన్స్‌ను చూపించారు. ఇక టీజర్ చివర్లో వదిలిన షాట్స్, చూపించిన గెటప్స్ నెక్స్ట్ లెవెల్లో ఉన్నాయి. టీజర్ రిలీజ్ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. దర్శకుడు మారుతి మాట్లాడుతూ..లి 'బార్బరిక్ సినిమా కోసం నేనేమీ పని చేయలేదు. ఈ టీంకు సలహాలు, సూచనలు మాత్రమే ఇచ్చాను. ఇది చాలా రిస్కీ జానర్ అని చెప్పాను. మోహన్, రాజేష్ చాలా కాన్ఫిడెన్స్‌తో సినిమాను స్టార్ట్ చేశారు. విజయ్ ఈ సినిమా కోసం చాలా ఖర్చు పెట్టారు. విజయ్ అతి తక్కువ టైంలోనే పెద్ద ప్రొడ్యూసర్ కానున్నారు. విజయ్ తో కలిసి జీతెలుగుతో మరో సినిమాను చేయబోతున్నాను. మోహన్ లోపలకి బార్బరికుడు వెళ్లిపోయాడు. మోహన్‌లో చాలా ఎనర్జీ ఉంది. ఈ మూవీని చాలా చక్కగా తీశారు. రమేష్ రెడ్డి కెమెరా వర్క్ అద్భుతంగా ఉంది. ఇంఫ్యూజన్ బ్యాండ్ ఈ చిత్రానికి మంచి సంగీతాన్ని ఇచ్చారు. ఈ మూవీ చాలా కొత్తగా ఉంటుంది. మైథలాజికల్ పాయింట్‌లో ఉన్న పాత్ర ప్రజెంట్ జనరేషన్‌కి వస్తే ఎలా ఉంటుందో చూపించారు. ఈ చిత్రం పెద్ద హిట్ అవుతుంది. సత్యరాజ్ బాహుబలి చేశారు.. బార్బ రిక్ కూడా చేశారు. ఆయనకు కథ నచ్చితే వెంటనే ఓకే చెబుతారు. ఆయనతో నేను ప్రతిరోజూ పండగే వంటి మంచి సినిమాను చేశాను. ఈ మూవీని అందరూ ఎంకరేజ్ చేయాలి' అని అన్నారు.

## 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ఎనర్జిటిక్ సాంగ్



రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన పాటకు, సంగీత సారథ్యం వహిస్తూ పాట పాడిన లియోన్ జేమ్స్..సాంగ్‌లో ప్రదీప్ రంగనాథన్‌తో కలిసి డాన్స్ చేసిన ప్రముఖ దర్శకుడు గౌతమ్ వాసుదేవ మీనన్ దక్షిణాది సినీ రంగం ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటి ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'లవ్ టుడే'. ఈ చిత్రంలో హీరోగా నటిస్తూనే ప్రదీప్ రంగనాథన్ సినిమాను డైరెక్ట్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి ఈ హిట్ కాంబినేషన్ చేతులు కలిపి రూపొందిస్తోన్న చిత్రమే 'రైజ్ ఆఫ్ ది డ్రాగన్'. ఈ చిత్రానికి కల్పాతి ఎస్.అఘోరం, కల్పాతి ఎస్.గణేష్, కల్పాతి ఎస్.సురేష్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తోన్న ఈ మూవీని 'ఓరి దేవుడా' ఫేమ్ అశ్వత్ మారిముత్తు డైరెక్ట్ చేస్తున్నారు. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో రూపొందుతోన్న 26వ సినిమా ఇది. కొన్నాళ్లు ముందు రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమా అనౌన్స్‌మెంట్‌కు సంబంధించిన వీడియోకు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి రైజ్ ఆఫ్ డ్రాగన్ అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేయటం అభిమానుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.

## అడ్వంచర్ క్యారెక్టర్ పోస్టర్‌లో బెల్లంకొండసాయిశ్రీనివాస్



యాక్షన్-హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ చబెల్లంకొండ సాయి శ్రీనివాస్12 35% షూటింగ్ పూర్తి చేసుకుంది. డెబ్యుటెంట్ లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మూన్‌షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై మహేష్ చందు నిర్మిస్తున్నారు. శివన్ రామకృష్ణ సమర్పిస్తున్న చబెల్లంకొండ సాయిశ్రీనివాస్12 బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కెరీర్‌లో హయ్యస్ట్ బడ్జెట్ మూవీ. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అతని క్యారెక్టర్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు, అతన్ని అడ్వంచర్ అవతార్‌లో ప్రెజెంట్ చేశారు. రెండు కాళ్లను సీటుపై పెట్టుకుని బైక్‌ను నడుపుతూ ధైర్యంగా దూసుకెలుతున్న లుక్ అదిరిపోయింది. బ్యాక్ గ్రౌండ్ మూమెంట్ ఇంటెన్సిటీ పెంచింది. ఒక విశాలమైన లోయ, అతని వెనుక ఒక కొండపై విష్ణువు నామాలు కనిపించడం అద్భుతంగా వుంది.

## 'సంక్రాంతికి వస్తున్నాం' లో నా డ్రీం రోల్ చేశాను



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్‌ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్ లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పాటలు సెన్సేషనల్ హిట్‌గా నిలిచి సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సంద ర్భంగా హీరోయిన్ మీనాక్షి చౌదరి విలేకరుల సమావేశంలో 'సంక్రాంతికి వస్తున్నాం' విశేషాల్ని పంచుకున్నారు.

**'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో పార్ట్ కావడం ఎలా అనిపిస్తోంది ?**

చాలా ఆనందంగా వుంది. చాలా గ్రేట్ ఫుల్‌గా వున్నాను. ఫస్ట్ టైం కామెడీ జోనర్ ట్రై చేశాను. ఇందులో కామెడీ స్పేస్‌లో కాప్ రోల్ ప్లే చేయడం చాలా ఎక్సయిటింగ్‌గా వుంది. నన్ను కాప్ రోల్ చూడటం ఆడియన్స్ కి కూడా ఓ కొత్త ఎక్స్ పీరియన్స్. ఫస్ట్ టైం ఇందులో యాక్షన్ సీక్వెన్స్ లు చేశాను. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**సంక్రాంతి రావడం ఎలా అనిపిస్తోంది ?**

లాస్ట్ ఇయర్ సంక్రాంతికి గుంటూరు కారం రిలీజ్ అయ్యింది. ఇప్పుడు ఈ సినిమా రిలీజ్ కావడం చాలా ఆనందంగా వుంది. ఈ జర్నీ ఒక డ్రీమ్ లా వుంది. నన్ను బిలీవ్ చేసిన ఇంత మంచి అవకాశాల్ని ఇచ్చిన దర్శక నిర్మాతలు ధన్యవాదాలు. నన్ను నేను నిరూపించుకునే మంచి కథలు, పాత్రలు రావడం చాలా సంతోషంగా వుంది.

**ఇందులో కాప్ రోల్ కోసం ఏదైనా రిఫరెన్స్ తీసుకున్నారా ?**

కాప్ రోల్ చేయాలనేది నా డ్రీం. లక్కీ నా కెరీర్ బిగినింగ్ లోనే రావడం సంతోషంగా వుంది. రిఫరెన్స్ ఏమీ తీసుకోలేదు. మా డాడీ ఆర్మీ ఆఫీసర్. ఆఫీసర్ బాడీ లాంగ్వేజ్ పై ఐడియా వుంది. నేను కూడా కొంత హోం వర్క్ చేశాను.

**వెంకటేష్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

వెంకటేష్ తో వర్క్ చేయడం సూపర్ ఎక్స్ పీరియన్స్. ఆయన వండర్ ఫుల్ హ్యూమన్. ఆయనలో ఎప్పుడూ ఒక ఆనందం కనిపిస్తుంటుంది. ఆయన కామెడీ టైమింగ్ అద్భుతం. అనిల్, వెంకీ గారిది సూపర్ హిట్ కాంబినేషన్. సెట్ లో కూడా ఒక మంచి రేపో వుండేది. సీన్స్ అన్నీ ఫ్లోలో అద్భుతంగా జరిగాయి. వెంకటేష్ చాలా ఫిట్ అండ్ ఎనర్జిటిక్‌గా వుంటారు. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్.

**ఐశ్వర్య రాజేష్ తో కలసి స్క్రీన్ షేర్ చేసుకోవడం గురించి ?**

ఐశ్వర్య రాజేష్ ఎస్టాబ్లిస్ యాక్టర్. ఐశ్వర్య నటించిన చాలా సినిమాలు చూశాను. ఒక ఫ్యాన్ మూమెంట్ లా అనిపించింది, తను చాలా పాజిటివ్ గా వుంటారు. తనతో కలసి పని చేయడం హ్యాపీగా అనిపించింది. తన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.

## విడుదల చేసిన స్ట్రెయిగ్ ఫిల్మ్స్ వివరాలు-2024

| రిలీజ్ డేట్ | మూవీ | ప్రొడ్యూసర్ | కంపెనీ | డైరెక్టర్ | మ్యూజిక్ | ఆర్టిస్ట్ |
|---|---|---|---|---|---|---|
| 57. 22.03.2024 | వందే భారత్ | మల్లం రమేష్ | కళారత్న మూవీస్ | రమేష్ మల్లాల | యెలెందర్ మహావీర్ | కౌశిక్ మేకాల, సుమన్, సంధ్యా |
| 58. 22.03.2024 | LINEMAN | యతీష్ వి | పర్వుల్ రాక్ ఎంటర్టైనర్స్ | వి. రఘు శాస్త్రి | కద్రి మణికాంత్ | త్రిగున్, కాజల్‌కుందర్, |
| 59. 22.03.2024 | హద్దు LEDHURA | జి. వీరేష్ | జిగర్ హిల్స్ ప్రొడక్షన్స్ | స్వర్ణ పిక్చర్స్ రాజశేఖర | రవి కమల్ కుమార్ | డి.ఆశిష్‌గాంధీ, వర్షా విశ్వనాథ్, |
| 60. 29.03.2024 | TILLU స్క్వేర్ | సూర్యదేవర నాగవంశి | సితార ఎంటర్టైన్మెంట్స్ | మల్లిక్ రామ్ రామ్ మిర్యాల | భీమ్స్ సిసిరోలియో | సిద్దు జొన్నలగడ్డ, అనుపమ |
| 61. 29.03.2024 | కాళియుగ పట్టణం | జి. మహేశ్వర రెడ్డి | కెసి. ఒబుల్ రెడ్డి రామ క్రియేషన్స్ | నాని మూవీ మేకర్స్ | రమాకాంత్ రెడ్డి | అజయ్ విశ్వ కార్తికేయ, ఆయుష్ |
| 62. 29.03.2024 | తెలంగాణ దేవర | శ్రీధర్ రెడ్డి | అక్షర క్రియేషన్స్ | నగేష్ నారదాసి | సుభాష్ ఆనంద్ | అజయ్ గోష్, అపసార రాణి |
| 63. 29.03.2024 | అగ్రికోస్ | వి. నరసింహ | కలామిత్ర క్రియేషన్స్ కాలా | మాధవి | ఎంఎల్ రాజా | దినిల్ రాహుల్, తీనా శ్రావ్య |
| 64. 05.04.2024 | కుటుంబ స్టార్ | వి. వేంకటరమణ రెడ్డి | శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ | పరుశురామ్ | గోపి సుందర్ | విజయ్ దేవరకొండ, మృణాల్ |
| 65. 05.04.2024 | బహుముఖం | కార్తీక్ దీపక్ | క్రిస్టల్ మౌంటైన్ ప్రొడక్షన్స్ | హర్షివ్ కార్తీక్ | ఫణి కల్యాణ్ హర్షివ్ | కార్తీక్, స్వర్ణిమ సింగ్, మరియా |
| 66. 05.04.2024 | భారత దేశం | పాయల్ సరాఫ్ | సినిమాలు K.V.R. | మహేంద్ర వివేక్ | సాగర్ ఎ. | సూర్యతేజా, మీనాక్షి గోస్వామి |
| 67. 11.04.2024 | గీతాంజలి మల్లి వచిందీ | సత్యనారాయణ్ | ఎంవీవీ సినిమా | శివ తుర్లపాటి ప్రవీణ్ లక్కరాజు | శ్రీనివాస్ రెడ్డి, | సత్య, సునీల్, అంజలి |
| 68. 12.04.2024 | మెర్సీ హత్య హర్యాల | సిద్దార్ధ సాయి | సిద్ధార్థ మూవీ మేకర్స్ | వెంకట రమణ సూరపల్లి | ఎం. ఎల్. | రాజా పర్వతీశం, సాయికుమార్, |
| 69. 12.04.2024 | రౌద్ర రూపాయ నమః | రవుల రమేష్ | రవుల రామ్స్ క్రియేషన్స్ | పాలిక్ జాన్ | భూషణ్ మోహనా | Siddi, పాయల్ ముఖర్జీ |
| 70. 19.04.2024 | పారిజాత పర్వం | టి వి శ్రీనివాసన్ | వనమాలి క్రియేషన్స్ పి. లిమిటెడ్ | సంతోష్ ఖంభంపాటి రీ సునీల్, | చైతన్య రావు, | శ్రద్ధాదాస్, మాళవిక సతీషన్ |
| 71. 19.04.2024 | తెప్ప సముద్రం | ఎన్. రాఘవేంద్ర గౌడ్ | శ్రీమణి ఎంటర్టైన్మెంట్స్ | సతీష్ రాపోలు | పెద్దపల్లి రోహిత్ చైతన్యరావు, | కిషోర్ ధత్రక్ |
| 72. 19.04.2024 | మార్కెట్ మహాలక్ష్మి కలారు | అఖిలేష్ బి2పి స్టూడియోస్ వర్సెస్ | ముఖేష్ జో ఎన్మావ్ పర్వతీసం, | ప్రణీకా అన్వికా | | |
| 73. 19.04.2024 | సారపంజరం | ఎం. వి. కె. మల్లిక్ | దోస్తాన్ ఫిల్మ్స్ | నవీన్ కుమార్ గట్టు | మల్లిక్ ఎంవీకే | నవీన్ కుమార్ గట్టు, లయ |
| 74. 19.04.2024 | టెనెంట్ | చంద్రశేఖర్ రెడ్డి | మొగుల్లా మహాతేజా క్రియేషన్స్ | వై.యుగంధర్ | సాహిత్య సాగర్ | సత్యం రాజేష్, మేఘా చౌదరి |
| 75. 26.04.2024 | రుద్రాక్షపురం | ఉపెందర్ కొంద్రాసి | మాక్వుడ్ ఎంటర్టైన్మెంట్స్ ఆర్కే | గాంధీ ఎంఎల్ రాజా | మణి సైతేజా, | వైద్య మైసూర్, రేఖా బెంగళూరు |
| 76. 26.04.2024 | మల్లెమోగా | టి. వి. నాగేశ్వరరావు | హెచ్‌ఆర్ ప్రొడక్షన్స్ | తోట నాగేశ్వరరావు సన్నీ | ఎ. ఆర్.రామ్తేజ్ | ముమ్మిడి, వర్షిని అర్జ |
| 77. 26.04.2024 | కొంచం హ్యాక్ | సాయికృష్ణ | అభిమన్యు థియేటర్ పిక్ పి లిమిటెడ్, | అవినాష్ కుమార్ | జి కె ఎం రాధాకృష్ణన్ | గురు చరణ్ కె, కృష్ణ మంజుషా, |
| 78. 03.05.2024 | AA వోక్కటే అడక్కు | సీతారామ రాజీవ్ చిలకలపూడి | చిలకా ప్రొడక్షన్స్ | మల్లి అంకం | గోపి సుందర్ | అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లా, |
| 79. 03.05.2024 | బాక్ (బ్యాక్) | ఎసి షణ్ముగం | చొక్కలింగం బెంజ్ మీడియా పి లిమిటెడ్, | సుందర్ సి హిప్ హాప్ | తమిజ సుందర్ సి, | తమన్నా, రసిఖన్న |
| 80. 03.05.2024 | ప్రసన్న వధానమ్ జెఎస్ | మణికంఠ లిటిల్ థాట్స్ సినిమాస్ | అర్జున్ వై కె | విజయ్ | బుల్గానిన్ | సుహాస్, పాయల్ రాధాకృష్ణ, |
| 81. 03.05.2024 | ది ఇండియన్ స్టోరీ | రాజీ రెడ్డి భీమ్ రెడ్డి | భీమ్ రెడ్డి క్రియేషన్స్ | ఆర్.రాజశేఖర రెడ్డి | సందీప్ కనుగుల | రాజ్ భీమ్ రెడ్డి, జారా ఖాన్ |
| 82. 10.05.2024 | ప్రథినిధి-2 | తోట శ్రీ ఆంజనేయులు | వనరా ఎంటర్టైన్మెంట్స్ | మూర్తి దేవగుప్తాపు | మహతి స్వర సాగర్ | నారా రోహిత్, శ్రీలీలా |
| 83. 10.05.2024 | కృష్ణమ్మ కృష్ణయ్య కొమ్మలపతి | అరుణాచలం క్రియేషన్స్ | గోపాల కృష్ణ | | కాల భైరవ | సత్యదేవ్, అర్చన |
| 84. 10.05.2024 | ఆరంభం | అభిషేక్ విటి | ఎవిటి ఎంటర్టైన్మెంట్స్ | అజయ్ నాగ్ | వి. సింజిత్ యెరమిల్లి | మోహన్‌భగత్, సుప్రిత |
| 85. 10.05.2024 | బ్రహ్మచారి | బి. రాంభూపాల్ రెడ్డి | అద్వితీయా ఎంటర్టైనర్స్ | రేణిగుంట నరసింహారావు | పాండురంగ | గుంటామల్లేశం, సిరి రవులచారి |

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**